15·3·52

THE ANDHRA PATRIKA - MADRAS.

ఆంధ్రగ్రంథమాల పుస్తకములు

శ్రీ భువనచంద్ర—కొ. నాగేశ్వరరావుగారు	4—0—0
ఆంధ్ర వాఙ్మయ చరిత్ర—కొ. నాగేశ్వరరావుగారు	2—0—0
తెలుగు పెద్దలు—వే. ప్రభాకరశాస్త్రిగారు	2—0—0
భువనచంద్రీయ (సంస్కృతము)—బె. రామారావుగారి వ్యాఖ్యా సముతో 1-వ సంపుటమునూ (తరువాతి సంపుటములు 1-కి	1—8—0
అలియరామ భూపాలుడు—టి. శివశంకరంగారు	1—0—0
(భీష్ముడు నాటకము)—పా. పిచ్చిరెడ్డిగారు (Old copy)	1—0—0

ఆంధ్రపత్రిక

3-00-30

6

కృష్ణీకుల విజయము	0—8—0
విగుద్ధ భారతము—పం. శంకరశర్మగారు	0—8—0
హాలికోద్యానము—(1వ) శేషాద్రి శర్మగారు	0—4—0
మానవ స్వాస్థ్యములు—శ్రీనివాస్ శెట్టివే	0—4—0
మహాభారతము (ఉద్యోగపర్వం)	1—0—0

పాకింగు, పోస్టేజి ప్రత్యేకము.
(రైల్వే పార్సెలుగా పంపవలసినచో మరి రైల్వేచార్జీలు తెలుపవలయును.)
మా నేజరు, ఆంధ్రగ్రంథమాల.
7, అంబుచెట్టి వీధి — ఈ. టి. మదరాసు.

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 339 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శనివారం 15-3-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

రాష్ట్రాలపరిస్థితులపై రాజప్రముఖుల, గవర్నరులసమాలోచనలు

చతుర్థసూత్రప్రణాళికక్రింద ఇండియాకు తక్షణ సహాయం

ప్రజాస్వామిక ప్రభుత్వ సంరక్షణకు అత్యంత అవసరమని అచిసన్ సూచన

వాషింగ్టన్, మార్చి 13: "చతుర్థసూత్రప్రణాళికను అనుసరించి అత్యవసరంగా సహాయం చేయవలసిన దేశాలను ఉదాహరించాలంటే, ముందు ఇండియా పేరు చెప్పి తర్వాతి మరి దేశంపేరైనా చెప్పాలి. ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి అత్యధిక సంఖ్యాబలమే వచ్చినప్పటికీ, కమ్యూనిస్టుల ప్రాబల్యంగూడా యేమంతి తక్కువగా లేదని స్పష్టమయింది. ఈ అయిదేళ్లలో నెహ్రూ ప్రభుత్వం ఆర్థిక రంగంలో చెప్పుకోదగిన పురోగమనం యేమైనా సాధించగల్గితే తప్ప, మళ్లా ఎన్నికలలో కమ్యూనిస్టులో, లేక పెట్టుబడిదారీ వర్గానికి చెందిన అతివాదులో గెలవటం తథ్యమని అక్కడి మన ప్రతినిధులు యేకగ్రీవంగా అభిప్రాయపడుతున్నారు." అని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ ఆచిసన్ యీ వేళ యిక్కడి యెంబసీనుగల సభల విదేశాంగ వ్యవహార కమిటీల సంయుక్త సమావేశంలో హెచ్చరిక చేశాడు విదేశ సహాయ కార్యక్రమం క్రింద 7900 మిలియన్ల డాలర్లు మంజూరు చేయాలని అధ్యక్షుడు ట్రూమన్ చేసిన ప్రతిపాదనను ఈ సైకమిటీలు పరిశీలిస్తున్న సందర్భంలో ఆయన ఈ మాట అన్నారు.

భారతదేశం ఇప్పుడు అత్యంతమైన విషమావస్థలో వుంది ఈ రాసున్న విపత్తును వారించాలంటే, ముందు ఆహారసమస్యను పరిష్కరించటం అవసరం భారతప్రభుత్వం ఈ విషయాన్ని గ్రహించి[illegible]ప్పటికీ, దేశంలో తిండిగింజలకు తీవ్రమైన దూరదృష్టితో తీవ్రమైన [illegible]లను వారు ఇదివరకే ప్రారంభించేశారు. వాలు గేళ్లలో వ్యవసాయోత్పత్తిని పెంచడానికని భారత ప్రభుత్వం ఒక పథకం తయారుచేసి దానిని అమలు జరపడం మొదలుపెట్టింది. ఈ విషయంలో ఇప్పటివరకు జరిగిన ప్రయత్నం చూస్తే, వారు పెట్టుకున్న లక్ష్యం నిర్ణీత కాలపరితిలోగా తప్పక నెరవేరవచ్చునే తోస్తున్నది.

అయితే దిని సాధ్యా సాధ్యతలు చాలవరకు మనం చేసే సాంకేతిక సహాయంమీద ఆధారపడి వుంటాయి. ఈ తలపెట్టిన కార్యభారాన్ని భారతి ప్రభుత్వం సొంతం నిర్వహించ గలిగిందీ అంటే, ఇండియాలో ఇక అంతితోటి కమ్యూనిజం అంతరించి పోయినట్లే భావించవచ్చు. కాని ఒకవేళ ఈ ప్రయత్నం విఫలమైందో, ఇండియాతోపాటు ఆసియా యావత్తుగూడా కమ్యూనిస్టుల పాలపడే ప్రమాదం వుంది. కాబట్టి, ఇండియాకు మనం నిజంగా ఏదైనా సహాయం చేయదలచుకుంటే, ఆ సహాయం చేయడానికి ఇదే సరియైన తరుణం." అనంతరం విదేశీ సహాయశాఖ డైరెక్టరు ఎవరెల్ హారిమన్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంక్రింద అడిగిందంతా మంజూరు చేయక పోయినట్లయితే, అట్లాంటిక్ వ్యవస్థ అమెరికా రక్షణ వ్యవస్థగూడా దెబ్బ తినిపోయే, పొంచకాలం వుందని అన్నారు. ఈ మొత్తంలో మీరు ఎంతెంబ్బు తగ్గిస్తే అంతి మేరకు రష్యా విజయం సాధించిందన్నమాట. జనరల్ ఐసన్ హోవర్ నాయకత్వం క్రింద యూరప్ లో 50 పటాలాల అట్లాంటిక్ సైన్యం నిర్మించాలని నిశ్చయించబడింది. ఇందు నిమిత్తం 5000 మిలియన్ డాలర్లు కేటాయించ బడాయి. యూరోపియ దేశాలకు ఆయుధోత్పత్తికి కావలసిన ముడి సరుకు యంత్రసామగ్రి సప్లయి చేసేందుకుగాను 1800 మిలియన్ డాలర్లు ఖర్చు పెట్టదలచాము. ఇదిగాక తుపాకులు టాంకులు విమానాలుగూడా సప్లయి చేయవలసి వుంటుంది. పోతే, కమ్యూనిస్టుల ప్రమాదానికి గురిఅయిన ఆగ్నేయ ఆసియా దేశాలు నిర్మించి వీటికి మిలిటరీ సహాయంనిమిత్తం 611 మిలియన్ డాలర్లు ఖర్చు పెట్టబడుతుంది. ఈ మొత్తంలో ఎక్కువభాగం ఇండోచైనాకు ఫ్రాన్సుకు కేటాయించబడింది. వీటికి కాగా మిగిలింది ఫిలిప్పీన్స్ మొదలైన ప్రాంతాలకు వినియోగింప బడుతుంది.

లాటిన్ అమెరికాకు 62 మిలియన్ డాలర్లు మిలిటరీ సహాయం చేయబడుతుంది. ఈ కార్యక్రమం క్రింద అడిగిన 7900 మిలియన్ డాలర్లలో నూటికి 10 వంతులు మాత్రమే. మధ్యప్రాచ్య, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలకు ఆర్థిక సాంకేతిక సహాయంక్రింద ఖర్చు చేయబడుతుంది.

ఈ ఆర్థిక సాంకేతిక సహాయం చేయవలసిన దేశాలలో ఇండియా, పాకిస్తాన్, ఇరాన్లు ముఖ్యంగా పేర్కొనదగినవి. ఈ దేశాలలో ప్రస్తుతంవున్న స్థితిగతులు చూస్తే, ఈ సహాయం ఇక ఆపడానికి ఎంతిమాత్రం వీలులేదని తోస్తోంది. ఈ పద్దుక్రింద మొత్తం 227 మిలియన్ డాలర్లు ఖర్చు పెట్టదలిచాము. హైతీ, ఇథియోపియా అరబ్ రాజ్యాల కొండిపోకల పునరుద్ధరణ నిమిత్తం మరో 141 మిలియన్ డాలర్లు మంజూరు చేయటం అవసరం."

తర్వాత రక్షణశాఖ కార్యదర్శి రాబర్ట్ లొవెట్ ప్రసంగిస్తూ, "మనం ఎవరికి సహాయం చేసినా కమ్యూనిస్టు పోయినా ఇండోచైనా ఫార్మోజాలకు మాత్రం సహాయం చేసితీరాలని నొక్కి చెప్పాడు. ఉత్తరఅట్లాంటిక్ వ్యవస్థ బలపడాలంటే, అందులో సభ్యత్వం వహిస్తున్న ఫ్రాన్సు బలపడాలి. ఇండోచైనా పోరాటంలో ఫ్రాన్సుకు మనం తోడ్పడితేతప్ప ఇది సాధ్యం కాదు. అదేగాక ఈ ప్రాంతాన్ని రక్షించటం మిలిటరీ దృష్ట్యాకూడా అవసరం, ఇండోచైనా టిన్నురబ్బరు ముందలైన అనేక కీలక వస్తువులకు నిధి అనే కారణంగూడా వీటి అన్నిటికితో డైంది. ఫార్మోజాను రక్షించటానికి చాలా ప్రయత్నం జరగవలసి వుంది. 70 లక్షల పౌనులు మాత్రమే వున్నదంలో అనేకవేల సైన్యానికి పోషణ జరగాలంటే, అది ఎంతో వ్యయప్రయాసలతో కూడినవో వేరుగా చెప్ప నవసరంలేదు."

ఆ తర్వాత జనరల్ నేమూర్ బ్రాడీ సాక్ష్యంఇస్తూ, గడచిన 2 ఏళ్ళలో అమెరికా 2500000 టన్నుల ఆయుధ సామగ్రి మిత్రరాజ్యాలకు సప్లయి చేసిందని, చెల్లడించాడు. ఈ ఏడాది మొత్తంమీద విదేశరక్షణ కార్యక్రమం క్రింద తాము ఖర్చుచేయబోయే దంతా కలిపి, ద్వితీయ ప్రపంచసంగ్రామంలో ఒక్క నెలలో ఖర్చుపెట్టేంతి గూడా వుండదనీ కలిగేలాభంతో పోలిస్తే ఈ వ్యయం అల్పమనీ బ్రాడ్లే అన్నాడు. గ్రీసు టర్కీలకు అమెరికా ఇతోధికంగా సహాయం చేయగలిగితే అవి పుష్కలంగా సైన్యాన్ని సమీకరించగలవనీ, కాబట్టి వీటికి సహాయం చేయటం ముఖ్యంఅనీ ఆయన అన్నాడు.

"కేవలం ఆయుధాలతోనే కమ్యూనిజంను జయించలేము"

ఆహారసమస్య శాశ్వత పరిష్కారంద్వారానే అది సాధ్యమని రూజ్‌వెల్ట్‌సతి హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 13: "కమ్యూనిజంను ఎదుర్కొనాలంటే ఒక్క ఆయుధాలవల్లనయ్యేది ఏమీ లేదు; ఆహారం సమృద్ధిగా కావాలన్న విషయాన్ని అమెరికాకు అర్థంఅయ్యేట్లు చెప్పవలసిన అవసరం వున్నద"ని రూజ్‌వెల్టుసతి శ్రీమతి ఎలియనార్ నేడిచ్చట ఉద్ఘాటించారు.

ఆసియా సంబంధాల వ్యవస్థవారు తన గౌరవార్థం ఏర్పాటుచేసినసభలో మాట్లాడుతూ రూజ్‌వెల్టుసతి ఇండియాకు ఆహార ధాన్యాలు సరఫరా చేయడంలో ఆలస్యం ఎందుకైనదో వివరించారు. "విదేశాలలో ప్రవర్తిల్లుతున్న విషయాలను గూర్చి అమెరికాలో అంతగా తెలియదు. ఈ ఆలస్యానికి ఈ విస్తృతమైన అజ్ఞానమే కారణమ"ని ఆమె స్పష్టంచేసారు.

శ్రీ బి. ఎన్. రావుగూడా ఈ సభలో మాట్లాడుతూ అమెరికాలో రూజ్‌వెల్టు సతి స్థానం ప్రపంచ జలపాతాల్లో నయాగరా జలపాతంవంటి స్థానం అని అన్నారు. అమెరికాలో విదేశీయులకు వచ్చే విషయాలు రెండంటే రెండే వున్నాయి. (1) నయాగరా జలపాతం; (2) రూజ్‌వెల్టుసతి అని ఆయనఅన్నారు. ఈమధ్య కొన్ని నెలలు గా ఇండియా అమెరికాల మధ్య సంబంధాలు మంచి మారాన ప్రకటన్నందుకు ఆయన సంతోషాన్ని వెల్ల

2 వ పేజీ చూడుడు

రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన రెండు రోజుల సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 14: వివిధరాష్ట్రాల గవర్నరులు, రాజప్రముఖుల సమావేశం ఈ రోజు ఇక్కడ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారి అధ్యక్షతను ప్రారంభమైంది. సమావేశం రేపు కూడా జరుగుతుంది. నేటి సమావేశంలో ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ, హోంశాఖా మంత్రి డాక్టర్ కట్జూ, ఆహారశాఖామంత్రి కె. యం. మున్షీ, ఆర్థికశాఖా మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ గార్లు కూడా పాల్గొన్నారు.

బట్టల పంపకంపై కంట్రోలుతొలగించాలి

బెంగాలు మిల్లుయజమానుల సంఘాధ్యక్షుని సూచన

కలకత్తా, మార్చి 18: 'బట్టలధరలు తగ్గడంవల్ల దేశమంతటా బట్టల పంపకం మిల కంట్రోలు తొలగించాలి' అని బెంగాలు మిల్లుయజమానుల సంఘాధ్యక్షుడు శ్రీ బి. కె. బిర్లా నేడు ఇక్కడ చెప్పారు.

ఈ సంఘ వార్షిక సభలో ఉపన్యసిస్తూ బిర్లా ఇలా అన్నారు: ఆపదలు తొలగాలంటే ప్రభుత్వంవారు సకాలమున చర్య తీసుకోవాలి. క్రమేపి కంట్రోలు తొలగించే విధానాన్ని ప్రభుత్వంవారు దక్కార విషయంలో అవలంభించారు. ఈ విధానాన్నే ఇతర పరిశ్రమలకు గూడా వర్తింపజేయాలి. అహమ్మదాబాదులోను, బట్టల పరిశ్రమకు కేంద్రాలైన ఇతర ప్రదేశాల్లోను బట్ట విశేషంగా పేరుకొన్నదని వార్తలు వస్తున్నవి. ఈ వార్తలు అపరిమితమైన ఆందోళన కలిగిస్తున్నవి. దేశమంతటా వస్తువులధరలు ఒక్కసారి విశేషంగా పడిపోయినవి. ఇందువల్ల దేశ ఆర్థికవ్యవస్థే కూలిపోయే ఉపద్రవం యేర్పడి వున్నది. ఉత్పత్తి ఖర్చులుగూడా తిగ్గినట్లయితే ధరలు క్రమేపి తగ్గితే బాగానే వుండేది. కాని హఠాత్తుగా ధరలు విశేషంగా తగ్గాయి. జనపనార, బంగారు, నూనె ధరలు కొరియా యుద్ధానికి పూర్వం వుండిన ధరల కంటేగూడా తగ్గిపోయాయి. ప్రతి పరిస్థితి కొన్ని సంవత్సరాలుగా ఆదుర్దా కలిగిస్తుంది. కాని ప్రతి విషయమై ప్రభుత్వ ఆందోళనలు సరియైనవే అయితే ఈ సంవత్సరం అంత ఆదుర్దా పడవలసిన అవసరం వుండదు.

పార్టు ఎ. రాష్ట్రాల గవర్నర్లు, పార్టు బి. రాష్ట్రాల రాజప్రముఖులు తమ రాష్ట్రాల్లోనిశాంతిభద్రతలపరిస్థితులను, తమ రాష్ట్రాలు ఎదుర్కొనవలసి వచ్చిన ఇతరసమస్యలను వివరించినట్లు తెలుస్తున్నది.

మద్రాసు, బీహార్ గవర్నర్లు తప్ప మిగతా రాష్ట్రాల గవర్నర్లు అందరూ హాజరైనారు. తిరువాన్కూరు-కొచిన్ రాజప్రముఖు మాత్రం హాజరుకాలేదు. హైదరాబాదు రాజప్రముఖు నిజాం 16 సంవత్సరాల తరువాతి తిరిగి ఇప్పుడు ఢిల్లీ వచ్చారు. వీరిని లోగడ ఢిల్లీ రప్పించడానికి అప్పట్లో గవర్నరు జనరల్ గావుండిన లార్డు మౌంట్‌బాటన్ చేసిన కృషి పాఠకులకు జ్ఞాపకం వుండేవుంటుంది.

ఈ సమావేశాల్లో ప్రత్యేకించి నిర్ణయాలు అంటూ యేమీ జరక్కపోయినా దేశంలో వివిధ ప్రాంతాల పరిస్థితులను తెలుసుకోవడానికీ, వివిధ ప్రాంతాల సమస్యలను అవగాహన చేసుకోవడానికి మాత్రమే ఇది ముఖ్యంగా ఉద్దేశింపబడినవి. పార్టు బి. రాష్ట్రాలకు చెందిన రెప్టిసెంట్ గవర్నర్లుగాని చీఫ్ కమిషనర్లుగానీ ఈ సమావేశాలకు హాజరుకాలేదు.

కలకత్తా ఏ. ఐ. సి. సి. సన్నాహాలు

కలకత్తా, మార్చి 13: మార్చి 22-వ కలకత్తాలో ప్రారంభమయ్యే ఏ. ఐ. సి. సి. సభకు ద. కలకత్తా విలాసరామమను 'లేక్ మైదానం' లో విశాలమైన పందిరినిర్మిస్తున్నారు. శాంతినికేతన చిత్రకారులు 15 మంది యీ పందిరికి దక్కనిఅలంకారాలు చేస్తారు. ఏ. ఐ. సి. సి. సభతోబాటు కాంగ్రెస్ పరిపాలనలో ఎన్నదగిన అంశాలను చిత్రించేపటాలను నమూనాలను ప్రదర్శిస్తారు. వైజ్ఞానిక ప్రదర్శనాలు గూడా జరుగుతాయి. సరస్సు తీరమున ప్రతినిధులకు బహిరంగమయిన ఫలహారశాల యేర్పరుస్తారు. తపాలా, తంతిశాఖ కార్యాలయాన్ని ప్రతికాప్రతినిధుల శిబిరాన్ని కూడా యేర్పరుస్తారు. 2 వేలమంది శాంతిసైనికులు పనిచేస్తూవుంటారు. ప్రతినిధుల వుపయోగానికి 30 కార్లు సిద్ధంగా వుంచుతారు. వర్కింగ్ కమిటీ ప్రత్యేకంగా నిర్మించిన గుడారంలో సమావేశం అవుతుంది. ఏ. ఐ. సి. సి. పందిరిలో 30 వేలమంది కూర్చోడానికి అవకాశం వున్నది.

న్యూఢిల్లీ, మార్చి 13: భారత ప్రభుత్వవిదేశాంగ శాఖ డెప్యూటి మంత్రి డాక్టర్ బి.వి. కేస్కర్ ఈరోజునుండి రైల్వేలు, రవాణా శాఖల డెప్యూటి మంత్రిగాకూడా వ్యవహరిస్తారు. నూతన మంత్రివర్గం ఏర్పడే పర్యంతం ఆయన ఆ మూడు శాఖలు నిర్వహిస్తారని తెలుస్తున్నది.

ధరలతగ్గుదలమధ్యతరగతి ప్రజలకు సహాయకారి అని కట్టూజ

దేశంలో వివిధ మార్కెట్లలో పరిస్థితి

న్యూఢిల్లీ, మార్చి 13: "ఇదివరలదేశంలో ధరలు తగ్గుతూ ఉండడం మధ్యతరగతి ప్రజలకు కొంత సహాయకారి కాగలదని దేశాంకశాఖా మంత్రి డాక్టరు కైలాస్‌నాథ్ కట్టూ నేడిక్కడ చెప్పారు."

ఎన్. ఎన్. దాస్ గుప్తా కళాశాలలో బహుమతి ప్రదాన సందర్భంలో ప్రసంగిస్తూ డాక్టరు కట్టూ ఇంకా ఇలా అన్నారు. మధ్యతరగతి ప్రజలే ఈ నాడు సమాజంలో నాయకులుగా ఉన్నారు. ఆ నాయకత్వం పోకుండా చేసుకోవాలంటే వారు నిజాయితీ కలిగి ఉండాలి. ధనం ఆర్జించినంతి మాత్రం చేతి గౌరవ ప్రతిష్ఠలు చేకూరవు. తగినంతి సామర్థ్యం కలిగిఉండి కష్టపడి పనిచేసినట్లయితేనే గౌరవ ప్రతిష్ఠలు లభించగలవు."

ముడి జనపనార ధరల తగ్గుదల

కలకత్తా, మార్చి 13: ఈ రోజున ముడి జనపనార ధరలు విపరీతంగా పడిపోయినవి. జనపనార, నారసరకుల ఎగుమతి పై నిర్బంధాలన్నీ తొలగించమని అభ్యర్థిస్తూ కలకత్తా జనపనార

(2-వ పేజీ చూడుడు)

2 వేల ఏండ్లనాటి లండను నగరభాగం

లండను, మార్చి 13: 1900 సంవత్సరముల క్రిందటఇంగ్లండు దేశము రోమను చక్రవర్తుల ఏలుబడికింద ఉండినప్పుడు లండను నగరము ఏ విధంగా ఉండేదో సూచింపగల్గిన పురాతన నగర భాగము ఒకటి లండనులో లైమ్ వీధిలో కొత్త భవన నిర్మాణానికై భూమిని త్రవ్వుచుండగా బయట పడింది.

బయటపడిన యీ పురాతన ప్రదేశము 100 చదరపు గజాల పైకొల్యం గలది. ఆనాటి లండీనియంలోని పురమందిరం యిది అయి వుండవచ్చు. దీని చుట్టు పెద్ద స్తంభాలతో మార్కెటు నిర్మింపబడి ఉంది.

అధ్యక్షునికి, పార్లమెంటుకు మాత్రమే ప్రధానమంత్రి బాధ్యుడు

ప్రత్యక్షంగా ప్రజలకు జబాబుదారీ వహించడని హైకోర్టు తీర్పు: ఖేర్ పిటీషన్ త్రోసివేత

నాగపూరు, మార్చి 13: "రాజ్యాంగవిధానము ననుసరించి ప్రధాని తన చర్యలకు రిపబ్లిక్ అధ్యక్షునికి, ప్రజాప్రతినిధి సభకు జబాబుదారీ వహిస్తాడు గాని, మరెవ్వరికి జబాబుదారీ వహించడు." అని నాగపూరు హైకోర్టు డివిజన్ బెంచి, ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ నిన్హా, న్యా॥ ముఖోపాధ్యాయులతో కూడినది, నేడు నిర్ణయించింది.

అ. భా. హిందూ మహాసభాధ్యక్షుడు డా॥ ఎన్. బి. ఖరే ప్రధానిపై పెట్టిన దరఖాస్తును ఫిబ్రవరి 11 తేదీన కొట్టివేయడానికి కారణాలు తెలిపే ఉత్తరువులో కోర్టువారు ఇలా అన్నారు: "ప్రధాని ఏవైనా ప్రకటనలు చేసేటట్లయితే, ఆ ప్రకటనలకు ఆయనను ప్రత్యక్షంగా ప్రజలకు బాధ్యుణ్ణిగా చేసే చట్టంలేదు. కనుక ప్రధాని ప్రజలకుగూడా బాధ్యత వహిస్తాడని భావించదలేదు. దరఖాస్తును కొట్టివేయడానికి కారణాలు: (1) హైకోర్టు అధికారంక్రిందవున్న ప్రాంతంలో నివసించేవారిపైనే కోర్టువారు ఏ ఉత్తరువైనను చేయవీలవుతుంది. (2) ప్రధాని బహిరంగసభలలో ప్రకటనలు చేశాడని అంటున్నారు. ఈ ప్రకటనలను ఆయన ఎన్నికల సందర్భాన చేశాడని స్పష్టమవుతున్నది. ఈ సభలలో ఉపన్యసించిప్పుడు, ఈ ప్రకటనలు చేసినప్పుడు పండిత నెహ్రూ భారతదేశ ప్రధాని హోదాలోకాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా చేశాడు. రాజ్యాంగ విధానము నందలి 226 సూత్రాన్ని అనుసరించి ప్రయివేట్ వ్యక్తులపైగూడా మేము ఆదేశాలు, ఆర్డరు, రిట్లు జారీచేయ వీలవుతుందని అంగీకరించినా ప్రధాని వ్యక్తిగతం చేసిన పనులకు మేము అట్టి ఉత్తర్వులను జారీచేయ సిద్ధంగా లేము' ఎందువల్లనవగా, సాధారణ న్యాయస్థానాల్లో దావావేయ డానికి పార్టీకి అవకాశమున్నప్పుడు 226 సూత్రం ద్వారా లభించిన అధికారాన్ని కాలయించగూడదు. 226 సూత్రము సాధారణ న్యాయస్థానాల అధికారమును తొలగిస్తుందని భావించరాదు. దరఖాస్తుదారుకు యితర ప్రతిక్రియలు వున్నవి. 226 సూత్రమును అనుసరించి మాకు వున్న అధికారాన్ని చలాయించాలిన ప్రత్యేక పరిస్థితులేమీ ఏర్పడలేదు.

డా॥ ఖరేదరఖాస్తు

తన దరఖాస్తులో డా॥ ఖరే కోర్టువారికి యిలా మనవిచేశాడు: గత డిశంబరులో ప్రధాని పండిత నెహ్రూ నాగపూరు మున్నగు ప్రదేశాల్లో చేసిన వుపన్యాసాలు ప్రజలను ఉద్రేకపరుచునవి గాను, అబద్ధమైనవి గానువున్నవి. హిందూమహాసభను దరఖాస్తుదార్లనూ దురుద్దేశంతో మాటిమాటికి వున్నవి. దరఖాస్తుదార్ల ప్రాణానికి, గమనాగమనస్వేచ్ఛకు భంగంకలిగించేవిగానూ వున్నవి."

ఈదరఖాస్తును కొట్టువారు ఫిబ్రవరి 11 న కొట్టివేసి, కారణాలు తర్వాత చెప్తుతామన్నారు. ఆ కారణాలను నేడు తెలిపారు.

బర్మా నూతన అధ్యక్షుడు

రంగూన్, మార్చి 13: బర్మా నూతన అధ్యక్షుడు డా॥ చాయూ ఈ వేళ అధికారస్వీకారం చేశాడు. మాజీ అధ్యక్షుడు స్వేచైక్ ప్రస్తుతం ఎగువ శాసనసభలో సభ్యులుగా వున్నారు.

యుద్ధఖైదీల మార్పు విషయమై సమితిప్రతినిధులకొత్తప్రతిపాదన

టోకియో, మార్చి 14: యుద్ధఖైదీల మార్పుసమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించే ప్రయత్నంలో ఆ సమస్యను వుభయపక్షాల ప్రతినిధివర్గాలవారికి నివేదించాలని సమితిసైన్యాధికారులు యీరోజున ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన పరిశీలించడానికి కమ్యూనిస్టులు అంగీకరించారు.

ఇప్పటికి చాలకాలంగా ఈసమస్య పరిశీలిస్తున్న సంయుక్త వుపసంఘం నేడు పాన్ ముంజాన్‌లో జరిపిన సమావేశంలో సైద్ధాంతికంగా ప్రతిపాదించడమైనది.

సమితి కార్యదర్శి అభిప్రాయం

న్యూయార్కు, మార్చి 13:— "కొరియా యుద్ధవిరమణ రాయబారాలలో పాల్గొంటున్న కమ్యూనిస్టు ప్రతినిధులు వాస్తవంగాయుద్ధవిరమణ జరగాలని కోరడంలేదేమోనన్న అనుమానం ఏర్పడి" నట్లు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ నేడిక్కడ ప్రకటించారు.

'క్రిమి బాంబుల ప్రయోగం'

జినీవా, మార్చి 13: సమితి యుద్ధవిమానాలు ఉత్తర కొరియాలో క్రిమి బాంబులు పడవేస్తున్నవంటూ కమ్యూనిస్టు సైన్యాలు ఇచ్చిన ఆరోపణలు నిరసించినవి.

ఆ ఆరోపణలను పరిశోధించడానికి ప్రతినిధివర్గం పంపమంటూ అమెరికా చేసిన అభ్యర్థనను అంగీకరించినట్లు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం ఈ రోజున ప్రకటించినది.

ఇందుకుగాను కొరియాలో పోరాటంసాగిస్తున్న ఉభయపక్షాల ఆమోదం సంపాదించడానికి రెడ్‌క్రాస్ సంఘం ప్రయత్నిస్తున్నది.

మరోకవంక కొరియాలో కమ్యూనిస్టు సైన్యాలు పెద్దయెత్తున బాక్టీరియా ప్రారంభించినది.

రాజప్రముఖ్‌కు ఉద్వాసన

సంస్థానఅసెంబ్లీ తీర్మానించాలని పి. డి. యఫ్ ప్రతిపాదించే సూచన

హైదరాబాదు, మార్చి 13: 21-వ తేదీనాడు హైదరాబాదు శాసనసభ తొట్టతొలిసారిగా సమావేశమైనప్పుడు రాజప్రముఖ్ ఉపన్యాసం ముగిసీ ముగియంగానే భాషల వారీగా సంస్థాన విభజనూ, గడ్డెనుంచి నిజాం ఉద్వాసనూ కోరుతూ ఒక తీర్మానాన్ని సభలో ప్రతిపాదించడానికి శాసనసభయందలి ప్రధాన అభ్యర్థులు నేడు సమావేశమై తీర్మానించుకొన్నారు.

శాసనసభలోని ప్రధాన పక్షాలు 38 మంది, స్వతంత్ర సభ్యులు, ప్రధాన ఆదరంతో ఎన్నికైన స్వతంత్రులు ఇద్దరూ, ఇంకా 4 గురు ఆహూతులూ ఈ సభకు హాజరైనారు. కిసాన్ కాంగ్రెస్ పక్షనాయకులైన దత్తాజీరావుఖ్, యస్. కె. లింగాయీగార్లు కూడ ప్రత్యేకాహ్వానంపైనవచ్చి ఈసభలోపాల్గొన్నారు.

శాసనసభ స్పీకరు పదవికీ, డిప్యూటీ స్పీకరు పదవికీ వోటుచేయడానికి సభవారు నిశ్చయించారు. ఈవిషయంలో చేయబోతే ఇవ్వవలసిందిగా కాంగ్రెసేతర పార్టీలను కోరడానికి కార్యనిర్వాహక వర్గం వారికి అధికారమివ్వడమయింది.

రాజకీయ ఖైదీల నందరిని విడుదల చేయవలెనని కూడా ఒక తీర్మానం చేశారు.

శాసనసభలో పి. డి. ఫ్రంటువాయకుడుగా వి. డి. దేశపాండే, ఉపనాయకుడుగా బి. వి. రేణుముఖ్ గార్లు ఎన్నుకోబడ్డారు. కిసాన్‌సభ తాలూకు ఆనందరావుగారు పార్టీకార్యదర్శిగానూ, గురవారెడ్డిగారు ఛీఫ్ విప్‌ప్పలుగానూ, రామారావు, ఆర్గోంకర్, అబ్దుల్ రిహమాన్‌గారు విప్‌లుగానూ, కె. రామచంద్రరెడ్డిగారు కోశాధికారిగానూ ఎన్నికైనారు.

మాస్కోకు కుమారప్ప ప్రయాణం

తిరుపతి వేంకటేశ్వరి, మార్చి 18: అఖిల భారతి గ్రామపరిశ్రమల సంఘ ప్రతినిధి డాక్టర్ జె. సి. కుమారప్ప వచ్చే నెల మాస్కోలో జరుగనున్న అంతర్జాతీయ ఆర్థిక సమావేశంలో పాల్గొంటారని తెలుస్తున్నది. ఆయన ఢిల్లీనుండి మార్చి 29 న మాస్కోకు బయలుదేరతారట.

యుద్ధఖైదీల మార్పు విషయమై సమితిప్రతినిధులకొత్తప్రతిపాదన

టోకియో, మార్చి 14: యుద్ధఖైదీల మార్పుసమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించే ప్రయత్నంలో ఆ సమస్యను వుభయపక్షాల ప్రతినిధివర్గాలవారికి నివేదించాలని సమితిసైన్యాధికారులు యీరోజున ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన పరిశీలించడానికి కమ్యూనిస్టులు అంగీకరించారు.

ఇప్పటికి చాలకాలంగా ఈసమస్య పరిశీలిస్తున్న సంయుక్త వుపసంఘం నేడు పాన్ ముంజాన్‌లో జరిపిన సమావేశంలో సైద్ధాంతికంగా ప్రతిపాదించడమైనది.

సమితి కార్యదర్శి అభిప్రాయం

న్యూయార్కు, మార్చి 13:— "కొరియా యుద్ధవిరమణ రాయబారాలలో పాల్గొంటున్న కమ్యూనిస్టు ప్రతినిధులు వాస్తవంగాయుద్ధవిరమణ జరగాలని కోరడంలేదేమోనన్న అనుమానం ఏర్పడి" నట్లు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ నేడిక్కడ ప్రకటించారు.

'క్రిమి బాంబుల ప్రయోగం'

జినీవా, మార్చి 13: సమితి యుద్ధవిమానాలు ఉత్తర కొరియాలో క్రిమి బాంబులు పడవేస్తున్నవంటూ కమ్యూనిస్టు సైన్యాలు ఇచ్చిన ఆరోపణలు నిరసించినవి.

ఆ ఆరోపణలను పరిశోధించడానికి ప్రతినిధివర్గం పంపమంటూ అమెరికా చేసిన అభ్యర్థనను అంగీకరించినట్లు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం ఈ రోజున ప్రకటించినది.

ఇందుకుగాను కొరియాలో పోరాటంసాగిస్తున్న ఉభయపక్షాల ఆమోదం సంపాదించడానికి రెడ్‌క్రాస్ సంఘం ప్రయత్నిస్తున్నది.

మరోకవంక కొరియాలో కమ్యూనిస్టు సైన్యాలు పెద్దయెత్తున బాక్టీరియా ప్రారంభించినది.

బర్మాలోని చైనా జాతీయ సైన్యాలు

మాంగ్షై రాష్ట్రంలో ప్రవేశించినట్లు వార్త

రంగూన్, మార్చి 13: బర్మా తూర్పుపరిమాణాన వున్న చైనా జాతీయ సైన్యాలు మాంగ్షై రాష్ట్రంలోకి చొచ్చుకొని వచ్చాయని "పీపుల్" అనే బర్మా వార్తాపత్రిక ప్రకటించింది. ఈ మాంగ్షై రాష్ట్రం షాన్ రాష్ట్ర రాజధానియైన టాంగికి తూర్పుగా 100 మైళ్ళదూరంలో వుంది.

చైనా జాతీయసైన్యానికి చెందిన అశ్వికదళ సైనికులు 100 మంది మాంగ్షై రాష్ట్ర అధిపతిదగ్గరకువెళ్ళి మాంగ్సాట్‌లోవున్న తమ ప్రధాన సైనికకార్యాలయానికి విద్యుత్సంబంధాలు సప్లయి చేయవలసిందిగా కోరినట్లుగూడా ఆవర్తమాన వార్తలు తెలుపుతున్నవి.

బర్మాపోలీసులు ఈ వేళ కాస్టిటికిమహోత్సవానికి అనేకచైనాజాతీయ సైనికోద్యోగిని బాహాటబద్ధ అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది. ఒక రెండువారాల క్రిందట ఇలాగే ఒక జాతీయ సైనికాధిపతి ఇద్దరుసైనికులు భాగ

గంటల పంచాంగం

ఖర సం॥ ఫాల్గున బ॥ చవితి
1952 సం॥ మార్చి 15 శనివారం
శ్రీ చవితి రా 12-44 స్వా రా 12-46
శేష వర్జ్యం ఉ 7-47 కు.
బ॥పంచమి మార్చి 16 ఆదివారం
అ॥పంచమి రా 11-53 విశా రా 12-85
వర్జ్యం ఉ 6-18 ల 7-54 కు. వర్జ్యం
తె 4-30 ల 6-4 కు.

ఆంధ్రపత్రిక
ఒకరు చేయవని యొకరించినవరవని,
యుపాయము తన మనంబున కగు ఆ
పాదంబత నవిపేయమనిని పరాయణము
పరమదర్శనపథముం జెల్లన్. (మహాభారతము)
ఖర సం॥ ఫాల్గున బ॥ చవితి
శనివారం

అమెరికా భారతదేశ స్నేహసంబంధాలు

అమెరికా భారతదేశాల స్నేహ భావాభివృద్ధికి ఇటీవల గట్టి పునాదులేర్పడినట్లు ప్రస్తుత పరిస్థితుల ధోరణినిబట్టి, ప్రముఖుల ప్రకటనలనుబట్టి స్పష్టపడుతున్నది. నెహ్రూ ప్రభుత్వ విధానాలవల్ల గత ఒకటి రెండేళ్లలో అమెరికన్ అధికార వర్గాలకు ఏర్పడిన దుష్శంకలు, సందేహాలు కొంతవరకు తీరిపోయినవనే భావించడానికి ఆస్కారం కనబడుతున్నది. రెండు వారాలనుంచీ దేశంలో పర్యటిస్తూ రూజువెల్టు సతి చేస్తున్న సౌహార్ద ప్రసంగాలు, అమెరికాలోని భారత రాయబారి ఆర్. బి. నెహ్, హేగ్ కోర్టు న్యాయమూర్తి బి. ఎన్. రావుగార్ల ప్రకటనలు ఇందుకు నిదర్శనాలు.

"ఈమధ్య కొన్ని నెలలగా అమెరికా భారతదేశాల సంబంధాలలో స్పష్టంగా కొంచం అభివృద్ధి కనబడుతున్నది. అభిప్రాయభేదాలు తగ్గిపోతున్నవి. ఒకరి దృక్పథాన్ని మరొకరు అవగాహన చేసుకుంటున్నారు. ఉభయుల చిక్కులను, ఆందోళనలను పరస్పరం అర్థం చేసుకోవడం జరుగుతున్నది," అని బి ఎన్. రావుగారు మొన్న భారత రాజధానిలో ఆసియా వ్యవహారాల సంస్థ రూజ్‌వెల్టు సతికి చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ స్పష్టీకరించారు.

ఉభయదేశాల పరస్పర మైత్రిని అభివృద్ధి చేయడానికి జరగవలసిన విజ్ఞాన ప్రచార విధానాన్ని సూచిస్తూ భారత రాయబారి ఆర్. బి. సేన్ ఈ నెల ప్రారంభంలో "అమెరికా భారతదేశాలది సంప్రదాయ సిద్ధంగా వస్తున్న స్నేహం. 1920 లో గాంధిజీ స్వాతంత్ర్య సమరం తొలిసారిగా సాగించినప్పటినుంచీ అమెరికా మా ఉద్యమాలనుబలపరిచి సహాయపడుతూవచ్చింది... గత సంవత్సరం అమెరికా చేసిన ధాన్య సహాయం ఉభయ రాజ్యాల మైత్రికి ఒక ప్రబల నిదర్శనం," అని ఉద్ఘాటించారు.

ప్రపంచంలో ఏ ప్రాంతంపైనా ఆధిపత్యం చలాయించాలనే ఉద్దేశ్యం అమెరికాకు లేదని చెబుతూ హైద్రాబాదు స్వాగత సమావేశంలో రూజువెల్టు సతి భారత దేశాన్నీ, భారత ప్రజలను సక్రమంగా అర్థం చేసుకోడానికి తమ దేశం ఎంతో కృషి చేస్తున్నట్లు విశదీకరించింది.

"ఈనాడు భారత దేశం ఎదుర్కొంటున్న సమస్యలు దాదాపు 30 సంవత్సరాల క్రితం అమెరికా ఎదుర్కొన్న సమస్యల లాంటివే. మీ సమస్యలను అవసరంగా పరిష్కరించుకోవలసిన ముఖ్యబాధ్యత మీపై వుండడంచేతనే, ఇతర ప్రాంతాలలో నిర్వహించవలసిన బాధ్యతలను మీపైన వేసుకోలేక పోతున్నారన్నమాట నిజం. కొన్ని విషయాలలో భారత దేశం చూపుతున్న తాటస్థ్యం పట్ల అమెరికాలో ఏవిధమైన హేయభావం వున్నదని నేననుకోను. భారత ప్రభుత్వ దృక్పథాన్నిగురించి అమెరికన్ ప్రజలకు సచ్చుచెప్పడానికి అమెరికన్ ప్రభుత్వం ప్రారంభించింది," అని రూజువెల్టు సతి అదే సభలో స్పష్టీకరించడం జరిగింది.

ప్రజాస్వామ్య విధానాన్ని ప్రాతిపదికగా పెట్టుకొని దేశవ్యాప్తంగా మొన్న జరిపిన బ్రహ్మాండమైన ఎన్నికల అనంతరమే అమెరికా భారత దేశ సంబంధాలలో ఈ గమనార్హమైన మార్పువచ్చిందని రూజువెల్టు సతి వెలిబుచ్చిన అభిప్రాయాలతో బి. ఎన్. రావుగారు కూడా పూర్తిగా ఏకీభవిస్తున్నారు. ఢిల్లీలోని అమెరికన్ రాయబారి ఛెస్టర్ బౌల్స్ అమెరికా ధోరణిలో ఈ మార్పును సాధించడానికి చేసిన కృషిని గమనించకుండా వుండలేము.

అమెరికా పాశ్చాత్య రాజ్యాలలో సుస్థిరమైన ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్న బలీయమైన రాజ్యం. భారత దేశం శైశవావస్థలో వున్న నూత్న ప్రజాస్వామిక రాజ్యం. ప్రజాస్వామికాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేసుకొని, సద్యఃఫలితాలను అనుభవించాలంటే, భారతదేశం నిర్విరామంగా నిర్మాణ కార్యకలాపాలలోనే కొంతకాలం నిమగ్నమై వుండకతప్పదు. ఈనిర్మాణకార్యక్రమంలో భారత దేశానికి అందరి సహాయం అవసర మవుతున్నది. ప్రపంచ వ్యవహారాలలోగాని, ప్రాక్పశ్చిమ రాజ్యాల సంఘర్షణలోగాని భారతప్రభుత్వం ఈనాడు తనకు ధర్మసమ్మతమని తోచినట్లుగా వ్యవహరించి, తాటస్థ్య భావాన్నే ప్రదర్శిస్తున్నదంటే ఇదే కారణం.

సోవియెట్ రష్యా చేయగలిగిన సహాయాన్ని స్వీకరించినప్పటికీ, భారత దేశానికి అమెరికా సహాయపడుతూనే వుంటుందని రూజువెల్టుసతి బొంబాయి సమావేశంలో చేసిన ప్రకటన భారతీయులకు తప్పక సంతోషకారణం కావడమేగాక, అమెరికా స్థిరవైఖరిని విశదీకరించేదికూడా అయివున్నది.

పర్యటన ఫలితంగా భారతీయుల మనోగతిభావాలను, ప్రజాస్వామ్య ఆకాంక్షలనూ సుగ్రాహ్యం చేసుకున్న రూజువెల్టు సతి స్వదేశానికి తిరిగి వెళ్ళినప్పుడు, ప్రపంచ ప్రజాస్వామ్య రక్షణదృష్ట్యా భారత దేశానికిరావలసిన సత్వర సహాయంవిషయమై సామర్థ్యంతో తన దేశప్రజలకు సచ్చుచెప్పగలదనే ఆశించవచ్చు.

ఆస్ట్రియా సంధి

ఒడంబడిక

వాషింగ్టన్, మార్చి 13: ఆస్ట్రియాకు మళ్ళీ స్వాతంత్ర్యం ఇప్పించడానికని బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు రష్యాకు ఈనాడే ఒక ఒడంబడిక ముసాయిదాను ప్రతిపాదించాయి; ఈ ఒడంబడికలో మొత్తం 8 క్లాజులు మాత్రమే వున్నాయి. ఈ ఎనిమిదింటిలోను 7 క్లాజులకు రష్యా ఇదివరకే అంగీకరించి వుంది. పాశ్చాత్యరాజ్యాలు ఈ ఒడంబడిక ముసాయిదాను మాస్కోలోని తమ రాయబారుల ద్వారా రష్యా ప్రభుత్వానికి అందజేశాయి.

రూజువెల్టు సతి హెచ్చరిక
(1-వ పేజీ తరువాయి)

డించారు. ఇండియా వ్యవహారాలలో అమెరికా ఎందుకు ఇంతకంటే ఔత్సుక్యాన్ని చూపుతున్నదో వివరిస్తూ ఆయన అందుకు రెండు కారణాలు చెప్పారు: (1) అమెరికా ప్రజాస్వామ్య దేశం. ఆ ధర్మాన్ని స్థాపించడంలో అది విజయాన్ని సాధించింది. అందువల్ల సహజంగా ప్రజాస్వామ్యమంటే అమెరికాకు సానుభూతి ఎక్కువ. (2) రవాణా సౌకర్యాలు దినదినం ప్రవర్ధమానం అవుతూవున్నందువల్ల ప్రపంచం ఒక పెద్ద నగరంవలె మారుతూవున్న అమెరికాలో ప్రతిఒక్కమనిషి భావిస్తున్నాడు. ఒక నగరంలో ఆనారోగ్య ప్రాంతాలు వుంటే చూస్తూ వూరులో నేందుకు ఎట్లా వీలులేదో, అట్లాగే ప్రపంచంలో బీదదేశాలు వుంటూంటే చూస్తూ పట్టనట్లు వూరుకోవడం మంచిదికాదన్న భావం అతనికి కల్గుతున్నది. జీవితి ప్రమాణాలలో వ్యత్యాసం ముందు ముందు ప్రమాదాలకు దారితీయగలదని కూడా అతను భావిస్తున్నాడు.

శ్రీమతి రూజ్‌వెల్టుసతి తన ఉపన్యాసంలో ఇండియా అమెరికాల మధ్య సన్నిహితసంబంధాలు ఏర్పడవలసిన అవసరాన్నిగూర్చి ఈ సందర్భంలో కూడా మాట్లాడారు. ఇతరదేశాలలో ప్రజలు అన్నంలేక మాడిపోతున్నారంటే, అమెరికా ప్రజ చూస్తూ వూరుకు నేరకం కాకపోయినా, వారికి అన్నిదేశాల సమస్యలు బాగా తెలియవని, అసలు అన్నంలేక ప్రజలు ఔమానికి గురి అవుతూ వుంటారన్నది వారికి తెలియని విషయం, అని అందువల్ల వారికి విషయం తెలిసేటట్లు చేయవలసివున్నదని ఆమె అన్నారు.

శ్రీ బి. ఎన్. రావు తన ఉపన్యాసంలో ప్రపంచయుద్ధం రాకపోవడం సంభవనీయమని అంటూ, అట్లా అని శాంతి సంభవమని అనుకోవడం, తగదన్నారు. ఇండియాలో జరిగిన ఎన్నికలనుగూర్చి కూడా మాట్లాడుతూ అవి పండితిస్తున్న లౌకికరాజ్య సిద్ధాంతానికి విజయాన్ని సూచిస్తున్నాయని శ్రీ రావు తెల్పారు. ఇండియాలోగూడా వ్యక్తిశక్తి అనుపమానమైనదంటూ, అందుకు నెహ్రూను, ఆచార్య వినోబాభావేను ఉదాహరణలుగా ఆయన చూపించారు.

వివిధ మార్కెట్ల పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

వ్యాపారస్తుల సంఘం ఈ రోజున భారత ప్రధానికి, ఆర్థిక శాఖామంత్రికి తంతివార్తలు పంపినది.

ధరలు ఇంకా తగ్గిపోతే విషయ పరిణామాలు పంథబించ గలవని కూడా ఆ సంఘం హెచ్చరించినది. ఈ లోగా కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి సంఘం అత్యవసర సమావేశం జరిపి, ఈరోజున మార్కెట్ తెరవకుండా ఉండడానికి తగు పరిస్థితిని పునః పరిశీలించడానికి నిశ్చయించినది.

ఢిల్లీలో ధరలు

న్యూఢిల్లీ, మార్చి 8: ఢిల్లీ మార్కెట్ అన్ని సరకుల చిల్లరధరలు ఈ రోజున చాలవరకు తగ్గిపోయినవి. టోకు ధరల తగ్గుదలకు తగినట్లుగానే చిల్లర ధరలు కూడా తగ్గిపోయినవి. దానితోపాటు సరకుల విక్రయంకూడా పడిపోయినది.

కోయంబుత్తూరులో ధరలు

కోయంబుత్తూరు, మార్చి 13: దేశంలో అంతటా మూడువారాలుగా ధరలు తగ్గుతూ ఉండడం ఇక్కడి మార్కెట్‌లో వెండి బంగారు ధరలు,నూనెలు, సరకులు, చేనేతగుడ్డ, నూలు ధరలలో కూడా మార్పు తెచ్చిపెట్టినది. మూడు వారాల క్రిందట 104 రూపాయలు ఉన్న తులంబంగారం ధర నేడు 85 రూపాయలు అయినది. వెండి (100లు) 156 నుండి 156-15 రూపాయల వరకు పడిపోయినది, దానికి తగ్గట్టుగా వెండి బంగారాల విక్రయం కొనుగోలు గాని చెప్పుకోవదగినంత లేదు.

కొబ్బరినూనె ధర (35 పౌనులు) 25 నుండి 18-12-0, వేరుసెనగ నూనె ధర 21 నుండి 17 రూ అయినవి. పంచదార ధర 160 నుండి 115 రూ, కందిపప్పు ధర (52 పళ్ళు) 52 నుండి 42-4వ రూ తగ్గినవి. 40 నంబరు నూలు ధర (10 పౌనులు) 48 నుండి 37 రూ, 60 నంబరు నూలు 78 నుండి 65 రూ తగ్గిపోయినవి.

అహ్మదాబాదులో ధరలు

అహ్మదాబాదు, మార్చి 13: హోలీ పండుగ తర్వాత మార్కెట్, తిరిగి తెరిచారు. అయితే అన్నిరకాల బట్టల ధరలు నూటికి 2 నుండి 4 వంతుల వరకు తగ్గిపోయినవి. నిలువ ఉండిపోయిన సరకును అమ్మ చూపడంతో మార్కెట్‌లో అందోళన అధికంగా ఉన్నది.

నాగపూరు మార్కెట్టులో ధరలు మాత్రం కొలదిగా పెరుగుతున్న సూచనలు గోచరిస్తున్నవి. మధుర మార్కెట్టులోకూడా ఆహారధాన్యాల టోకు ధరలు కొలదిగా పెరిగినవి.

ఇండోర్‌లో పంచదార ధర (బెంగాల్ మణుకు ఒకటికి) 42 నుండి 40 రూపాయలకు తగ్గినది.

పాటియాలాలో పంచదార విక్రయంలేకుండా నిలువ ఉండిపోయింది. ఈ నిలువలను విడుదలచేసే విషయం పరిశీలించడానికై పెప్సూ ప్రభుత్వం పంచదార వండికేట్ సభ్యులను,

ధరలతగ్గుదల; వ్యవసాయదారుల పరిస్థితి

కేంద్రమంత్రి శ్రీ మెహతాబ్ హామీ

బొంబాయి, మార్చి 14: వ్యవసాయదారులకు కూడా నష్టం కలిగించేటంతవరకు ధరలు పడిపోవడం తీవ్రస్థితి వారికి రక్షణ కల్పించడానికి తీసిన చర్యలను ప్రభుత్వం జరుపుతుందని కేంద్రవాణిజ్యశాఖా మంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ హామీ ఇచ్చారు.

ప్రముఖ గుజరాతీ వాణిజ్య పత్రిక "వ్యాపార్" పంపిన ప్రశ్నావళికి సమాధానంగా శ్రీ మెహతాబ్ ఇంకా ఇలా తెలియపరిచారు:-

"సరకుధరలు తిగ్గడం దేశ మంతటికీ మంచిది. ధరలు ఎక్కువగా ఉండడం దేశ ఆర్థికాభివృద్ధికి ప్రతిబంధకం.

"లాగడ చాల సంవత్సరాలవరకు ధరలు ఎక్కువగా ఉండేవి. కొరియా యుద్ధం ప్రారంభమయిన తరువాత అవి ఆకస్మికంగా మరీ విశేషంగా పెరిగినవి. అవి అదే విధంగా ఆకస్మికంగా పడిపోవడం ప్రజలకు సంతోషకరమైన విషయం. సామాన్య ప్రజల ఆదాయం ఉండే స్థాయిని ధరలు మించిపోవడం ఆర్థికాభివృద్ధికి అడ్డంకి. ఎగుమతులు పెరగడమే ధరల పెరుగుదలకు కారణం."

'లాలా శ్రీరామ్' ప్రొఫెసర్ వి. ఎన్. వకీల్ కూడా ధరలు పడిపోవడం పట్ల హర్షం వెలిబుచ్చారు.

రాష్ట్రంలోని పంచదార మిల్లుల ప్రతినిధులను మార్చి 17 వ సమావేశపరచడానికి నిశ్చయించినది.

బొంబాయిమార్కెటు ధరలు

బొంబాయి, మార్చి 14: ఈరోజున కూడా బొంబాయి, కలకత్తానగరాలలోని వెండి బంగారు మార్కెట్టు మూసివేయబడినవి. నేటి అపరాహ్నం 2 గంటలకు రెడీరేట్సుయిని:-

వెండి (100 తు) రు 142 నుండి 148 వరకు. బంగారం తులం ఒకటికి రు 82 నుండి 83 వరకు.

షేర్ల విక్రయానికి, కొనుగోలుకు సంబంధించిన లావాదేవీలు పరిష్కరించుకోవడానికిగాను మార్చి 27 వరకు స్టాక్ ఎక్స్ఛేంజి మూసివేయడానికి బొంబాయిప్రభుత్వం అనుమతించినది. రిజర్వుబ్యాంకు వడ్డీరేటులో మార్పులేదు.

మదరాసు వేరుసెనగ మార్కెటు

ధరలపై చూపు

మదరాసు, మార్చి 14: స్థానిక వేరుసెనగ మార్కెటులో వారం మొదట్లో గింజలయిన నూనెయ వ్యాపారం మందంగా నుంటూ యేవిధమైన టోకులావాదేవీలు లేకపోయింది. చిల్లర వ్యాపారంలో రెడీనూనెకు కొంతగిరాకియుండి మంగళవారం వాడునూనె ధర రూ 285 బుధవారం రూ. 245 నిన్నటిరోజున రూ 257/260 వరకు ఉండింది. రెడీనూనె టోకు వ్యాపారం ధోరణి కనుగొనే నిమిత్తం ఒక ప్రముఖ యూరోపియన్ కంపెనీ 247 వెలకు కొంత సరుకును నిన్న వదిలింది. తరువాత టోకు చిల్లర డీలర్లు కొంత వరకు బాగా సరుకు కొనటానికి సాహసించి వచ్చారు. వేరుసెనగ పప్పువెల కూడా సరిగా పరుకు కాకపోవడం చేతను సరుకుకు కొంత లేరం కలగడం చేతను ధర కొద్దిగా పెరిగింది. రెడీపప్పువెల మొదటయుండిన రూ 129 లనుండి నిన్న రూ 127 వరకు హెచ్చింది. ఏప్రిల్‌తో అంతమయ్యే ఎగుమతుల పర్మిటను మే మాసాంతంవరకు పొడిగించుటవల్ల గాని ఎగుమతికి చేతితో ఏర్పిన గింజలు కొంత యున్నాయని గాబంపబడిన ప్రకటనవల్ల గాని మార్కెటులో గుణ మేమీ కన్పించలేదు.

తోళ్ళ వ్యాపారం

ఇతర మార్కెట్లలో ఏర్పడిన ధరల మాంద్యం తోళ్ళవ్యాపారంలో కూడా కన్పించింది. ఈ అసహజమైన స్థితిని చర్చించుటకు దక్షిణ ఇండియా తోళ్ల వర్తకుల సంఘం యాజమాన్యమున భారతీయ యూరోపియన్ షిప్పర్ల సభ పిలవబడింది. పై సభవారు పెరియమిట్ మార్కెటును మార్చి 17 31 వ తేదీ వరకు మూయటానికి యీ నెలఖరు వరకు షిప్పర్లు యే విధమైన లేరం చేయరాదని తీర్మానించారు. కొన్నాళుగా స్థానిక తోళ్ళ మార్కెటులో పేరమే మీ జరుగలేదు. వారం మొదట్లో ఎక్కువ దిగుమతులు, అధికమైన స్థానిక పేరాలుధరను 8 నుండి 4 అణాల వరకు తగ్గింప చేశాయి. బ్రిటిష్ కొనుగోలుదార్లు వ్యాపారంలో అక్కర చూపలేదు. బ్రిటనులో బ్యాంకురేటు 4% కు పెంచడం దిగుమతులను తగ్గించడం మున్నగు చర్యలవల్ల మదరాసు తోళ్ల వ్యాపారంలో యే విధమైన ఫలితం కలుగుతుందో రాబోవు వారాల్లో విదితం గాగలదు. ఈలోగా మదరాసులో తోళ్ల వ్యాపారం స్తబ్ధంగా ఉంది. లండనులో యీ నెల 24 తేదీన జరిగే బహిరంగ అమ్మకాలతో పదును చేసిన మేక తోళ్లు 280000 గొర్రెతోళ్లు 750000 అమ్మకానికి యుండగలవు.

మదరాసు, మార్చి 14: గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికిగాను గూడూరులోని మైకాగనుల యజమాని శ్రీ పసుపులేటి శిద్దయ్యగారు 20 ఆసుపత్రి పరుపులను 6 మంచం పక్కన పెట్టెలను బహూకరిస్తామని తెలియజేశారు.

స్టేట్స్ కౌన్సిల్ ఎన్నికలు
దరఖాస్తుల స్క్రూటినీ

మదరాసు, మార్చి 14: రిటర్నింగు ఆఫీసరు శ్రీ ఆర్. సూర్యారావుగారు అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ హనుమంతప్పగారి సహాయంతో ఈ రాష్ట్రమునుండి రాజ్య పరిషత్తుకు దాఖలయిన నామినేషను పత్రాల పరిశీలనను ప్రారంభించారు.

ఈ రాష్ట్రంనుండి రాజ్యపరిషత్తుకు దాఖలైన 116 నామినేషను పత్రాల పరిశీలన రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ ఎం. సూర్యారావుగారు పూర్తిచేశారు. 7 గురి నామినేషన్లు తిప్ప మిగిలినవన్నీ సక్రంగా నున్నట్లు ప్రకటిందబడింది. ఈ దిగువ తెలిపిన 7 గురి నామినేషన్లు. రహీమతుల్లా (అనంతపురం) శ్రీ పైడా వెంకటనారాయణ శ్రీ వేలాయుధం చెట్టియార్, కె. రాజాచిదంబరం, కె. బి. నరసయ్య, యన్. తుళసిరావు, బి. రవివర్మగార్ల పత్రాలమీద ఆక్షేపణలు 16 వ తేదీ విచారిస్తారు.

ఇవ్వాళ ఉదయం పరిశీలన జరిగి సక్రమంగా వున్న వానిలో డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు, రైల్వేల మంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, కృషికర్లోక్ పార్టీ నాయకుడు శ్రీ ఎన్.జి. రంగా, ఆంధ్ర పత్రికా సంపాదకులు శ్రీశివలెంకశంభుప్రసాద్, శ్రీకోటంరాజు రామారావు శ్రీపుచ్చలపల్లి సుందరయ్య ప్రభృతులు నున్నారు.

రైల్వేల మంత్రి శ్రీగోపాలస్వామి అయ్యంగార్ నామినేషను పత్రము పరిశీలనకు వచ్చినప్పుడు నామినేషను దాఖలు చేసిన మరో అభ్యర్థి శ్రీగోట్టుముక్కల రామచంద్రరాజుగారి ఏజంటు శ్రీవి. ఎస్. ఎస్. రామారావు గారు ఆక్షేపణ తెలుపుతూ శ్రీగోపాలస్వామి అయ్యంగార్ ప్రభుత్వ ఉద్యోగంచేసి రిటైరైన పించను తీసుకుంటున్నందున ప్రతిఫలం వచ్చే ఉద్యోగం చేస్తున్న వారవుతారు గనుక రాజ్యాంగసూత్రం 102 (1) నను సరించి నామినేటు చేయబడుటకు అర్హులు కారని వాదించారు.

శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ తరపున వారి ఏజంటు శ్రీ రామనాథ్ గోయంకా పై ఆక్షేపణను ప్రతిపక్షం చేస్తూ పించను తీసుకొనుట ఉద్యోగం క్రిందికి రాదని, ఒకవేళ వస్తుందనుకున్నా రాజ్యాంగం క్రింద ప్రస్తుతం ఉద్యోగం చేస్తూవుండాలనీ అటువంటి దేదీ గోపాలస్వామి అయ్యంగార్ చేయటంలేదని అన్నారు.

రిటర్నింగ్ ఆఫీసరు ఆక్షేపణను త్రోసివేస్తూ అభ్యర్థిగ వుండేవారు ప్రస్తుతం ఉద్యోగంలో వుండగూడదని మాత్రం చెప్పుకోదన్నారు.

తరువాత శ్రీ హెచ్. డి. రాజా, అడ్వొకేట్ ఓబులరెడ్డిగార్లు శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ పర్ బిరుదమును త్యజించనందున రాజ్యాంగం ప్రకారం పరిపూర్ణ పౌరుడు కాజాలడని పౌరుడుగానివారు నామినేటు చేయబడుటకు, చేయుటకు అర్హులు కారని అందువలన వారి నామినేషన్ పత్రము చెల్లనేరదని ఆక్షేపణ లేవదీశారు.

శ్రీ రామనాథ గోయంకాగారు శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ నామినేషన్ పత్రమును సమర్థిస్తూ పరాయి ప్రభుత్వంవారు ఇచ్చే బిరుదులను స్వీకరించ కూడదనే సూత్రం రాజ్యాంగం అమలుకు పూర్వం జరిగిన వ్యవహారానికి వర్తించదని అన్నారు. ఈ విషయము ఇల్లావుండగా గోపాలస్వామి అయ్యంగారు పర్ బిరుదమును వదలివేశారనికూడా తెలియజేశారు.

రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ ఆర్. సూర్యారావుగారు రాజ్యాంగసూత్రం 18 వెనుక జరిగిన వ్యవహారానికి వర్తించదనే భావంతో ఏకీభవిస్తూ అభ్యంతరాన్ని త్రోసివేశారు. అదీగాక ఈ అభ్యంతరాన్ని ఓటరజాబితా తయారు చేసే సమయంలో లేవదీసి వుండవలసిందని అన్నారు.

రిటర్నింగు ఆఫీసరు పై రెండు అభ్యంతరాలను త్రోసివేసి నామినేషన్ సక్రమంగా వుందన్నారు.

కృషికర్లోక్ పార్టీ నాయకుడు శ్రీ రంగాగారు దాఖలుచేసిన రెండు నామినేషనులలో జిల్లాపేరు తెలుపవలసిన చోట వదలివేయబడినందున ఒక పత్రాన్ని రిటర్నింగ్ ఆఫీసరు నిరాకరించారు.

స్టేట్ కౌన్సిలుకు హైద్రాబాదు నామినేషన్లు 19

హైదరాబాదు, మార్చి 13: స్టేట్ కౌన్సిల్ ఎన్నికలకు హైదరాబాదు నుంచి మొత్తం 19 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలుచేశారు. నామినేషన్ల దాఖలుకు నేడే ఆఖరు గడువు. వీటిపరిశీలన రేపుజరుగుతుంది. నామినేషను ఉపసంహరించుకొనే వారు 17-వ తేదీలోగా ఉపసంహరించుకోవాలి. ఎన్నికలు 27-వ తేదీన జరుగుతాయి.

ఈ క్రిందివారు నామినేషన్లు దాఖలు చేశారు:— డి. డి. ఇటాలియా, ఉస్మాన్ సుభాని, కొండా జారాయణప్ప, రఘు జాగిర్దార్, యన్. చెన్నారెడ్డి, పూరక్ మల్ లాహోటీ ప్రొఫెసర్ కిషన్ చంద్, ఆర్. వి. బిదప్, జె. హెచ్. సుబ్బయ్య, బి. యస్. వెంకటరావు, నర్సింగరావు, సిద్ద రామప్ప, డాక్టర్ టి. యస్. మూర్తి, జైసింగ్, పసీం, బి. జి. బద్రూకా, బి. కె. ఢాంగ్, డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్, చంద్రకళ్ వాదారి.

ఇందులో మొదటి 6 గురూ కాంగ్రెసు అభ్యర్థులు. చివరి ముగ్గురు పి. డి. ఫ్రంటువారు. కిషన్‌చంద్, బిదప్ గార్లు సోషలిస్టు పార్టీవారు.

మైసూరు అభ్యర్థులు

బెంగుళూరు, మార్చి 13: మైసూరు సంస్థానమునుండి ఇండియా పార్లమెంటు తొలూకు స్టేటుకవున్సిలు సభకు 6 గురు ఎన్నుకోబడవలెను. ఈ 6 స్థానాలకు 17 మంది అభ్యర్థులు తమ నామినేషను కాగితాలు దాఖలుచేశారు.

మైసూరు అసెంబ్లీ సభనుండి మైసూరు లెజిస్లేటివ్ కవున్సిలు సభకు 13 మందిని ఎన్నుకోవాలి. ఈ 13 స్థానాలకు 23 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఢిల్లీ అభ్యర్థులు

ఢిల్లీ, మార్చి 13: ఢిల్లీ అసెంబ్లీనుంచి రాజ్యపరిషత్తుకు ఒక్క సభ్యుడు ఎన్నుకోబడవలెను. ఈ ఒక్క స్థానానికి ఇద్దరు పోటీచేస్తున్నారు. వీరిద్దరు కాంగ్రెసుపార్టీవారే. మరొకపార్టీ సభ్యుడెవ్వరూ పోటీచేయడంలేదు.

మధ్యభారత్

గ్వాలియరు, మార్చి 13: మధ్యభారత్ నుంచి రాజ్యపరిషత్తుకు ఎన్నుకోబడవలసిన 6 స్థానాలకు 9 మంది నామినేషను కాగితాలు దాఖలుచేశారు. వీరిలో అయిదుగురు కాంగ్రెసుపార్టీవారు, ఇద్దరు హిందూమహాసభపార్టీవారు, ఒకరు రామరాజ్యపరిషత్తు పార్టీవారు, ఒకరు స్వతంత్రులు.

సౌరాష్ట్ర

రాజకోట, మార్చి 13: సౌరాష్ట్ర నుంచి రాజ్యపరిషత్తుకు 4 గురు ఎన్నుకోబడాలి. ఈ స్థానాలకు 4 గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

హిమాచలప్రదేశ్

సిమ్లా, మార్చి 13: హిమాచలప్రదేశ్ నుండి ఒక్క సభ్యుడు ఎన్నుకోబడవలెను. ఒక్క కాంగ్రెసు అభ్యర్థి మాత్రమే నామినేషనుదాఖలుచేసెను.

బెంగాలు

కలకత్తా, మార్చి 13: పశ్చిమబెంగాలునుండి 14 మెంబర్లను రాజ్యపరిషత్తుకు ఎన్నుకోవాలి. బెంగాలు లెజిస్లేటివ్ కవున్సిలుకు 17 మంది మెంబర్లను ఎన్నుకోవాలి.

రాజ్యపరిషత్తుకు 18 మంది అభ్యర్థులున్ను లెజిస్లేటివ్ కవున్సిలుకు 22 మంది అభ్యర్థులున్ను నామినేషన్లు దాఖలుచేశారు.

తిరువాన్కూరు

తిరువనంతపురం, మార్చి 13: రాజ్యపరిషత్తుకు తిరువాన్కూరు కొచ్చినుండి 6 గురు ఎన్నుకోబడాలి. అందుకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేశారు. కాంగ్రెసు పార్టీతరపున ముగ్గురిని నిర్ణయించారు. యునైటెడ్ ఫ్రంటు వామపక్షమువారు ఇద్దరిని తమిళనాడు కాంగ్రెసు పార్టీవారు ఒక అభ్యర్థిని నిర్ణయించారు. మిగిలిన 5 గురు అభ్యర్థులు స్వతంత్రులు. సోషలిస్టులు తమ పార్టీతరపున అభ్యర్థిని నిర్ణాయించేయ నక్కరలేదని నిశ్చయించారు.

పంజాబు

సిమ్లా, మార్చి 13: పంజాబు రాష్ట్రము నుండి రాజ్యపరిషత్తుకు 8 మందిని ఎన్నుకోవాలి. కాని 17 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 7 స్థానాలకు కాంగ్రెసుపార్టీ అభ్యర్థులు ఉన్నారు.

పంజాబు లెజిస్లేటివ్ కవున్సిలుకు 18 మందిని పంజాబు అసెంబ్లి సభ్యులు ఎన్నుకోవాలి. ఈ 13 స్థానాలకు 22 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

పెప్సూ

పాటియాలా, మార్చి 13: పాటియాలా తూర్పు పంజాబు సంస్థానాల యూనియను నుండి రాజ్య పరిషత్తుకు 9 మందిని ఎన్నుకోవలసి యున్నది. 15 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీటిలో 7 మంది కాంగ్రెసు అభ్యర్థులు.

ఉత్తర ప్రదేశ్

ఢిల్లీ, మార్చి 13: లాలుబహదూరు శాస్త్రిగారు ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంలో మంత్రిగా ఉంటూ వుండి, ఆ మంత్రి పదవికి రాజీనామా యిచ్చి, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. వీరు ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీకి సభ్యులుగా ఎన్నుకోబడిరి. కనుక, ఉత్తరప్రదేశ్‌లో ఏర్పడిపోవు కొత్త మంత్రివర్గంలో వీరు తిరిగి చేరవచ్చునని అనుకున్నారు. కాని, ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీనుండి రాజ్యపరిషత్తుకు వీరు ఎన్నుకోబడు నిమిత్తమై తమ నామినేషను కాగితం దాఖలుచేశారు. దీనిని బట్టిచూడగా వీరు ఇండియా ప్రభుత్వ మంత్రివర్గంలో చేర్చుకోబడగలరనిన్నీ అందుకొరకై రాజ్యపరిషత్తు సభ్యులు కాగోరుచున్నారనిన్నీ ఊహించవలసివస్తోంది.

ఉత్తరప్రదేశ్‌నుంచి రాజ్యపరిషత్తు 31 మందిని ఎన్నుకోవాలి. 44 మంది అభ్యర్థులు నామినేషన్లుదాఖలుచేశారు. సోషలిస్టునాయకుడు ఆచార్య నరేంద్రదేవుగారు కూడా ఉన్నారు. 35 మాత్రమే కాంగ్రెసు పార్టీవారి నామినేషన్లు.

ఒరిస్సా

భువనేశ్వరు, మార్చి 13: ఒరిస్సా అసెంబ్లీ నుంచి రాజ్యపరిషత్తుకు 9 మందిని ఎన్నుకోవాలి. అందుకు 18 మంది నామినేషన్లు దాఖలుచేశారు. వారిలో కాంగ్రెసు పార్టి 9 స్థానాలకున్నూ గణతంత్ర పార్టీ 2 స్థానాలకున్నూ పోటీచేస్తున్నారు.

స్టేట్ కౌన్సిలుకు కాంగ్రెసు అభ్యర్థి

సి. పి. సుబ్బయ్య నామినేషన్ దాఖలు చేయలేదు

మదరాసు, మార్చి 13: మదరాసు రాష్ట్రంనుండి రాజ్య పరిషత్తుకు కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగ ఎంచబడిన శ్రీ సి. పి. సుబ్బయ్యగారు నామినేషన్ దాఖలు చేయలేదు.

నామినేషను దాఖలుచేయకపోవుటకు కారణములను వివరిస్తూ సుబ్బయ్యగారు ఈక్రింది ప్రకటనచే

టెండర్లు

అనంతపురం జిల్లాబోర్డు ఆఫీసు.

ఇందుమూలముగా తెలియ జేయునదేమనగా, 1952-53 సంవత్సరమునకు అనంతపురం జిల్లాబోర్డుకు కావలసిన స్టేషనరీ సామానుల కీట్లు టెండర్లు 12-4-52-వ తేది 3 గంటల లోపల పంపుకోవలెను. టెండర్లు ప్రకటన, దరఖాస్తు పైన పంపబడును.

(సం) కే. వి. వేమా రెడ్డి,
6-3-52. ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

మద్రాసు సిటీలోను, క్రోంపేటలోను మద్రాసు కలెక్టరుగారి వారి క్రింద వున్న గవర్నమెంటు గిడ్డంగులవద్ద 31-3-53 తేదీవరకు గాని అక్కడ తీరునంతవరకు గాని మూలి వారిని సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 24-3-52 తేది పగలు 12 గంటలవరకు కోరబడుచున్నవి.

టెండరు పరతులకు సంబంధించిన ఫారములు మద్రాసు-1, ఫస్టు లైన్ స్ట్రీటులోని మద్రాసు కలెక్టరు వారి ఆఫీసునుండి పనిదినాలలో ఉదయము 11 గంటలనుండి సాయంత్రము 5 గంటలవరకు పొందవచ్చును.

టెండరు పరతులు 21-3-52 తేది సాయంత్రము 3 గంటలవరకు సప్లయి చేయబడును. 24-3-52 తేది పగలు 12 గంటల తరువాత చేరు టెండర్లు నిరాకరింపబడును.

(సం) జి. ఎస్. రామచంద్రరావు,
ఐ. సి. ఎస్.
మద్రాసు కలెక్టరు.

టిట్ టెండరు నోటీసు

హైవేసు డిపార్టుమెంటు

విశాఖపట్టణము జిల్లాలో యీ దిగువ యుదహరించిన పంతెనల నిర్మాణమునకు సీలువేసిన టెండర్లు సూపరింటెండింగు యింజనీరు కాకినాడ వారిచే 16-4-52 తేది సాయంత్రము-తి 3 గంటల (I. S. T.) వరకు వారి ఆఫీసులో తీసుకొనబడును. ఆ రోజు సాయంత్రము 3 గంటల 15 నిముషములకు (I. S. T.) టెండర్లు తెరువబడును.

పనిపేరు:

1. విజయవనగరము కొత్తవలస రోడ్డు 6/8.5 మైలులో గోస్తనది మీద వంతెన నిర్మాణము.
ధరావత్తు సొమ్ము రు. 6800
2. విజయవనగరము చౌదరాపేట్ రోడ్డు 14/6 మైలులో గోస్తనదిమీద వంతెన నిర్మాణము.
ధరావత్తు సొమ్ము రు 4,000
3. టెండరు తాలూకు వివరములు, [illegible] యింజనీరింగ్ డిపార్టుమెంటు [illegible] కాపీ 1-3 ఖరీదు రు. 50—0—0 + సేల్సు టాక్సు రు. 0—12—6 (తిరిగి వాపసు కాబడును) 15-3-52 తేదినుండి 12-4-52 వరకు ఆఫీసు పనిచేయు దినములలో పై సొమ్ము చెల్లించిన ఫలితాలో దరఖాస్తుమీద ఆఫీసు మేనేజరువారి వద్ద పొందవచ్చును.

8. టెండరులో పై యుదహరించిన ప్రభుత్వధరావత్తు సొమ్ము చలానాయన్నూ, టెండరు నోటీసు మూడవ పేరాలో పుదహరించిన ఇన్‌కమ్ టాక్సు సర్టిఫికెటుయన్నూ తప్పక జతపరచవలెను.

(Sd) M. N. KAMATH,
Superintending Engineer,
Highways, 1st Circle, Kakinada,
7—3—52.

పై పేరు సూపరింటెండింగు ఇంజనీరు ఆఫీసు, కాకినాడ. 7-3-52.

పోలీసు డిపార్టుమెంటు

(ఫైర్ సర్వీస్ బ్రాంచి)

వేలము నోటీసు

అంబ్యులెన్సు MDC 885 G M. C. 1940 విజయవాడలో వార్డు రేంజ పర్చు పూలు పద్దు 31-3-52 తేది ఉదయము 10 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును. అమ్మకము షరతులు దిగువ గంటలకు తెలుసుకొనవచ్చును.

డిస్ట్రిక్టు ఫైర్ ఆఫీసరు,
కృష్ణా, మచిలీపట్టణము.

రాజమండ్రి మునిసిపాలిటి

నోటీసు

స్వేచ్ఛనరీ (2) లైటింగు (3) ఇంజనీరింగ్ డిపార్టుమెంటు కు శుభ్రపరచే పారాలు (4) కిరోసిన్ (5) హోటల్ అయిలు (6) లాంతర్లు మరమ్మతులు తయారు (7) ఇండ్లు, బండ్లకు నెంబర్లు వేయుట మొదలైనవి (8) అచ్చు పని, టెండింగు పనులకు 1952-53 సాలుకు సీలు వేసిన టెండర్లు 27-3-52 తేది సాయంత్రము 4 గంటల వరకు కమీషనరుగారికి చేరులాగున కోరబడుచున్నవి.

6 నుండి 8 అయిటములకు స్థానికముగా నున్నవారు టెండర్లు పెట్టవలెను. 1 నుండి 5-వ అయిటములకు, 8-వ అయిటములకు ఒక్కొక్కదానికి రు 3/-లున్ను 6, 7 అయిటములకు ఒక్కొక్కదానికి రు 1/-న్ను చెల్లించి మొత్తముల షెడ్యూలు, టెండరు ఫారము పొందవచ్చును.

ఎస్. కృష్ణయ్య చెట్టి,
11-3-52. కమీషనరు.

క్షామ పీడితులకు సహాయం చేయండి

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు విజ్ఞప్తి

బందరు, మార్చి 11: రాయలసీమ సోదరుల కష్టాలను గమనించి, ప్రజానీకం విరివిగా సహాయం చేయాలని కోరుతూ తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘం యీవిజ్ఞప్తి చేస్తోంది. "వరుసగా నాల్గేండ్లనుండీ వర్షాలు లేక పోవడంవల్ల, రాయలసీమ జిల్లాలలో, ప్రజలు తినడానికి తిండి, త్రాగడానికి నీరులేక అల్లాడిపోతున్నారు. మేతకరవువల్ల పశువులను కసాయి వారికు అమ్ముతున్నారు. నెల్లూరు, గుంటూరు మెట్టతాలూకాలలో గూడా కరవుపరిస్థితులు యింతదారుణంగానే ఉన్నవి. కరవునివారణకై ప్రభుత్వము ఆ ప్రాంతములందు గంజి కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నార్తులను కాపాడుతున్నారు.

తోటి పోదరుల కష్టాలను మనసుంచాగ్రహించి, ధనం ధాన్యం, గడ్డి, బట్టలు యిత్యాదిరూపములలో వెంటనే సహాయం చేసేందుకు పూనుకోవాలి. క్షామనివారణ కృషికి తోడ్పడ దలచువారు జిల్లా, తాలూకా పట్టణ క్షామ నివారణ కమిటీలలోచేరి నిధి సమకూర్చు పరతన చేయాలి నిర్వాలి. సహాయము పంపువారు నీలంసంజీవరెడ్డిగారు రాయలసీమ క్షామనివారణ సంఘాధ్యక్షుడు 86 ఎల్డామ్స్ రోడ్డు మద్రాసు అను చిరునామాకు పంపకోరుచున్నాము.

విసయాశ్రమ బాసులకృషి

50 బస్తాల ధాన్యం సేకరణ

గుంటూరు, మార్చి 12: శ్రీకుమ్మల జనవయ్య మొదలగు విసయాశ్రమవాసులను శ్రీ సేతి చలపతి రావుగారును కలిసి 50 బస్తాల ధాన్యము రాయలసీమ క్షామనివారణకు సేకరించినట్లు తెలియవచ్చినది. ఈ ధాన్యములను రాయలసీమ ప్రాంతాలకు పంపుటకు రవాణా సౌకర్యములు యిప్పించవలసిందిగా ప్రభుత్వమును కోరుతూ స్వామి సీతారాంగారు ప్రభుత్వమునకు తంతి నిచ్చినారని, సకాలంలో ప్రభుత్వం వారు రవాణా సౌకర్యములు చేకూర్చనిచో దాన్యపు రవాణా నిర్బంధభారనష్టములు ఉల్లంఘించి అయినా సరే ధాన్యము అచ్చటికి చేర్చుటకు ప్రయత్నములు జరుగవచ్చునని శ్రీ సేతి చలపతి రావుగారు తెలుపుతున్నారు.

క్షామనిధి వసూళ్లు

కడపజిల్లా తాలూకా గూడ పల్లి గ్రామంలో మునిస్వామినాయుడు మెమోరియల్ హైస్కూలు ఉపాధ్యాయులు, 40 బస్తాల ధాన్యమును, హైస్కూలు బాలబాలికలు యింటింటికితిరిగి 4 బస్తాలబియ్యము 2 బస్తాల ధాన్యము ప్రోగుచేశారని విద్యార్థులు 65 రు. లు విరాళమివ్వారని వి. రాధాకృష్ణమూర్తిగారు తెలుపుతున్నారు.

రాయచోటిలో భారతీ దేవిగారి పర్యటన

కడప, మార్చి 12: రాయలసీమ క్షామ నివారణ సంఘాధ్యక్షురాలు శ్రీమతి భారతీదేవి రంగా, ఆంధ్ర కృషికార్‌లోక్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శియగు పి. రాజగోపాలనాయుడు, రాజంపేట తాలూకా కృషికార్ పార్టీ ప్రముఖుడు గుత్త వెంకట్రామనాయుడు గారలతో కలసి, యీ నెల 9 వ తేదీ, రాయచోటి తాలూకాలో కొన్ని గ్రామాలకు వెళ్లి అచటి క్షామ పరిస్థితులను తెలుసుకొన్నారు. ఆ తాలూకా గ్రామాలన్నింటిలోనూ, పశువులమేత కరువు చాలా దారుణంగా ఉన్నదని, చాలామంది రైతులు మేతనిమిత్తం తమ పశువులను పొరుగున ఉన్న అనంతపురంజిల్లాకు తోలుతున్నారని రాజగోపాలనాయుడుగారు తెలుపుతున్నారు. పీడరైతులు కూలీలు విపరీతంగా కరువుబాధకు గురియౌతున్నారు. గంజి కేంద్రాలలో, వృద్ధులకు, పని చేయగల శక్తిగల్గినవారికి, బిక్షాంగులకు, పిల్లలకు మాత్రమే గంజి పోస్తున్నారు. జీవనోపాధికి పని దొరకని దృఢకాయులకు గంజిదొరకడం లేదు, తిత్రిలితంగా విరంతా ఆకలి బాధచే అలమటించిపోతున్నారు. అని నాయుడుగారు వెల్లడిస్తున్నారు. చిత్తూరు, రామాపురం, కట్టపల్లి, ఆ పొరుగుగ్రామాల రైతులు, తమకు ప్రభుత్వం జీవనభృతి ఋణాలను యివ్వడం లేదని గోలపెడుతున్నట్లుగూడా యీయన తెలుపుతున్నారు.

చుంటుపల్లి చిన్నముడియం గ్రామాలరైతులు రాయచోటిలో శ్రీమతి భారతీదేవిని కలుసుకొని తమ కష్టాలను చెప్పుకొన్నారు. కడపజిల్లా పర్యటన ముగించుకొని భారతీదేవిగారు కర్నూలుజిల్లాకు వెళ్లారు. (స్వ. వి.)

చిత్తూరుజిల్లా క్షామనివారణ సంఘం.

శ్రీమతి భారతీదేవిరంగాగారి రాక సందర్భమున చిత్తూరులో జరిగిన కృషికార్‌లోక్ పార్టీ కార్యకర్తల సమావేశంలో, వేట్కూరి రఘునాథరెడ్డి (అధ్యక్షులు) టి. సి. రాజా చిరంజీవులు (కార్యదర్శులు) యం. యం. రత్నం, ముత్యాలురెడ్డి మహమ్మద్ గౌస్, గల్లా రామచంద్రయ్యనాయుడు గార్లతో జిల్లా క్షామ నివారణ సంఘాన్ని ఎన్నుకొన్నారు.

బందరు, మార్చి 14: శ్రీపి. బాల సుబ్రహ్మణ్య మొదలియార్ "త్రాసు" అనే తమిళ వారపత్రికకు సంపాదకుడుగ నున్న చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటుపద్దకి క్లర్కుగా నియమించబడినారు. ఈవత్రిక జనధారణాడు చెలువడుతుంది.

చిత్తూరులోనీటియెద్దడి

ఊరిలోని బావులన్నీ యింకిపోగా వూరివెలుపల నుండి నీటిసరఫరా

చిత్తూరు, మార్చి 11: ఇక్కడి ఏటిపొడుగున త్రవ్విన 8 బావులే యింతవరకు పూరి వారందరికీ ఆధారమైనాయి. ఆ మూడు బావులుకూడా నిన్నటితో పూర్తిగా యింకిపోయాయి. దానికితోడు నీటిసరఫరాచేసే లారీలు తరచు పాడైపోతున్నందువల్ల మూడు రోజులకు ఒకసారి ప్రజలకు నీరు సరఫరా అవుతున్నది. ప్రభుత్వం తాము 4 లారీలలో పంపుతామని ఒక సెలక్రిత మే తెలియచేసి వున్నప్పటికీ ఆ లారీలు యింతవరకు రాలేదు. ప్రజా సేవక సంఘంవారు పట్టణానికి నాలుగు మైళ్ల దూరంలోవుండే పి. చిన్నమరెడ్డి ఎం. ఎల్. ఏ. గారి బావినుంచి లారీలలో నీరు తెప్పించి పట్టణంలో కొద్దిగా పంచుతున్నారు. అఖిలభారత ప్రజా సేవకసంఘ అధ్యక్షు కార్యదర్శులు నిన్న కె. వరదాచారి, పి. చిన్నమరెడ్డి (ఎం. ఎల్. ఏ) గార్లను పట్టణంలోనికి తీసుకొని వచ్చి ప్రజలు యింతవరకు ఆధారపడివున్న బావులను చూపించి, అవిహఠాత్తుగా కొద్ది గంటలలో యింకిపోతున్నాయని చెప్పారు. తదనంతరం మునిసిపల్ కమిషనర్, యింజనీర్లతో కలసి చిన్నమరెడ్డిగారి గ్రామానికివెళ్లి వారి బావినిచూచి, అందుండి పంపు సహాయంతో నీటిని తోడించి లారీలద్వారా సరఫరా చేయించవచ్చునని అభిప్రాయపడ్డారు. ఆ బావికి ఆయిల్ యింజన్ తగిలించి నీరు తోడించి నిన్న రాత్రినుంచి లారీలలో సరఫరా చేస్తున్నారు. ఆ యింజన్ కూడా చిన్నమరెడ్డిగారిదే. ఇది ఆయిల్ యింజెన్ అయినందువల్ల నీళ్లు తోడటం చాలా ఆలస్యమౌతున్నది. విద్యుచ్ఛక్తితో అయితే నీళ్లు త్వరత్వరగా తోడవచ్చు. ఆ గ్రామానికి రోడ్డులో సగందూరంవరకు విద్యుత్ సరఫరా వున్నది. మిగతా సగానికి కూడా ఎలక్ట్రిక్ స్తంభాలు పాతివున్నాయి. వీటికి వినియోగించి పట్టణానికంతటికీ జలధారమైవ యీ బావి వరకు విద్యుచ్ఛక్తిని పంపించే ఏర్పాటుచేయమని కలెక్టరుకు అర్జీలు పెట్టుకొన్నట్లు తెలుస్తున్నది.

త్వరలో విద్యుచ్ఛక్తి లభిస్తే యీ వేసవి పొడుగునా నీటి సరఫరా విషయమై ఆందోళన వుండదు. (స్వ. వి.)

మార్కాపురం తాలూకా దుస్థితి

సత్వర సహాయానికి విజ్ఞప్తి

కర్నూలుజిల్లాబోర్డు సభ్యుడు, ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు అయిన కె. రామిరెడ్డిగారి లేఖ వ్రాస్తున్నారు:

"ఈ తాలూకాలో మూడు సంవత్సరాలుగా వర్షాలులేక పంటలు పండలేదు. సకాలంలో వర్షం లేనందున యీ సంవత్సరం బొత్తిగా పంటలేదు.

ఈ తాలూకాలో 12 గ్రామాలకు పూర్తిగా శిస్తు రెమిషన్ యిచ్చి, మిగతా గ్రామాలు పంటపండిన గ్రామాలుగా లెక్కకట్టివున్నారు. ప్రభుత్వోద్యోగులు ఆ గ్రామాలకు వెళ్ళి ప్రత్యక్షంగా చూస్తే, పరిస్థితులు నేటికెల్లబారుతాయి. రాయలసీమకరవు ప్రాంతమేనని అంటూగూడా, రాయలసీమజిల్లాలలో చేరిన యీ తాలూకాను మాత్రం దృష్టియందుంచుకొనుటలేదు. మిగతా ప్రాంతాలలో పరిస్థితులెంత దారుణంగా ఉన్నాయో, యీ తాలూకాలోనూ అంతే దారుణంగానే ఉన్నాయి. కరువునివారణకు వెంటనే యీ తాలూకాలో యీ దిగువ పనులు చేయించాలి. మార్కాపురం నుండి గజ్జకొండకు, కంభం మార్కాపురం రోడ్డు 14 వ మైలునుండి కలనూతులకు రోడ్డు వేయించాలి. మార్కాపురం చెరువుమట్టిపని ప్రారంభించాలి. ఎర్రగొండపాలెంనుండి కొలుకులరోడ్డు, పుల్లలచెరువునుండి మర్రివేములకురోడ్డు తిప్పాయిపాలెంనుండి బొందలపాడుకు రోడ్డు వేయించాలి. భూపాడుగ్రామం చెర్వు మట్టిపని చేయించాలి.

విద్యార్థులకు కరవు దెబ్బ

జీతాలు మాఫీ చేయించాలని విజ్ఞప్తి

కడప, మార్చి 12: దారిద్ర్యానికి గురియై, చదువు కొనసాగించలేకున్న విద్యార్థులకు, స్కూలు జీతాలను మాఫీ చేయించి, ఉచితంగా వసతి, భోజనాది సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలని ఆంధ్రరాష్ట్రవిద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శి, జి. శ్రీనివాసుల రెడ్డిగారు విజ్ఞప్తి చేస్తున్నారు. అన్నివర్గాల ప్రజలు, కరవు కాటకాలకు గురియై బాధపడుతున్నారు. ఒకప్పుడు ధనిక భూస్వాములనుకొన్నవారే, యీ నాడు అధోగతిపాలయితే, దరిద్రులసంగతి వేరే చెప్పనవసరం లేదు. దరిద్రంచే పీడింపబడుతూవున్న తలిదండ్రులు తమ పిల్లల చదువుకొనసాగించలేకున్నారు. దీనికి తోడు, పాఠశాలలో విద్యాబోధన ఫీజు హెచ్చింపబడింది కూడా. కడపజిల్లా పుల్లంపేటలో 80 మంది, రాజంపేటలో 32 మంది, కొయంపల్లిలో 50 మంది కోడూరులో 37 మంది డబ్బులేక విద్యాభ్యాసానికి స్వస్తి చెప్పవలసి వచ్చినట్లు తెలిసింది.

కొబట్టి ప్రభుత్వం, సహాయార్హులైన విద్యార్థులకు, స్కూలు జీతము లేకుండా చేయాలని, హాస్టల్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

క్షామనివారణ నిధికి ప్రధాని నెహ్రూ విరాళం

వేంకట్రావుగారి ప్రకటన

మద్రాసు, మార్చి 14: రాయలసీమ క్షామనివారణసంఘ కార్యదర్శి కళా వెంకట్రావుగారిలా తెలుపుతున్నారు:

"భారతి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘమువారిచే నియమింపబడిన రాయలసీమ క్షామనివారణనిధికి 25 వేల రూ.ల విరాళము చెక్కుద్వారా పంపించారు.

కంభంతాలూకాలో కరవునివారణ పనులు

జీవనభృతి ఋణాలకు 22 వేల రూ. మంజూరు

కంభం, మార్చి 13: ఈ తాలూకా రెవిన్యూతహసీల్దారు వెంకట స్వామి నాయుడుగారు తాలూకా సబ్రిజిస్ట్రారు ఆఫీసరు కొండాచారిగారు యిక్కడికి వచ్చినప్పుడు మూలిలేఖరి కలసి కంభం తాలూకాలో కరవుని వారణకు ఏయే పనులు ప్రారంభిస్తామనని అడుగగా "9 మైలు ఇరిగేషను పనులు ప్రారంభిస్తామని, గ్రామ ప్రాంతాలలో నీటికొరత తీర్చడానికి 8 బావులు త్రవ్వబడుచున్నవని చెప్పారు.

ఈ నెల 81 తేదీ లోగా యిచ్చుటకుగాను, జీవనభృతి ఋణాల క్రింద ప్రభుత్వం 22 వేలరు మంజూరు చేసినది. ఆయా ఫీర్కాలలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు అర్జీలుతీసుకొంటున్నారు. త్వరలో అప్పులు యివ్వగలము. వీరు ప్రజల సౌకర్యార్థం కొత్తగా 55 చౌక ధాన్యం డిపోలు ఏర్పాటు చేయించితిమి. మరి కొన్నింటిని ఏర్పాటుచేయుటకు, డబ్బు ఇబ్బంది ఎక్కువగా ఉన్నందున చౌక డిపోలు తెరచుటకు ఎవరు ముందుకు రావడం లేదు. మార్కెట్‌లో మైలో ధర, జొన్నల ధర ఒకటిగానే ఉన్నదని మైలోకు గిరాకీ తగ్గినది" అని వీరు మూలిలేఖరికి తెలియజేశారు.

చిత్తూరుజిల్లాలో పశువులకు మేత

అడవులలో మేపుకోనివ్వాలని కలెక్టరు ఉత్తర్వు

చిత్తూరు, మార్చి 12: ఈ జిల్లాలో వరుసగా నాలుగు సంవత్సరములనుండి వర్షాలు లేనందున పశుగ్రాసానికి కరవేర్పడడంచేత "పశువులనుఅడవులలో మేపుకొనుటకున్నూ, అడవులనుండి పచ్చిగడ్డి తెచ్చుకొనుటకున్నూ, వీలు లేకుండా యిప్పుడు అమలులో ఉన్న నిర్బంధాలను తొలగిస్తూ", జిల్లా కలెక్టరుగారు ఉత్తర్వులు చేసినట్లు రూఢిగా తెలిసినది.

168 బస్తాల బియ్యం అక్రమ రవాణా

తెనాలి అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు తీర్పు

తెనాలి, మార్చి 13: కృష్ణాజిల్లా నుండి గుంటూరుజిల్లాకు 4 పడవలలో 168 బస్తాల బియ్యం దొంగచాటుగా చేరవేసిన నేరానికి కొత్తపాలెం కాపురస్తులు యస్. వెంకటసుబ్బయ్య, సి. వెంకటేశ్వర్లు, సి. చినపోమయ్య, ఎక్. వెంకటేశ్వర్లు అనువారికి స్థానిక అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు జి. అంకయ్య చౌదరిగారు తలా రు. 100/- చొప్పు జరిమానా విధించారు. బియ్యం బిస్తాలను ప్రభుత్వం వశపరచుకొన్నారు.

కరవుబాధితులకై వసూలు చేసిన ధాన్యం

ఎ. పి. సి. సి. క్షామనివారణ సంఘ సూచన

మద్రాసు, మార్చి 14: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘమువారు రేర్పాటు చేసిన రాయలసీమ క్షామ నివారణ సంఘమువారిలా తెలుపుతున్నారు:

రాయలసీమ కరవుబాధితుల సహాయార్థం ఆయాప్రాంతాలలో ఎవరైనా ధాన్యం వసూలుచేసి వుంటే, ఆ ధాన్యమును యెవరికి పంపవలసినదీ, క్షామ నివారణ సంఘమువారు, ఒకటి రెండు రోజులలో తెలియపరచెదరు. యీలోపుగా, స్థానికముగా ఆయా ప్రాంతాలలో క్షామ నివారణ కమిటీ లున్నయెడల ధాన్యమును వాటిపరం చేయవచ్చు. అలాంటి కమిటీలేని లేనిప్రాంతాలలో, ధాన్యమును తమ వద్దనే ఉంచుకోనవచ్చు.

జిల్లా కలెక్టర్లతో సంప్రదించి, ధాన్యం రవాణాకు రైల్వే బాగన్లను యేర్పాటుచేసే ప్రయత్నం జరుగుతున్నది. ఒక ప్రాంతంలో బాగనుకు తగినంత ధాన్యము వసూలైనప్పుడు, ఆ ధాన్యమును క్షామపీడిత ప్రాంతాలకు తరలించుటకు ఏర్పాటు చేయుదురు. అంతవరకు ధాన్యమును తమ వద్దనే ఉంచుకొని, యింతి ధాన్యము వసూలైనది అని మాత్రము, క్షామ నివారణ సంఘ కార్యదర్శి (36 ఎల్డామ్స్‌రోడ్డు మద్రాసు 16)కి తెలియజేయవలెను.

రాయలసీమలో గవర్నరు సంచారం

ఈనెల 23 నుంచి 27-వ తేదీవరకు

మద్రాసు, మార్చి 14: మద్రాసు గవర్నరు శ్రీప్రకాశగారు రాయలసీమలో 23 నుంచి 27 వరకు సంచారం చేస్తారు. 23 వుదయం బయలుదేరి వరుసగా రాజంపేట, రాయచోటి, పెనుగొండ, కదిరిప్రాంతాలు, గిద్దలూరు, మార్కాపురం తాలూకాల్లో సంచారం చేస్తారు. కార్యక్రమ వివరాలు నిర్ణయంకాలేదు. 27 సాయంత్రానికి మద్రాసు చేరుతారు.

రాష్ట్రంలో ధాన్య సేకరణ

మదరాసు, మార్చి 14: రాష్ట్రంలో ధాన్యసేకరణ మార్చి 8 వ తేదీతో అంతమైనవారంలో అంతకు క్రితం వారంలోకంటే కొంత పెరిగింది. పైవారంలో మొత్తంమీద 33049 టన్నుల బియ్యం సేకరణ అయింది. క్రితం వారంలో 31714 టన్నులు లభించాయి. రాష్ట్రంలో పైలేదీ వాటికి నిలవ మొత్తం 876554 టన్నులు. ఇంతకు ముందువారంలో 861658 టన్నులు నిలవ యుండింది. సరకులలో యీనెల 13 వ తేదీని 15441 టన్నుల బియ్యం 59 రోజులకు సరిపోయేసరుకు ఉన్నది.

నిరక్షరాస్యతా నిర్మూలన సంస్థానాదాయం అంతా

ఖర్చుచేసినా సాధ్యంగాదని హైద్రాబాద్ మంత్రి అభిభాషణ

హైదరాబాదు, మార్చి 14: "సంస్థానంలో నిరక్షరాస్యత మహా ప్రబలంగా పాతుకొనిపోయి వుంది. దానిని వెంటనే రూపుమాపడం సంస్థాన ఆదాయమంతా ఖర్చుపెట్టినాకూడ సాధ్యం కాదు." అని హైదరాబాదు విద్యామంత్రి భూల్పందు గాంధీగారు నిన్న సాయంకాలం ఒక స్థానికపాఠశాల బహుమతి ప్రదానసభకు అధ్యక్షత వహించి మాట్లాడడంలో పల్లవించారు.

ఇప్పటి విద్యావిధానాన్నీ, బోధనాపద్ధతులనూ తాము చాలా నిశితంగా పరిశీలిస్తున్నామని, వాటిని మరింత ఉపయోగకరంగానూ పటిష్ఠంగానూ చేయడానికి సంకల్పించామనీ గాంధీగారు చెప్పారు.

జాతీయభాషయైనహిందీ అభివృద్ధి గాంచడం అవసరమేకాని, ప్రాంతీయ భాషలకు అందుమూలాన మోసం రారాదనీ, ప్రభుత్వ ఉద్యోగాలు నాంధించేవారికి ప్రాంతీయ భాషలలో పాండిత్యం చాలా అవసరమనీ ఆయన అన్నారు.

హైద్రాబాదు తాత్కాలిక స్పీకరు

నరసింగరావుగారి ప్రమాణ స్వీకరణ

హైదరాబాదు, మార్చి 14: సంస్థాన శాసనసభ తాత్కాలిక స్పీకరుగా మందుముల నరసింగరావుగారు ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు.

భారతి రాజ్యాంగాన్ని శిరసావహించి అక్షరాల దానికి బద్ధుడనై ఉంటూవచ్చిన నరసింగరావుగారిచేత ముఖ్యమంత్రి రామకృష్ణరావు గారు ప్రమాణంచేయించారు. ఈతంతు అతి నిరాడంబరంగా ఇవాళ మధ్యాహ్నం హుమాయిజిల్‌లో జరిగిపోయింది. ఈ ప్రమాణ స్వీకరణోత్సవానికి ప్రధాన, హోం, శాసనసభ కార్యదర్శులు ముగ్గురూ హాజరైనారు.

గ్రాహమ్ ఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, మార్చి 14: వయస్కరాజ్య సమితి కాశ్మీరు మధ్యవర్తి డాక్టర్ ఫ్రాంక్ గ్రాహమ్ కరాచినుండి విమానంలో నేడిక్కడికి వచ్చారు. ఆయన ఈ రోజున భారత ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకుంటారని తెలుస్తున్నది.

తెనాలిలో కాఫీ హోటల్ దగ్ధం

తెనాలి, మార్చి 13: ఈ పట్టణం మెయిన్ బజారులోని పెద్ద కాఫీ హోటళ్లలో ఒకటైన గోల్డ్ నీకేఫ్‌లో నిన్న రాత్రి 2 గంటలప్పుడు అగ్నిప్రమాదం సంభవించి, హోటల్‌లో సగభాగం కాలిపోయింది. ఇంతలో అగ్నిమాపక దళంవారు వచ్చి నిప్పును ఆర్పివేశారు. దాదాపు రు. 25 వేల ఆస్తి నష్టమైంది. ప్రమాదం జరగటానికి గల కారణం యింకా తెలియలేదు.

(స్వ. వి.)

చిత్తూరుజిల్లా కాంగ్రెసు సంఘ సమావేశం వాయిదా

మద్రాసులో 15, 16 తేదీలందు అసెంబ్లీ సమావేశమును, కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశము జరుగనున్నందున, చాలమంది సభ్యులు చిత్తూరువచ్చుటకు వీలులేని కారణమును, యీ నెల 18 వ తేదీన చిత్తూరులో జరుపుటకు లోగడయేర్పాటైన జిల్లాకాంగ్రెసు కార్యవర్గ సమావేశము, సర్వసభ్య సమావేశము, మార్చి 30 వ తేదీనాటికి వాయిదా వేయడమైనదని, జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు కె. వరదాచారిగారు తెలుపుతున్నారు.

అమెరికా అధ్యక్షపదవి

రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి ఎన్నికలు

కన్‌కార్డ్ (న్యూహాంప్‌షైర్) మార్చి 12: అమెరికా అధ్యక్షుపదవికి రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీచేసే అభ్యర్థి ఎన్నికలలో జనరల్ ఐసెన్‌హోవర్ సెనేటర్ రాబర్టు టాఫ్ట్‌ను ఓడించారు. ఇవి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ప్రాథమిక ఎన్నికలుమాత్రమే.

రిపబ్లికన్ పార్టీ మహాసభలో రాష్ట్రప్రతినిధులలో 14 మంది జనరల్ ఐసెన్‌హోవర్ అభ్యర్థిత్వాన్ని బలపరచవచ్చు. ఇంతవరకు 253 నియోజకవర్గాలలో ఐక్కకు 35,214 ఓట్లు, సెనేటర్ టాఫ్ట్‌కు 27,311 ఓట్లు వచ్చినవి.

మరొకవంక డెమొక్రాట్ పార్టీ అభ్యర్థి ప్రాథమిక ఎన్నికలలో సెనేటర్ కీఫావర్ ట్రూమాన్‌ను ఓడించారు. కీఫావర్‌కు 17,752 ఓట్లు ట్రూమానుకు 14,726 ఓట్లు వచ్చినవి.

ఈజిప్టు ప్రభుత్వంపై ప్రతికూలపక్ష విమర్శ

జాతీయాశయాలసాధనకు కృషి చేయమని ప్రధానికి హితవు

కైరో, మార్చి 13: సైనికశాసనం పేరుతో ఏ పేరమూ చేయని అన్యాయక ప్రజలను అరెస్టుచేసి స్వాతంత్ర్యోద్యమాన్ని ధ్వంసం చేయడానికి ప్రస్తుత ప్రభుత్వం పూనుకొన్నదనీ, ప్రజలు రాబోయే విపత్తును గ్రహించి జాగరూకతతో వ్యవహరించాలనీ, ప్రతికూల పక్షమైన వఫద్ పార్టీ ఈవేళ హెచ్చరిక చేసింది.

"దేశంలో సహాయ నిరాకరణోద్యమం ప్రారంభంకాగానే బ్రిటిష్‌వారికి మతిపోయినట్లయింది. బ్రిటిషు సైనికులు ప్రజలమీద అత్యాచారాలకు దిగారు. ఇప్పుడు లీయా అల్లరులలో విన్‌స్టర్ ఆంధోనీ హత్యి కారణానికి హేతుభూతమైంది. బ్రిటిషువారెగాని ఈజిప్షన్ ప్రజలు కాదు" అని వఫద్ పార్టీ ఆరోపణచేసింది.

పార్లమెంటులో ఆవినీతిలంచగొండితనమూ పెచ్చుపెరిగి పోయాయనీ, వాటిని నిర్మూలించటమే తనకర్తవ్యం అనీ నూతనప్రధాని హిలాలీ పాషా చేసిన ఒక ప్రకటనను విమర్శిస్తూ, ఇట్టి ప్రకటనలు నూరాన్నూ ఈజిప్టుల ఐక్యతను సాధించడానికి బదులు ఈజిప్టు కూడా స్వాతంత్ర్యానికి అనర్హమైనదని ఋజువుచేయడానికి మాత్రమే ఉపకరిస్తాయని, ప్రతికూలపక్షం గర్హించింది.

స్వదేశంలో ఆవినీతిని నిర్మూలించే ప్రయత్నం ప్రస్తుతానికి విరమించి, ముందు జాతీయాశయాల సాధనకు కృషిచేయవలసిందని ప్రధానికి విజ్ఞప్తి చేయడానికి ఫార్ అవాల్ విశ్వవిద్యాలయ విద్యార్థులు ఈ వేళ నిశ్చయించారు.

ఆంగ్లో అమెరికను సామ్రాజ్యవాదులతో పొత్తు పనికిరాదని మరొకతీర్మానంలో హెచ్చరిక చేశారు.

బీహార్ అసెంబ్లీ కాంగ్రెస్ పక్షం

నాయకుని ఎన్నిక: నెహ్రూ వివరణ

పాట్నా, మార్చి 13: బీహారు కాంగ్రెసు శాసనసభ పక్షం నాయకుని ఎన్నిక విషయంలో కాంగ్రెసు హైకమాండు ఎట్టి జోక్యమూ చేసుకోలేదని కాంగ్రెసు అధ్యక్షులు పండిత జవహర్‌లాల్ నెహ్రూ బీహార్ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లక్ష్మీనారాయణ్ సుధాంశుకు మరో ఉత్తరం వ్రాసాడు. ఈ ఉత్తరం పాఠాలు ముఖ్యమంత్రి శ్రీకృష్ణ సిన్హాకు ఆర్థికమంత్రి అనుగ్రహ నారాయణ్ సిన్హాకునూడా పంపబడినాయి.

ఇండియా—రష్యాల మైత్రి

బొంబాయి, మార్చి 13: ఇండియా రష్యాలమధ్య సహవాసం అతి దృఢమైనదని, దాన్ని భేదించగలది ఏదీ లేదని ఇండో సోవియట్ సాంస్కృతికోత్సవాలకు రష్యాను చేరిన ప్రతినిధివర్గాల నాయకుడు నికొలాయ్ టికోనోవ్ అన్నారు.

డా॥ ఖాన్ సాహెబ్

నెలకు రెండుసార్లు రావల్‌పిండి వెళ్ళడానికి అనుమతి

కరాచి, మార్చి 14: పరిమార్చు రాష్ట్ర ప్రభుత్వమువారు నేను మామగారుండే ఈ క్

జామ్-బక్
Zam-Buk
చర్మవ్యాధులను
మాడపట్టు వ్యాధులను

జామ్-బక్ చర్మాన్ని నిర్మలంగా, ఆరోగ్యవంతంగా చేస్తుంది.

ఎంత త్వరగా ఉపశమింపజేసి, నివారిస్తుందో చూడండి

జామ్-బక్ మూలికలతో తయారైన మలాము. దీనిలో ఉన్న పైనరస్థాయి మైన, అంటిసెప్టిక్ అతిశక్తులు గల అమూల్యమైన తైలాల వ్యాధిఉన్న చర్మభాగం అడుగు భాగంలోనికి ఇంకుతాయి. మంటను, పుండును జామ్-బక్ మాన్పుతుంది. వ్యాధికి కారణమైన, క్రమాదకరమైన సూక్ష్మక్రిములను జామ్-బక్ సంహరిస్తుంది. జామ్-బక్ వాపును మాన్పి, వ్యాధివ్యాప్తికి కారణమైన రక్తవిషాన్ని నివారిస్తుంది. జామ్-బక్ చర్మాన్ని పరిశుభ్రపరిచి, వ్యాధిని నివారిస్తుంది. తనుక దర్శం తిరిగి కమ్యంగా, మృదువుగా, ఆరోగ్యవంతంగా ఏర్పడుతుంది. చర్మవ్యాధులు, గాయాలు, పుండ్లు, కత్తినాట్లు, వడాలు, కాలినపుండ్లు, బొబ్బలు, క్రిములకాట్లు, ఎగ్జిమా, మూలశంక, కాలి ఒడుపుడు పుండ్లకు ప్రచండంఅంతటా జామ్-బక్‌ను వాడుతున్నారు.

అంతుతంబంధమైన కొవ్వు చేరలేదని హామీ కలదు.

జామ్-బక్-చర్మవ్యాధులకు జగద్విఖ్యాతమైన ఉత్తమ మలామా

ట్రావెన్కూర్ రబ్బర్ వర్క్స్
తిరువేంద్రం.
మా హోలోసులు నాణ్యతకు, సర్వీసుకు పేరొందినవి.
అన్ని పనులకు, సక్షనుకు, డెలివరీకి, ఆయిల్, పెట్రోల్ గాలి పరికరాలకు దొరకును.
ఇంకను ఇన్‌టర్నల్స్, పీటింగ్, గారీ టైర్లు, సైకిల్ టైర్లు, ట్యూబులు, టెంట్ హోలోసులు, వాషర్లు, రింగులు, కూపన్లు, ఆటబొమ్మలు మొదలైనవి తయారుచేయుదుము.
వివరములకు అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లు:
కనరిచ్ అండ్ కో.,
38, మౌంట్ రోడ్డు, మద్రాసు ర.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
పొదుపుఖాతాలలోను బ్యాంకు బ్రాంచీలలోను ఇవ్వడు సేవింగ్ డిపాజిట్లు మూడు నుండి ఆరునెలలవరకు రు 5,000/-లు అంతకు పై మొత్తములు దిగువ పడ్డీ రేట్లకు తీసుకొనబడును.

3 & 4 నెలలకు	సం. 1-కి 2½%
5 నెలలకు	„ 2¾%
6 నెలలకు	„ 3%

(అట్టి డిపాజిట్లు 1952 సెప్టెంబరు 30-వ తేదీ తరువాత నిలవయుండనీయబడవు.)
(బోర్డు వారి అనుమతిని)
ఎస్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

రేడియో

మార్చి 16 ఆదివారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరకి 7-30 మద్రాసు (ఎ) వరకి 8 ఆంగ్లమున వా॥.

మం॥ 1 మద్రాసు వరకి 1-30 మద్రాసు (ఎ) వరకి 1 40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 బొమ్మరిలు పిలువుపాట అభిమన్యుడు (నాటిక) మొద్దబ్బాయి చదువు తపాలంచిచిలుకపలుకులు సెలవు (పాట).

సా॥ 5-30 కె. కనకారావు సితార్ 5-50 ఎస్. ఎస్. రాజరత్నం 6-10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (బి) 6-30 గ్రామముల కార్యక్రమం తోన్ కథ బుర్రకథ జి. ప్రేమయ్య బృందం 7 తెలుగున వా॥ 7-15 గ్రామముల కార్యక్రమం తోన్ కథ (రెండవ భాగం) 7-30 కె. కనకారావు సితార్ 7-45 రామకలాపం (ప్రసంగం) 8 రాగం వసంతగుప్త (గాత్రం) 9 ఆంగ్లమున వా॥ శ్రోతలు కోరిన పాటలు (బి).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7.15 తమిళమున వా॥ 7-30 ఉదయగానము (బి) 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 ఎస్. రామనాథన్ (గాత్రం) 1.30 గీతమంజరి (బి) 1-40 హిందీలో వా॥ 1-50 ఫిల్మ్ సంగీతం (బి) 2 తమిళమున వా॥ 2.10 గానమంజరి (బి) 2-30 గీతకాగుచ్చం 3 పిల్లల (గాత్రం) 4 దుక్కిటి కళ్యాణం (మళయాళం) 4-15 కర్ణాట్యధామ. నాటిక (కన్నడం) 4-30 పాశ్చాత్య సంగీతము (బి).

సా॥ 5-30 చిదంబరం ఎస్. కృష్ణమూర్తి నెట్టియార్ 6 ఆంగ్లమున వా॥ 6-10 సాంఘిక ప్రకటనలు వాతావరణము (ఆంగ్లం) 6-15 జయలక్ష్మి జగన్నాథన్ 6-45 టి. ఎస్. వాసుదేవన్ 7-15 తమిళమున వా॥ 7-30 గీతమంజరి (బి) 7-45 మద్రాస్ (బి) వరకి 9 ఆంగ్లమున వా॥ 9-15 శ్రీరంగం ఆర్. కణ్ణన్ (గాత్రం) 9-45 పాశ్చాత్య సంగీతం (బి).

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి) 7-30 పిల్లల కార్యక్రమము (తమిళం) 8 మద్రాసు (ఎ) వరకి.

మ॥ 1 మద్రాసు (ఎ) వరకి 1-30 ఆంగ్లమున వా॥ 1-40 పిల్లల సంగీతము (బి) 1-50 తెలుగున వా॥ 2 వేణువు నిలయ విద్వాంసుడు 2-15 ఆటవిడుపు రారెదిన్నిపిలవార (పాట) ఉత్తరాలసంచి మొద్దబ్బాయి సంగీతం మెలికి మాట పోటీ. అంతా యింతే (కథ) మీదు కోడల పిల్లల (బి) పోరామా (పాట) 3 మద్రాసు (ఎ) వరకి 4 కదంబము (బి) 4-30 మద్రాసు (ఎ) వరకి 6-15 పాయం సంగీతము (బి) 6-30 గ్రామముల కార్యక్రమం తోన్ (బుర్రకథ) జి. ప్రేమయ్య బృందం 7 తెలుగున వా॥ 7-15 గ్రామముల కార్యక్రమం తోన్ కథ రెండవ భాగం 7-30 మద్రాసు (ఎ) వరకి 7-45 ఎ. ఆర్. సుందరం (గాత్రం) 8-30 తిరువెల్లూర్ సుబ్రహ్మణ్యం వయొలిన్ 9 మద్రాసు (ఎ) వరకి 9-45 శ్రోతలు కోరిన పాటలు (బి).

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఎస్. ఎస్. ఎస్. శాస్త్రి. పి. పద్మస్వామి వయొలిన్ యుగళం 7-45 ప్రేమాంజలి (బి) 8 ఆంగ్లమున వా॥ 8-15 కదంబము (బి) 8-30 శంకర్ లాల్ (గాత్రం) 8-45 గీతి. భజన్: ఎస్. ఎస్. మంగళ 9 ఉర్దూలో వా॥ 9-15 బాలవినోదం 9-45 ప్రీ సంసార్.

మ॥ 12-30 చిత్రసంగీతం 12.50 మహారాష్ట్రమున వా॥ 1 ఆహ్వాన్ పిల్లల కార్యక్రమము 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (బి) 1-50 తెలుగున వా॥.

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 సాంఘిక ప్రకటనలు 6-20 ఎస్. ఎస్. మంగళ: (గాత్రం) 6-35 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 6-45 గ్రామసీమ మందు వేసంగి (రూపకం) రచన 'కోనల్' 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 రాజకవుడు కృష్ణదేవరాయలు (ప్రసంగం) 8-30 అహ్మద్ సేన్ (గాత్రం) 9 హిందీలో వా॥ 9-15 ఆంగ్లమున వా॥ 9-30 శాస్త్రీయ సంగీతము.

నైరుతి ఆఫ్రికాలో మలాన్ ప్రభుత్వ విధానం

సమితికి గోల్డ్‌కోస్టు నాయకుల విజ్ఞప్తి

లండన్, మార్చి 12: నైరుతి ఆఫ్రికాతో దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపట్ల తమ భయసందేహాలను వెలడీనున్నా గోల్డుకోస్టు (పశ్చిమ ఆఫ్రికాలో బ్రిటిషు వలసరాజ్యం) ప్రధాని డా. క్వామే న్క్రూమా, పీపుల్స్ పార్టీకి చెందిన ఆయన, సహచరులు నీడుగుయా ఐక్యరాజ్య సమితికి ఒక విజ్ఞప్తి చేశారని రెవరెండ్ మైకేల్ స్కాట్ ఇక్కడ వెల్లడించారు. రెవరెండ్ స్కాట్ ఐక్యరాజ్యసమితిలో నైరుతి ఆఫ్రికా ఆదిమవాసుల ప్రతినిధిగా వ్యవహరించారు. ఈ విజ్ఞప్తి ప్రతి ఒకటి ఈయనకు కూడా పంపబడ్డది.

ఆ విజ్ఞప్తిలో పీపుల్స్ పార్టి ఈ విధంగా వివరించింది:

"నైరుతి ఆఫ్రికా భవిష్యత్తును గురించి సమితి చేసిన అయిదు తీర్మానాలనూ, సమితి నియమాలనూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం ధిక్కరించినందుకు గోల్డుకోస్టు పీపుల్స్ పార్టి చాలా ఆందోళన చెందుతున్నది."

జాతి సమానత్వం, సామరస్యాల కోసం రెవరెండ్ స్కాట్ చేస్తున్న కృషికి ఆఫ్రికన్ ప్రజలంతా సంతోషిస్తున్నారనీ, ఆయన కృషిని వారంతా సమర్థిస్తున్నారనీ పీపుల్స్ పార్టి కార్యదర్శి రెవరెండ్ స్కాట్‌కు ఒక సందేశం పంపారు.

(మూలాలు: ప్రభుత్వపు జాత్యహంకార విధానం ఆఫ్రికా అంతటా వ్యాపించే ప్రమాదం ఉన్నదని బ్రిటిషు లేబర్ ప్రభుత్వంలో వలస మంత్రిగా ఉన్న గ్రిఫిత్స్ ఇటీవల ఆరోపించటం జరిగింది.)

పశ్చిమయూరప్‌నుంచి దిగుమతుల తగ్గింపు

బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయం

లండన్, మార్చి 11: పశ్చిమ ఐరోపా దేశాలనుంచి నూలు, జనుము, బట్టలు, కలప, ఇంకా యితర భోగవస్తువుల దిగుమతులను నిషేధిస్తూ బ్రిటిషు వాణిజ్య వ్యవస్థవారు నేడొక ప్రకటన చేసారు. తిరిగి వారు అనుమతిని ప్రసాదించేదాకా, యీ వస్తువులను ఎవరు తెప్పించకూడదు.

దిగుమతి పత్రకలలో 100 మిలియన్ల కోతను సాధించవలసి వున్నదని బడ్జెట్ వెల్లడిచేసిన అనంతరం వాణిజ్య వ్యవస్థ తీసుకొన్న చర్య యిది. వీరు ఈవస్తువుల దిగుమతికి గాను లైసెన్సింగు పద్ధతిని ఒకదాన్ని యెప్పుడో తయారు చేస్తారు. అందాకా ఈ నిషేధం అమలులో వుంటుంది. ఈ దిగుమతి పద్ధతి ఓపెన్ లైసెన్సు పద్ధతిగా కాక, కోటా పద్ధతిని అనుసరించి వుంటుందని యీ వ్యవస్థ తాలూకు ఉద్యోగులు అంటున్నారు.

ఈ నిషేధం స్టెర్లింగు ప్రాంతం దేశాలకు మాత్రం పట్టదు. ఐరోపా ఆర్థిక సహకార వ్యవస్థ తాలూకు 10 దేశాల పట్లనూన్నూ, స్పెయిన్, ఈజిప్టు, సిరియా, ఫిన్‌లాండు, బ్రెజిల్, పెరు, ఇండోనీషియా, పొరుగ్వే, ఉరుగ్వే, ఎథియోపియాలపట్లనూ, అనువర్తిస్తుంది. ఈ విధంగానే బ్రిటన్ డాలర్ ప్రాంతంనుంచి దిగుమతులను గూడా నిబద్ధం చేసింది.

పత్రికా రచయితల విధుల నిర్వచనం

రష్యా ప్రతిపాదనకు సమితి ఉపసంఘ నిరాకరణ

సమితి కేంద్ర కార్యాలయం (న్యూయార్క్), మార్చి 11: పత్రికల నియమావళిలో పత్రికా రచయితల విధులను కూడా పొందుపరచాలంటూ సోవియెట్ ప్రతినిధి చేసిన ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితి వార్తా స్వాతంత్ర్య ఉపసంఘం గతరాత్రి నిరాకరించినది.

"యుద్ధప్రచారం నిరోధించడము, ఫాసిజమ్‌ను ప్రతిఘటించడము ప్రపంచదేశాలు, ప్రజలమధ్య స్నేహసంబంధాలు పెంపొందించడము పత్రికా రచయితల విధి" అంటూ ఒక నిబంధన ఆ నియమావళిలో చేర్చాలని సోవియెట్ ప్రతినిధి వసిలీ ఎమ్. జోనోవ్ ప్రతిపాదించారు. ఆయన ప్రతిపాదనకు ప్రతికూలంగా బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, లెబనాన్, ఈజిప్టు, చిలీ, జాతీయ వాదచైనా, ఫిలిప్పీన్సు ఓటుచేసినవి. రష్యా ఒక్కటిమాత్రమే అనుకూలంగా ఓటుచేసినది. ఇండియా, యుగోస్లావియా తటస్థం వహించినవి.

ఉత్తర కొరియాపై క్రిమిబాంబుల ప్రయోగం

న్యూయార్క్, మార్చి 12: ఉత్తర కొరియాలో ప్లేగువంటి వ్యాధులు వారిపించడానికి గల వాస్తవమైన కారణాలు తెలుసుకుని, కమ్యూనిస్టు ఆరోపణలలో నిజానిజాలు నిర్ణయించడానికి పరిశోధన కొనసాగించమని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘాన్ని అభ్యర్థిస్తూ అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఏచిసన్ ఈరోజున ఒక తంతి వార్త పంపారు.

అమెరికన్ యుద్ధ విమానాలు పడవేస్తున్న క్రిమిబాంబుల వల్లనే ఉత్తర కొరియాలో ఆ వ్యాధులు వ్యాపించిన పని కమ్యూనిస్టులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలను ఏచిసన్ ఖండించారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితి

మదరాసు, మార్చి 12: 1952 ఫిబ్రవరి 16-వ తేదీతో అంతమయ్యే మాసాంతంలోని ఆహారపరిస్థితిని గురించి ప్రభుత్వం ఈ క్రింది ప్రకటనచేసింది.

ఈ మాసాంతంలో బళ్లారి, (కొన్ని భాగాలు) తిరుచిరపల్లి, తిరునల్వేలి, మలబారుజిల్లాల్లో ఓమోదిరిగా వర్షాలు పడ్డవి. ఇక రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలో వర్షాలు బొత్తిగా పడలేదు. కర్నూలు, కడప, అనంతపురం, బళ్లారి, నెల్లూరు, చెంగల్పట్టు చిత్తూరు ఉత్తర ఆర్కాట్, దక్షిణఆర్కాట్, సేలం, కోయంబత్తూరు, తిరుచిరపల్లి, రామనాథపురం, మధురా, తిరునల్వేలి, దక్షిణ కన్నడా, గుంటూరు (కొన్ని భాగాలు) మలబారు జిల్లాలో నీటిసరఫరా సరిపడలేదు.

విశాఖపట్నం, శ్రీకాకుళం, రాజమండ్రి, గోదావరి, కృష్ణా, మలబారు, దక్షిణ కన్నడా జిల్లాలలో ఎదిగిన పైరులు బాగాఉన్నవి. మిగిలిన జిల్లాలలో అంతి బాగాలేవు. అనంతపురం, చెంగల్పట్టుజిల్లాలలోకొన్ని భాగాల్లో ధాన్యపుపంట తప్పలైపోయింది. కర్నూలు, కడపజిల్లాలలో ఎక్కువ భాగాల్లోనూ, ఉత్తర ఆర్కాటు, దక్షిణ ఆర్కాట్, సేలం, కోయంబత్తూరు, మధురా, తిరుచిరపల్లి, తంజావూరు, తిరునల్వేలి జిల్లాలలో కొన్ని ప్రాంతాలలోను సకాలంలో పుష్కలంగా వర్షాలుపడని కారణాన్ని వర్షపు నీటికింద పండేపంటలు సుమారుగా ఉన్నవి.

పశ్చిమగోదావరి, గుంటూరు దక్షిణ ఆర్కాటు, మధురా, మలబారు, దక్షిణ కన్నడ జిల్లాలలో కుప్పనూర్పిళ్లు జోరుగా జరుగుతున్నవి. రాలుబడి బాగాఉంది.

కర్నూలు, బళ్లారి, చెంగల్పట్టు, సేలం కోయంబత్తూరు, మధురా, నెల్లూరు, అనంతపురం జిల్లాలలో అక్కడక్కడ కుప్పనూర్పిళ్లు జరుగుతున్నవి.

నెల్లూరు, అనంతపురం జిల్లాలో మినహా మిగిలినజిల్లాలో రాలుబడి బాగా వుంది. కర్నూలు, దక్షిణ ఆర్కాటు, సేలం, కోయంబత్తూరు, రామనాథపురం, తిరునల్వేలి జిల్లాల్లో కొన్ని ప్రాంతాలలో మాత్రం గందెలపంట కోతలు ఆరంభమైనవి. రాలుబడిబాగా వుంది. విశాఖపట్నం జిల్లా చాలా ప్రాంతాల్లో జొన్న కోతలు జరుగుతున్నవి. రాలుబడి బాగావుంది. పశ్చిమగోదావరి, కర్నూలు, బళ్లారి, అనంతపురం, ఉత్తర ఆర్కాడు, కోయంబత్తూరు జిల్లాలలో అక్కడక్కడ కోతలు ఆరంభమైనవి. అనంతపురం, ఉత్తర ఆర్కాటు, చిత్తూరు జిల్లాలలో కొన్ని భాగాలలో మాత్రం రాగులపంట ఆరంభమయింది. చిత్తూరు జిల్లాలో రాలుబడి బాగా లేదు. అనంతపురం, కడప, ఉత్తరఆర్కాటుజిల్లాలలో రాలుబడి బాగా లేదు. దక్షిణ ఆర్కాటు సేలం, కోయంబత్తూరు జిల్లాలలో బాగా వుంది.

ఈమాసారంభంలో ఒరిస్సా, మధ్యప్రదేశ రాష్ట్రాలనుంచి మనరాష్ట్రంలోనికి 1,466 టన్నుల బియ్యం 6,465 టన్నుల మైలో దిగుమతి చేయబడింది. 1,500టన్నులగోధుమదిగుమతిజరిగింది.

1952 జనవరి 26 వ తేదీ నాటికి రాష్ట్రంలో బియ్యం నిల్వ 2,59,558 టన్నులు. ఫిబ్రవరి 9 వ తేదీ నాటికి నిల్వ 3,05,361 టన్నులకు పెరిగింది. జనవరి 26 వ తేదీనాటికి మైలో నిల్వ 18,082 టన్నులు. ఫిబ్రవరి 9 నాటికి ఈనిల్వ 15,512 టన్నులకు తగ్గింది. ఫిబ్రవరి 9 వ తేదీనాటికి రాష్ట్రంలో గోధుమ నిల్వ, 13,714 టన్నులు. మైదా 315 టన్నులు.

ఎన్నికలలో ఉద్యోగుల సేవాప్రశంస

మదరాసు, మార్చి 10: 1951 ఆగస్టు 20 వ తేదీన రాష్ట్ర శాసనసభలో ప్రారంభోపన్యాసం చేస్తూ, గవర్నరు శాసన సభ్యులకు, వారి ద్వారా ప్రజలకు రాష్ట్రంలో ఎన్నికలు స్వేచ్ఛగానూ, నిర్దుష్టంగానూ జరుపడానికి ప్రభుత్వం సాయశక్తులాపాటు పడటానికై నిశ్చయించుకున్నదని, అందుకు ప్రజల సహకారం కావలసిందని తెలియజేశారు. రాష్ట్ర శాసనసభకు, కేంద్ర ప్రజాసభకు వయోజన ఓటింగు హక్కు విధానానికనుగుణంగా ఎన్నికలు అంతి పెద్ద పెట్టున జరగటం ఇదే మొదటిసారి. అయినప్పటికీ నిరాటంకంగానూ, అనుకొన్న కాలానికి కొద్ది మార్పుకూడా లేకుండానూ ఎన్నికలు ముగింపబడినవి. ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించడానికి నియోగింపబడిన సిబ్బంది తాము శాసనసభలో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేర్చిన సంగతికి సర్వత్ర గుర్తింపు చూపబడటం గవర్నరుకు ముదావహం. ఎన్నికలు శాంతియుతంగానూ, క్రమబద్ధంగానూ జరిగిపోయినవి. మొత్తం రాష్ట్రంలో పోలింగు స్టేషన్లు 17, 200 కు ఎక్కువగా ఉన్నవి. వీటిలో మూడుచోట్లే స్వల్ప సంఘటనలు జరిగినవి. అనేక లక్షల నుండి ఓటర్లు, స్త్రీలు క్రమపద్ధతిని ఓటు చేసి మనస్ఫూర్తిగా సహకరించటం బట్టే ఎన్నికలు జయప్రదంగా జరిగినవి.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్లు ఇతర పోలీసు ఉద్యోగులు రాష్ట్రమంతటా శాంతి భద్రతల నిమిత్తంచేసిన ఏర్పాట్లు కలెక్టర్లు, మద్రాసు కార్పొరేషన్ కమిషనర్, రిటర్నింగు ఆఫీసర్లు, పోలింగు ఆఫీసర్లు, ఇతర పోలింగు ఉద్యోగులు వగైరా పోలింగు పందర్భాలలో చేసిన ఏర్పాట్లు సమర్థతతో జరుపబడినవని ప్రభుత్వం గుర్తించి, అభినందిస్తున్నది.

మద్రాసు నగరంలో ప్రధాన ఎన్నికల ఉద్యోగికి (ప్రభుత్వ (ఎన్నికల) డిప్యూటీ సెక్రటరీ, ఇద్దరు అసిస్టెంటు సెక్రటరీలు, ఉత్సాహంతో కష్టించి పనిచేసిన ఉద్యోగ సిబ్బంది తోడ్పడారు, పోలీసు ఉద్యోగులు, ప్రీసైడింగు ఆఫీసర్లు, పోలింగు సిబ్బంది తమ బాధ్యతలను ఎంతో గౌరవంతోనూ, సంతృప్తి విప్పుకుపాటింతోనూ నిర్వర్తించారు. ఈ ఉద్యోగస్థులు, వీరి సిబ్బంది రాష్ట్రమంతటి ప్రతిరోజూ చాలా గంటలు కష్టించి పనిచేశారు. పగలనక, రాత్రినక, అనేకవారాలు, సమర్థతతోనే కాక, చిత్తశుద్ధితోకూడా పనిచేసి, తమకు, దేశానికి కూడా కీర్తిని గడించారు. వీరిని గురించిన ఈప్రశంస అతిశయోక్తికాదు.

తమిళనాడు సోషలిస్టు పార్టీ పునర్నిర్మాణం

మదరాసు, మార్చి 11: తమిళనాడు సోషలిస్టుపార్టీ పునర్నిర్మాణ కమిటీ యీ దినం యిక్కడ సమావేశమైంది. 7 గురు సభ్యులలో శ్రీ యం. యం. సుబ్రహ్మణ్యం శ్రీ యస్. సి. సి. అందోనీపిళ్లై శ్రీ పి. యస్. చిన్నదొరై, శ్రీ కె. జగదీశన్ శ్రీ యం. సురేంద్రన్ శ్రీ వి. ఆర్. రాధాకృష్ణన్ గార్లు హాజరైనారు.

కమిటీవారు తమిళనాడులో పార్టీ పునర్నిర్మాణానికి సంబంధించిన విషయాలను చర్చించారు. శ్రీయుతులు యం. యం. సుబ్రహ్మణ్యం రాధాకృష్ణన్, సురేంద్రన్ గార్లు జిల్లాల్లో యీ మాసాంతంలో పర్యటించి పార్టీస్థితి గూర్చి నివేదిక తయారు చేయాలని తీర్మానించబడింది. ఆ నివేదిక ఏప్రిల్ మొదటివారంలో కమిటీకి అందచేయబడుతుంది. పార్టీయొక్క తమిళ వార పత్రికను త్వరలో తిరిగి ప్రచురించుటకుకూడా కమిటీ నిశ్చయించినది.

పల్లెలకు విద్యుచ్ఛక్తి

మదరాసు, మార్చి 13: పశ్చిమగోదావరిజిల్లా, భీమడోలు గ్రామంలో 17 వ్యవసాయ పంపుసెట్లకు, ఒక సిరామిక్ ఫాక్టరీకి విద్యుచ్ఛక్తిని సప్లయి చేసే స్కీమును ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందుకుగాను రూ. 44,500 లు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది.

బళ్లారిజిల్లా ఆలూరు ఫిర్కాలోని మొలగవల్లి గ్రామంలో వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు, ఇళ్లలో, వీధులలో దీపాలకు విద్యుచ్ఛక్తిని సప్లయిచేయడాని కొక స్కీము మంజూరుచేయబడింది. ఇందుకుగాను మొదటిసంవత్సరంలో రూ. 1,63,600 లు ఖర్చు అవుతుందని, అయిదేళ్ల అఖరుకు రూ. 2,19,700 లు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. తీర్థగ్రామాభివృద్ధిని ఈగ్రామంలో అమలు జరపడానికి నిశ్చయింపబడింది.

పార్వతీపురానికి విద్యుచ్ఛక్తి

శ్రీకాకుళం జిల్లా పార్వతీపురంలోని డీజెల్ విద్యుత్ కేంద్రం ఫిబ్రవరి 14-వ తేదీన మూసివేయబడింది. ఇంకాఎక్కువగా విద్యుచ్ఛక్తినిసరఫరా సప్లయిచేసేందుకుగాను, ఈ విద్యుత్ కేంద్రం విశాఖపట్నం విద్యుత్ కేంద్రానికి కలపబడింది.

పార్వతీపురం లోనూ, చుట్టుప్రక్కల ప్రాంతాల్లోనూ, విద్యుచ్ఛక్తి సప్లయిని అభివృద్ధిపరచటానికి, పార్వతీపురానికి 8 మైళ్ళ దూరాన ఉన్న సీతానగరానికి విద్యుచ్ఛక్తి సప్లయిచేయడానికి ప్రభుత్వం ఒక స్కీమును 1952 జనవరిలో మంజూరు చేసింది. అంచనాఖర్చు రూ 3½ లక్షలు. పనిపూర్తి, సప్లయి ఆరంభమైంది.

దక్షిణాది రైల్వే పనివారల సంఘాల సంఘటన

మదరాసు, మార్చి 11: యం.యన్.యం. రైల్వే, దక్షిణ భారత రైల్వే, మైసూర్ రైల్వేపనివారల సంఘాలను ఏకంచేసి ఒకయూనియన్ క్రింద ఏర్పాటు చేయాలని పై మూడు రైల్వే సంఘాల ప్రతినిధులు నిశ్చయించారు. శ్రీ పెరియస్వామి అధ్యక్షతక్రింద జరిగిన సమావేశంలో ఏప్రియల్ 15 వ మరల సమావేశమై ఐక్యయూనియన్‌కునిబంధనావళి తయారుచేయుటకు అరుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

శివాజీ వ్యాయామమండలి

మదరాసు, మార్చి 11: శివాజీ వ్యాయామమండలి సర్వసభ్యులు ఈ నెల 9 తేదీన సమావేశమై ఈ క్రింది వారిని కార్యనిర్వాహకులుగ ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ కె. సంజీవికామత్ గౌరవకార్యదర్శి: శ్రీ డి. ఎస్. పార్థసారథి, గౌరవకోశాధిపతి: శ్రీ కె. ఆర్. కృష్ణమూర్తి, గౌరవఫిజికల్ డైరెక్టరు: టి. కె. గోవిందరాజన్ మరో 9 మందిని కమిటీ సభ్యులుగ ఎన్నుకున్నారు.

చిత్రప్రదర్శనం

ఈ మాసాంతంలో, ప్రభుత్వచిత్రవస్తు ప్రదర్శనాలయం మద్రాసు అధ్వర్యం క్రింద కొన్నిచిత్రాలు ప్రదర్శింపబడుతై. వివిధదేశాల బాలబాలికలు చిత్రించిన చిత్రాలివి. ఇటీవల న్యూఢిల్లీలో జరుపబడిన బాలచిత్రప్రదర్శనానికి గాను ఈ చిత్రాలు ఢిల్లీలోని 'శంకర్స్ వీక్లీ' సంపాదకునిచే పేకరింపబడినవి.

పంచాయితీ గ్రామాల్లోని ప్రయివేటు మార్కెట్లు

ప్రభుత్వచట్టం చెల్లదని హైకోర్టు దావా

మదరాసు, మార్చి 13: గ్రామ పంచాయితీల చట్టం సెక్షను 81 క్రింద పంచాయితీలలో ఎక్కడనూ ప్రైవేటు మార్కెట్లు యుండరాదని యున్న పరిమితి అనుపరించి అట్టి మార్కెట్లను 1-4-52 నుండి మూసివేయరాదని ప్రభుత్వం 31-1-52 వ తేదీన ఒక ఉత్తరవు పంపివేసింది. పై ఉత్తరవు గ్రామ పంచాయితీలచట్టం సెక్షను 81 రాజ్యాంగ చట్టంలో నిర్వచింపబడిన వ్యక్తిగత ఆస్తి, వ్యాపార హక్కులకు భంగకరమైయున్నదని, అట్టి తన హక్కులకు రక్షణ మొసగాలని పెరూరుజిల్లా కోవ్వూరు పంచాయతీ బోర్డు ప్రాంతంలో యున్న ప్రైవేటు మార్కెటు యజమానులు హైకోర్టులో దావా వేశారు.

పిటిషనరుకు తరపున వాదించినది న్యాయవాది శ్రీ వి. రామిరెడ్డిగారు. ఆడ్వకేటు జనరల్ వారు ప్రభుత్వపక్షాన వాదించారు.

వయోజన విద్యాబోధ

మదరాసు, మార్చి 13: 1952 ఫిబ్రవరి 25 నుంచి 29 దాకా దక్షిణ ఆర్కాటు జిల్లాలోని చిదంబరంలో వయోజన విద్యాబోధనా విధానాలను గురించి తమిళనాడు, పశ్చిమగోస్తా వయోజన విద్యాధికారి ఐదు రోజులు శిక్షణను జరిపారు. అన్నామలై విశ్వవిద్యాలయానికి చెందిన 55 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

హెచ్. యం. యస్. "కెన్యా"

మదరాసు, మార్చి 13: ఈస్టు ఇండియా నౌకా సర్వతంత్రాని వైస్‌అడ్మిరల్ సర్ జోస్లిఎలిజర్ గారు వారి ఫ్లాగ్‌షిప్ హెచ్. యం. యస్. "కెన్యా" తో రేపు మదరాసు రేవుకు వచ్చి 17 వ తేదీవరకు ఉంటారు. ఆ నావ కేప్టెను, నావికులను సన్మానించటానికి మదరాసులో పౌరసన్మానము, విందులు, క్రీడావినోదాలు మొదలగు కార్యక్రమం ఏర్పాటుఅయియున్నది. ఈ నావ మార్చి 17 వ తేదీ ఉదయం మదరాసు వదిలిపోతుంది.

దక్షిణ ఆర్కాటులో ఆర్టీజియన్ బావులు

1952 ఫిబ్రవరి మాసంలో పరిశ్రమ, వాణిజ్యశాఖ దక్షిణ ఆర్కాటు జిల్లాలో ఆరంగుళాల ఆర్టీజియన్ బావులను మరొక రెంటిని నిర్మించింది. వీటిలో కలుపుకొని, ఇప్పటికి నిర్మితమైన బావుల సంఖ్య మొత్తం 58. ఈ జిల్లాలో మొత్తం 101 బావులను నిర్మించాలని స్కీము. ఫిబ్రవరిలో నిర్మితమైన రెండుబావుల వివరాలు:—

వృద్ధాచలం తాలూకా కీరమంగళం గ్రామంలో నిర్మితమైన బావికి 380 అడుగుల్లో నీరు పడింది. అదేతాలూకాలో కవనూరు గ్రామంలో నిర్మితమైన బావికి 379 అడుగుల్లో నీరు పడింది. ఈరెండు బావులు ఒక్కొక్కటి గంటకు 18,000 గాలనులనీరు సప్లయి చేయుచున్నది.

అమెరికాలో విదేశీయుల రెజిస్ట్రేషన్

సుప్రీముకోర్టు తీర్పు

వాషింగ్టన్, మార్చి 11: ఎప్పుడైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యులుగా ఉన్న విదేశీయులను దేశం నుండి బయటికి పంపివేయవచ్చునని అమెరికా సుప్రీంకోర్టు నిన్న తీర్పు చెప్పినది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో అరుగురు పై విధంగా నిర్ణయించారు. ఇరువురు మాత్రమే ఆ నిర్ణయంతో ఏకీభవించలేదు.

"అమెరికాలో ప్రవేశించిన సమయంలో కాని, అంతకుముందు ఎప్పుడైనా కాని కమ్యూనిస్టుపార్టీ వంటి పక్షాలలో సభ్యులుగా ఉన్న విదేశీయులను దేశం నుండి బయటకు పంపివేయవచ్చు" నని 1940 వి దేశీయుల రెజిస్ట్రేషన్ చట్టంలో ఉన్నది. గతించిన సంఘటనలకు సంబంధించి కారణంచేతి ఆ నిబంధన చెల్లదంటూ ముగ్గురు విదేశీయులు పెట్టుకున్న దరఖాస్తు పై సుప్రీంకోర్టు పై విధంగా తీర్పు చెప్పినది.

కొలంబో ప్రణాళికలో పాల్గొనడానికి బర్మా నిర్ణయం

రంగూన్ మార్చి 12: కరాచీలో ఈ 12 జరుగనున్న కొలంబో ప్రణాళిక సలహామండలి సమావేశంలో బర్మా ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొంటారని గతరాత్రి ఇ

ఓం

శ్రీ నందననామ సంవత్సరములో మీ ఆత్మ క్షేమము, ఆరోగ్యము, ఐశ్వర్యము, వ్యాపారము, కుటుంబము, ప్రయత్నములలో అభీష్టసిద్ధి, సంతోషము, సుఖము, ఆయుష్షు పొందుటకు శాస్త్రోక్తమైన శాంతి విధులను, సులభమార్గములను, వికసముగా, ఉచితముగా వ్రాయించి పంపబడును. మీ జాతకచక్రముయొక్క నకలు, ప్రస్తుతదశాంతర్దశ, మీ ముఖ్య కోరికలు పూర్తి విలానము పంపినదాటను.

ప్రొఫెసరు శేఖరుజమీందారుగారు
ఏలూరు. (వ. గో.)

టెండరు నోటీసు

ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డిపార్టుమెంటు, మద్రాసు.

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కోజికోడుకు, గవర్నమెంటు ఆయిల్ ఫ్యాక్టరీ, కోజికోడుకు, గవర్నమెంటు సెరమిక్ ఫ్యాక్టరీ, గూడూరుకు ఆంధ్ర పేపర్ మిల్సు, రాజమండ్రికి 1952-53 సాలుకు కావలసిన స్టోరులు (ముడి వస్తువులు, రసాయనములు వగైరా) సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు 25-8-1952 తేదివరకు కోరబడుచున్నవి. అప్లికేషను ఫన్నుతో సహా రు 2-0-6 చెల్లించి, (ఈసామ్ము వాపసు చేయబడదు) ఆ యా సంస్థల ఇన్-చార్జి ఆఫీసర్ల నుండి పరికరముల వివరములతో స్పెసిఫికేషనులు, సప్లయి షరతులు పొందవచ్చును.

ఎం. టి. రాజు,
డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు.

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంతో అధికంగా దక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే దీని పాలబడినవారుకు రోజు కా రోజు మృత్యువుకు అన్నమవుతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా వదలు కానేకాదు. ఇన్‌జెక్షన్ గుణము వున్నంతకాలంమాత్రం దక్కెర కాస్కాలికంగా విరిచిపోతుంది. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి. తరచుగా దక్కెరతో మూత్రంబయలు వెడలటము, దురద మొదలైనవి. ఈవ్యాధి ముదిరితే రావవుండు, కురుపులు, కంటి పార ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ధామ్ ఆధునిక శాస్త్రంలో అద్భుత దేశంలో [illegible] వాడటంవల్ల వేనకు వేలమంది మృత్యు ముఖంనుండి బయట పడ్డారు. దీన్నివాటికే రెండవ లేకమూడవ రోజుండే. మూత్రంలో దక్కెరతగ్గించి అత్యధిక మూత్రం గూడ నివారిస్తుంది. మూడురోజుల తరువాత మీకుబాగా తేలికయిస్తుంది. దీనికి వత్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరంలేదు. ఇంగ్లీషులో వివరములు గలకరపత్రాలకి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

60 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0
ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

వీనస్ రీసెర్చి లేబరేటరీ,
పోస్టుబాక్సునం.587, కలకత్తా (A.P.)

రోడ్డు మీది అపాయములు

పూర్వ కాలములో మానవుడు భయమనునది తెలిసియుండెడిది—అంటే, అడవులలోని అపాయముల భయము. అకస్మికముగా సంభవించే ఆపదలకు సంసిద్ధుడుగా నుండలేకుండెడు.

ఈ కాలపు మనుష్యుడు అడవి మృగముల భయవిముక్తుడైనప్పటికి ఇక్కాలపు పట్టణ జీవితములో సంభవించే విపత్తులను ఎదిరించవలసియున్నది. ఆవేదన-ఆపత్తు, దొంగతనము, కన్నపు దొంగతనము, ఇత్యాదులు.

తన ప్రాణమునకు అంతగా అపాయము లేనప్పటికి తనయొక్క యావస్తువుల భద్రత విషయమై భయపడుచున్నాడు. వివేకశాలి, తనకు, తన ఆస్తులకు నిత్యము సంభవించే విపత్తులనుండి రక్షణ పొందుటకు భీమా మీద ఆధారపడును.

ది న్యూ ఇండియా అష్యూరెన్స్ కం. లి.,
మహాత్మా గాంధి రోడ్డు, బొంబాయి
భారత దేశములోనెల్ల వివిధ అంశములు గల మిక్కిలి పెద్ద భీమా సంస్థ.

మద్రాసు క్రౌన్‌లో

14-3-52 శుక్రవారమునుండి
ఎం.జి. రామచంద్రన్, వి. ఎన్. జానకి నటించిన
మరుదనాట్టు ఇలవరశి
రోజూ 3 ఆటలు. (అరవము)

దక్షిణ రైల్వే

దిగువ వాటికి విడివిడిగా సీలు

వేసిన టెండర్లు మద్రాసు 18, రాయపురం, సదరన్ రైల్వే, రీజియనల్ యింజనీరుగారిచే 31-8-52 తేది సోమవారము పగలు 12 గంటల వరకు కోరబడుచున్నవి.

(1) దిగువ సెక్షనులలో ఒక్కొక్కదానికి విడివిడిగా గాని, సబ్ డివిజన్ అంతకు మొత్తముగాగాని పీస్ వర్కు కంట్రాక్టు.

డిస్ట్రిక్టు	సబ్ డివిజన్	సెక్షన్.
మద్రాసు	జొలార్పేట	1. అంబూర్ 2. జొలార్పేట 3. కువ్వం 4. బంగారపేట 5. బెంగుళూరు కంటోన్మెంటు
గుత్తి	ఆర్కోణము	1. ఆర్కోణం 2. రేణిగుంట (వి. జి.) 3. నందలూరు 4. కమలాపురం

(2) సేలం డిస్ట్రిక్టు - ఈరోడ్డు వద్ద రైల్వే కాలనీ సెక్షనుకు పీస్ వర్కు కంట్రాక్టు.

(3) మద్రాసు డిస్ట్రిక్టు- జొలార్పేట సబ్ డివిజనుకు రాయి, మూరం, ఇసుక కంకర, పెద్దరాళ్లు సప్లయి.

(4) గుత్తి డిస్ట్రిక్టు-ఆర్కోణం సబ్ డివిజనుకు రాయి, మూరం, ఇసుక కంకర, పెద్దరాళ్లు సప్లయి.

టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను. మద్రాసు 3, సెంట్రల్ రీజియన్, రీజియనల్ అకౌంట్సు ఆఫీసరుకు ఒక్కొక టెండరు ఫారము ఖరీదుక్రింద పది రూపాయలు చెల్లించి సదరు రశీదును చూపించి, రాయపురం, రీజియనల్ ఇంజనీరు ఆఫీసు నుండి ఫారములు పొందవచ్చును. టెండరు ఫారము ఖరీదు యే పరిస్థితులలోను వాపసు చేయబడదు.

టెండరు ఫారములు 29 మార్చి 1952 శనివారము పగలు 12 గంటల వరకు యివ్వబడును.

మద్రాసు 3, సెంట్రల్ రీజియన్, రీజియనల్ అకౌంట్సు ఆఫీసరుకు 29 మార్చి 1952 శనివారము పగలు 12 గంటలకు మించకుండ 1-వ అయిటమునకు ఒక్కొక సబ్ డివిజనుకు రు 2,000/-లు. 3,4-వ అయిటములకు రు 2,000/-లు, 2-వ అయిటమునకు రు 1,000-లు ధరావతు సొమ్ము చెల్లించవలెను.

టెండరుదారులు ఒరిజినలులో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు తమ టెండర్లతో జతపరచి పంపవలెను.

తక్కువ టెండరును గాని మరియే టెండరు గాని అంగీకరింపవలసిన బాధ్యత రీజియనల్ ఇంజనీరుకు లేదు.

నెల్లూరు జిల్లా వ్యవసాయ ప్రదర్శనం

మంత్రి ఎ.బి. షెట్టిగారి ప్రారంభోత్సవం

నెల్లూరు, మార్చి 11: నెల్లూరుజిల్లా వ్యవసాయ పారిశ్రామిక పశుప్రదర్శనాన్ని వ్యవసాయ ఆర్థిక విద్యాశాఖల మంత్రి ఎ. బి. షెట్టిగారు నేడు ప్రారంభింప చేశారు. సభకు జిల్లా కలెక్టరు సి. ఎ. రామకృష్ణన్ గారు అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యుడు బెజవాడ రామచంద్రారెడ్డిగారు మంత్రిగారికి సభికులకు స్వాగతం పలుకుతూ, యీ జిల్లాలో నీటివసతులు తగినంతగా అభివృద్ధి అయితే మన రాష్ట్రంలో ఆహారకొరత తీరిపోతుందని చెప్పారు. మిగిలిన జిల్లాల మాదిరిగా యిక్కడ వాణిజ్యపంటల సేద్యంపై వ్యామోహం లేదనీ, యిక్కడ పండే చిరుధాన్యాల విషయంలో లోగడ వేసిన మంచిరకపు విత్తనాలు అంత సంతృప్తికరమైన ఫలితాలు యీయనందువల్ల యీ నేల యీ వాతావరణానికి పనికివచ్చే మేలు రకపు విత్తనాలు ఏదో నిర్ణయించేందుకుగాను ప్రత్యేకంగా ఒక పరిశోధనశాల స్థాపించటం అవసరమున్నారు. 13 తాలూకాలలోనూ తాలూకాకు 1 మరవాగలి, 1 బుల్‌డోజర్ చొప్పున కిటాయించి వ్యవసాయాభివృద్ధి రైతులకు సాయపడాలని కోరారు. జిల్లాలో పశు వైద్యానికి ఒక్కటి మాత్రమే పెద్దది, రెండుచిన్నవి, వైద్యాలయాలు వున్నవనీ, కృత్రిమ కుక్కసంపర్క కేంద్రాలు స్థాపించినందువల్ల యిక్కడ ప్రస్తుతము ఆంబోతుల కొరత తగ్గిందనీ అన్నారు. ఖనిజ విశేషాలు పూర్తిగా వినియోగపరచుకొంటే దేశం పారిశ్రామికంగా అభివృద్ధి కొందగలదనీ, అందుకై ప్రభుత్వం తగుశ్రద్ధ వహించవలసి వుందని చెప్పారు.

ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ మంత్రి ఎ. బి. షెట్టిగారు మనదేశ ఆహార పరిస్థితి ఎంతో క్లిష్టమైనదీ వివరించి, తిన్నవారణకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఏవిమార్గాలు అనుసరిస్తున్నదీ వివరించారు. వ్యవసాయం లాభసాటి అయిన వృత్తిగా పెంపొందించుకో వాలంటే ప్రతిగ్రామంలోని రైతులందరూ కలసి ఒక సహకార సంఘంగా ఏర్పడి సహకార పద్ధతులపై విస్తృత వ్యవసాయ విధానాలు పాటించ వలసి వున్నదని హెచ్చరించారు. అధికోత్పత్తికి గాను ప్రభుత్వం బావుల సబ్సిడీలు, ఎరువుల సబ్సిడీలు, ఋణాలు యిచ్చి ఆదర్శ వ్యవసాయ క్షేత్రాలు స్థాపించి రైతును ఎలాప్రోత్సహిస్తున్నదీ వివరించారు. కుటీర పరిశ్రమల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం తీసుకొన్న శ్రద్ధను వివరించి కల్లుపట్టీలో ఒటికి గోపన్న పాలెంలో ఒకటి గ్రామ పరిశ్రమ కేంద్రాలు నెలకొల్ప బడినవని తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెంలో వ్యవసాయ పరిశ్రమ ప్రారంభ మైనదని తెలిపి యీ విధమైన ప్రదర్శనం యిక్కడ ఏర్పాటైనందుకుతిరుమలాచార్యులను వెలిబుచ్చారు. సభకు జిల్లాలోని అధికార అనధికార ప్రముఖులు హాజరైనారు. (స్వ. వి.)

విజయనగరంలో నాటక నాటికల పోటీలు

విజయనగరం: మార్చి 5: నాట్యకళా ప్రపూర్ణ బళ్లారి టి. రాఘవాచారి గారి తృతీయ వార్షిక స్మారక దినోత్సవాలు యిక్కడ ఏప్రిల్ 15, 16,17 తేదీలలో జరుగనున్నాయి. ఈ సందర్భంలో నాటక, నాటికల పోటీలు ఏర్పాటు చేస్తున్నారు. ఉత్తమ నాటకానికి, నాటికకు, నటునకు, నటికి బహుమతులు యిస్తారు. పోటీ చేయదలచిన వారు వేదుల జగన్నాథరావు, రాఘవ మెమోరియల్ క్లబ్, లింగధారిపేట, విజయనగరం) గారి వల్ల వివరాలు పొందవచ్చు. (స్వ. వి)

చెన్నరాష్ట్ర చేనేత వర్తకుల సంఘం

మద్రాసు, మార్చి 12: పై సంఘం వారు రేవ తేదీన సామాన్య సభ్య సమావేశం జరిపి ఈక్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఎం. ఎస్. ఎ. మజీద్ (అధ్యక్షులు) ఎస్. హుస్సేన్ (ఉపాధ్యక్షులు) టి. ఎస్. సభాపతి మొదల్యారు (ఉపాధ్యక్షులు), ఎం. ఎస్. ఎ. రహీం (గౌ॥ కార్యదర్శి) ఎస్. వి. ఆర్ సూరి రాజన్ గౌ॥ కార్యదర్శి 28 గురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

శ్రీ అయ్యప్ప యాత్రా బృందం

మదరాసు, మార్చి 18: కాశీకి వెళ్లనున్న శ్రీ అయ్యప్పయాత్రా బృందం తిరువనంతపురంలో ఆదివారం బయల్దేరి మార్చి 19 వ తేదీ ఉదయం కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ మదరాసువస్తారు. ఆ బృందము వందు కిబరిమలై ఆశ్రమం యొక్క స్వామి వివేకానందానాయకత్వాన 75 మంది భక్తులు యాత్రి వెళ్తున్నారు.

ఆబృందంవారు మదరాసు రాగానే శ్రీఅయ్యప్పవిగ్రహంతో గోపాలపురంలోనుండే శ్రీగోపాలకృష్ణ ఆలయానికి వెళ్తారు. అక్కడ భక్తుల దర్శనార్థం విగ్రహం అలంకరించి ఉంచుతారు. ఈ బృందం యీ నెల 20 వ తేదీని బొంబాయిగుగా వెనాకకు వస్తారు. వారికి తిరు విగ్రహువ స్వాగతము మొదగి వసతులు కల్పించుటకు మదరాసులో ఒక ఆహ్వాన సంఘం ఏర్పడియున్నది.

ధరలుపడిపోవడంమూలంగాఒక్క గుంటూర్లోనే కోటి రూ.ల నష్టం

కంట్రోలువెలకుగూడా ధాన్యంకొనేదిక్కులేదట: వేరుశనగ, అపరాలు, నేయివ్యాపారాలకుదెబ్బ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, మార్చి 12: రెండు నెలల క్రితమే కొంచెముచూచాయగా ధరలు తిగ్గుముఖం పట్టినట్లు కనుపించినా, తోకు ధరల్లో నెలరోజుల నుండి, చిల్లరధరల్లో గత రెండు వారాల్లోను మాత్రమే చాల వస్తువుల లోనే విపరీతమైన తిగ్గుదల కనుపిస్తున్నది. ధరల తిగ్గుదల విషయమై ఆంధ్రపత్రిక విలేఖరి పట్టణములోని వివిధ వ్యాపార రంగములకు చెందిన ప్రముఖులను సుమారు 20 మందిని కలుసుకొని విచారించగా గత నాలుగు రోజులలోను ధరలు మరల కొన్ని తల ఎత్తుతున్నవని తెలుస్తున్నది. వ్యాపారస్థులు దీనితో కొంచెము ఊపిరిసలుపుకుంటున్నారు. కాని మొత్తం పట్టణంలో యీ ధరల తిగ్గుదల మూలంగా ఒకకోటి రూపాయిలకు పైగా నష్టం వుండవచ్చునని అంచనా వేయబడింది. అన్నిటికన్నా పూర్తిగా దెబ్బతిన్నది వేరుసెనగ, వేరుశనగనూనె, వేరుసెనగ చెక్క. వీటిలోనే సుమారు పలభైలక్షల రూపాయలు నష్టమని అంచనా వేయబడుచున్నది. ఈ వస్తువుల విషయంలో పూర్తిగా దెబ్బ తిన్నది. వ్యాపారస్థులే అయినా, మిరపకాయ ధనియాలు మొదలయిన వన్నిన్ని యితరవస్తువులలో రైతులేచాల నష్టపడారని తెలుస్తున్నది. గతిరెండేళ్ళ అనుభవాన్ని బట్టి ధరలు తిగ్గవచ్చునని ఎంచి వ్యాపారస్తులు విశేషంగాడబ్బు వచ్చించి ఖరీదుచేయలేదు. ఇంకా ధరలువస్తాయని రయితులు రెండేళ్ళుగా దాచియుంచిన నిలవలకుగూడ నష్టంకలిగింది. ఈ జిల్లాలో యీ సంవత్సరం మెట్టపంట వానలులేకపోవడం వల్ల బాగా దెబ్బతిన్నది. అయి నప్పటికీ వీటిధరలుగూడ తిగ్గినవి.

వెల్లం, పంచదారధరలుకూడ చాల తిగ్గినవి. ఈపదార్థంరయితులువ్యాపారస్తులు కూడ పంచుకున్నట్లు కనిపిస్తున్నది. పత్తి, గొర్రెలధరలు, మెడి బంగారు ధరలుకూడ తిగ్గినవి.

పొగాకుధర కొంచెంగా తిగ్గినా, యీ తిగ్గుదల ముఖ్యంగా వ్యాపారంలో విధించబడిన వేలంపద్ధతి, లైసెన్సు మొదలైన కట్టుదిట్టములవల్ల, భూమిసారంతగ్గటంమూలంగా యిదివరలో పండినంతపంటపండక పోవటంవల్ల నుకూలురకపుఆకు, కొలసిన రంగులో ఉత్పత్తి కాకపోవుటవల్ల కలుగుచున్నదని భావించబడుతున్నది. భారతదేశ మొత్తముమీద పొగాకు పంటకు, పొగాకు ఎగుమతికి పేరుపొందిన గుంటూరు జిల్లాకు పొగాకువల్ల ఎక్కువ నష్టమేమీ ఈసారు లేదు.

నేతివ్యాపారమున కూడ ఈ పట్టణము చాలప్రసిద్ధి. ముఖ్యంగా కలకత్తా మొదలగు పట్టణములకు ఇచ్చటి నుండి నేతి ఎగుమతి విపరీతంగా జరుగుతుంది. ప్రతియేటలతుఏ బైవేల డబ్బాల నేయి ఇచ్చటినుండి ఎగుమల అవుతుందని అంచనా. వారంరోజులనుండి ఎగుమతి వ్యాపారం స్తంభించిపోయింది. సుమారు 1500 డబ్బాలు ఎగుమతి సౌకర్యములేక ఖాళీగా పడిఉన్నవని తెలుస్తున్నది. రైల్వేవాగన్లు దొరికినట్లయితే ఇప్పటికైన సరుకు కలకత్తా మొదలగు ప్రదేశములకు ఎగుమతిచేసి కొంతివరకు నష్టం పూడ్చుకొనవచ్చునని తెలుస్తున్నది.

మినుములు, పెసలు, కందులు ధరలు కూడ చాల తిగ్గినవి. అందువల్ల వీటిద్వారా రైతులు అంతిధనం సంపాదించలేక పోతున్నారు. ధాన్యం విరివిగా దాదాపు కంట్రోలు ధరకే దొరకుతున్నది. డబ్బు కరువై పోయినందువల్ల, మాగాణి ప్రాంతపు గ్రామాల్లో కంట్రోలు ధరకు కూడ ధాన్యం కొనే దిక్కు కనబడదు. డబ్బుకు చాల కిటకిట లాడుతున్నారు. వడ్డీరేటు చాల ఎక్కువై పోయింది. అయితే సామాన్య గృహస్థు యీ ధరల తిగ్గుదలవల్ల చాల సుఖం పొందుతున్నా నిత్యావసరాలైన పెరుగు, పాలు, కూరలు మాత్రం తిగ్గలేదు. వ్యవసాయ పంటల ధరలు తిగ్గినవే కాని యంత్రములమీద తయారయిన వస్తువులు ఏమాత్రం తగ్గలేదు. మిగిలిన అన్నిటి ధరలు తగ్గితే వీటి ధరలు కూడ తగ్గ వచ్చునని భావించబడుతున్నది. అయితేకూలీల మజూరీ తగ్గితే గాని యీ యంత్రముల మీద తయారయిన వస్తువుల ఖరీదు, యిత్తడి, కంచు, జర్మనుసిల్వరు మొదలగు పాత్రి లభరీదు తిగ్గుటకు వీలులేదని భావించబడుతున్నది. చర్మముతో తయారగు వస్తువులు కూడ ఏమియు తగ్గలేదు.

ఈతగ్గుదలకు కారణం ఏమిటో యిదటి వ్యాపారస్థులు అంతగా శ్రద్ధ తీసుకొని పరిశీలించినట్లు కనుపించదు. ఏ వ్యాపారంలో నున్నవారు ఆ వ్యాపారంలోని ధరల తిగ్గుదలకు కొన్ని ప్రత్యేక కారణాల చెప్పుచున్నారు. మొత్తంమీద యితర దేశములకు ఎగుమతులు అవకాశములు లేకపోవటం, బ్యాంకులవారు సరుకులమీద అడ్వాన్సు పైకం యివ్వకపోవడం ముఖ్యమైన కారణములుగా చలామణి అవుతున్నవి. అందువల్ల యీధరల తిగ్గుదల కలకాలం యిలా వుండక 2, 3 వారములలోనే కుదుటపడవచ్చునని భావించబడుతున్నది. యెగుమతిచేసిన సరుకును వారు డెలివరీ తీసుకొనకపోవుట, వాగనులు లభించకపోవుట మొదలైనవి కూడా యీధరల తిగ్గుదలకు కారణములని చెప్పబడుతున్నది.

కొన్ని సరుకుల ధరలు

	నెల క్రిందట	5 రోజులక్రితం	నేడు
వేరుసెనగ నూనె	రు. 17-8-0	9-12-0	11-8-0
,, కొయ	రు. 70-0-0	33-0-0	43-0-0
,, చక్క	రు. 16-0-0	10-4-0	13-0-0
మిరప (నిరుడు రు. 25-0-0)	రు. 18-0-0	10-0-0	12-0-0
ధనియాలు	రు. 51-0-0	20-0-0	23-0-0
గోతాలు	రు. 210-0-0	130-0-0	133-0-0
వెల్లం (మణుగు)	రు. 5-0-0	3-4-0	3-4-0
చింతిపండు ,,	రు. 6-0-0	3-8-0	3-8-0
పెసలు (బస్తా)	రు. 50-0-0	34-0-0	36-0-0
మినుము ,,	రు. 50-0-0	25-0-0	35-0-0
కందులు ,,	రు. 53-0-0	34-0-0	35-0-0

నేతి ఖరీదులో మణుగుకు రు 12లు తిగ్గింది. నాలుగు నెలల క్రితం డబ్బా ఖరీదు రు 54-0-0, క్రమేపి నెలక్రితం రు. 47-0-0 కు తిగ్గి, రు 35-0-0 లకు, పదిరోజులక్రితం 35-0-0 లకు వచ్చి యిప్పుడు రు 40-0-0 లో వుంది. ఈ ధర తిగ్గుదలకు కలకత్తా వర్తకులు పంపిన సరుకులు డెలివరీ తీసుకోలేదని కారణం చెప్తున్నారు. వాగన్ల సప్లయి వుంటే మార్కెటు బాగానే వుండవచ్చునని భావించబడుతున్నది. వారంరోజులనుండి కొనుగోలు జరగటంలేదు.

వేరుశనగ వ్యాపారంలో, యితర దేశములకు ఎగుమతులు ఆపుదలచేయటంవల్లను, ఎగుమతుల నిర్బంధాలు డ్యూటీలు విధించడంవల్లను, ధరలు తిగ్గాయని చెప్తున్నారు. ఈపట్టణంలో 15 వేరుశనగ నూనెఫాక్టరీలు వున్నవి. 80 ఎక్స్‌పెల్లర్లుగల యీఫాక్టరీలన్నీ గత 10 రోజులనుండి మూతపడి వున్నవి.

ఒరిస్సా నుండి తరుగు రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి

ఉద్యోగులకు ముఖ్యమంత్రి సలహా

కటక్, మార్చి 12: ఒరిస్సా రాష్ట్రంలో, ప్రజావసరాలకు సరిపోగా, మిగిలే బియ్యమును, పీలైనంత ఎక్కువగా సేకరించి తరుగు రాష్ట్రాలకు పంపగలిగేటట్టు చూడండని, ఒరిస్సా ముఖ్యమంత్రి నవకృష్ణ చౌధరిగారు, జిల్లా అధికారులను, సివిల్ సప్లైస్ ఉద్యోగులను హెచ్చరించారు. నిన్న సెక్రటేరియట్‌లో జరిగిన జిల్లా అధికారుల, సివిల్ సప్లైస్ ఉద్యోగుల సమావేశానికి, సప్లైస్ శాఖామంత్రి సదాశివ త్రిపాఠి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి నవకృష్ణ చౌధరి సమావేశంలో ప్రారంభోపన్యాసం చేశారు.

దేశంలో ఆహార పరిస్థితి క్లిష్టంగా ఉండడంచేత, తరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికిగాను, ఒరిస్సా రాష్ట్రానికి నిర్ణయించిన ధాన్య సేకరణ, ఎగుమతి ప్రమాణాలను హెచ్చించడానికేమైన అవకాశాలున్నవేమో యీ సమావేశంలో చర్చించబడింది. ఈ రాష్ట్రంలో వ్యవసాయదారుల వద్ద మిగులు ధాన్యాన్ని సేకరించడానికి పర్యవిధాలా ప్రయత్నిస్తూ, ధాన్యసేకరణ సంతృప్తికరంగా ఉండేటట్లు చూడాలని, ఎవైతే ఎంత ధాన్యాన్ని ప్రభుత్వానికి యివ్వవలెనో, న్యాయంగా నిర్ణయిస్తూ రైతుకు ఎట్టి యిబ్బంది కలుగకుండా చూడాలని, ముఖ్యమంత్రి నవకృష్ణ చౌదరిగారు సమావేశాన్ని ప్రారంభిస్తు ఉద్యోగులకు ఆదేశపూర్వకంగా చెప్పారు. ధాన్యంనిల్వ ఉంచి ఎక్కువ ధర రాగలదనే ఆశకొద్ది, ప్రభుత్వానికి ధాన్యంఅమ్మకుండా దాచివేయాలనే స్వభావం రైతులలో యేర్పడుతున్నట్లు తెలుస్తున్నది.

పరిహద్దుజిల్లాలలో, బియ్యందొంగతనంగా, పొరుగురాష్ట్ర ప్రాంతాలకు చేరవేయడం ఎడతెగకుండా పాకుతోందని, అందువల్ల ఆ జిల్లాలో అనుకొన్నంతి ధాన్యం సేకరణకులభించడం లేదని, కాబట్టి ఆహారధాన్యాల దొంగరవాణాను అరికట్టుటకు కట్టుదిట్టమయినచర్య తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉద్యోగులను హెచ్చరించారు.

ఈ రాష్ట్రానికి నిర్ణయింపబడిన 1,54,470 టన్నుల బియ్యం ఎగుమతి కోటాలో, యిప్పటికప్పుడే 46,934 టన్నుల బియ్యం సేకరింపబడినదనీ 1947-48లో 140883 టన్నులు 1948-49 లో 127700 టన్నులు, 1949-50 లో 111043 టన్నులు ఎగుమతిచేయడమైనదనీ, యీ సంవత్సరారంభపు అందనాబట్టి లక్షటన్నులు యెగుమతి చేయ వీలుంటుందనీ, సివిల్ సప్లయిస్ వారు తయారుచేసిన వివేదికలో ఉదహరింపబడినట్లు తెలుస్తున్నది.

రెండులక్షటన్నులకైనా ఎగుమతిచేయాలని కేంద్రప్రభుత్వం పట్టుపడుతోంది. ఈ సర్వులపర్యవసానంగా యిదివరకు అనుకొన్నదానికంటె కొంతి ఎక్కువ బియ్యాన్నే, ఒరిస్సా యెగుమతిచేయవచ్చునని తెలుస్తున్నది.

హైద్రాబాదు అసెంబ్లీలో విలేఖరులకు సౌకర్యాలు

సంస్థాన పత్రికారచయితల సంఘ సూచనలు

హైదరాబాదు, మార్చి 13: శాసన సభలో పత్రికాప్రతినిధుల ప్రవేశానికి పెట్టిన నిబంధనల విషయమై పత్రికావర్గాల్లో చాలా అసంతృప్తి వ్యాపించింది. సభాప్రవేశానికి ప్రకటింపబడిన షరతుల ప్రకారం ఏ పత్రికగాని లేదా ఏ వార్తాసంస్థగాని చర్చకు అనుమతించనటువంటి ప్రశ్నను ప్రకటించరాదు. అనుమతించిన వాటిలోనైనా సభలో సమాధానాలు వచ్చిన పిమ్మట గాని ప్రకటించ రాదు. సమాధానాలు మివహాయించి ప్రశ్నలను ప్రచురించరాదు. స్పీకరు ఆమోదించిన పిమ్మట గాని బిల్లుల ప్రతిపాదనలను ప్రకటన చేయరాదు. శాసన సభలో సమర్పణకు పూర్వం బడ్జెట్టునుగాని, బడ్జెట్టులోని అంశాలను గాని ప్రకటించరాదు. ప్యాసులకు దరఖాస్తు పెట్టుకొ నేటప్పుడు తమ పత్రిక చందాదార్ల సంఖ్య, ప్రచారముల వివరాలు కూడా తెలియజేయాలి.

సైకిలు పందెములు

హైదరాబాదు, మార్చి 10: హైదరాబాదు రాష్ట్ర సైకిలు సంచార సంఘమువారు ఆ. భా. పారిశ్రామిక ప్రదర్శనమునందొక కార్యక్రమంగా సైకిలు పోటీపందెములను జరిపించారు. ఒక మైలు పందెంలో హైదరాబాదు సైకిలు చాంపియను అయిన హుబీబుసలాం మొదటి బహుమానం పొందెను. అబ్దుల్ జబ్బారుకు రెండో బహుమతి, దయానందంకు మూడో బహుమతి వచ్చాయి. 2 మైళ్ళ పందెంలో దయానందానికి మొదటి బహుమానం మౌలీరు సలాంకు రెండో బహుమానం అజితసింగుకు మూడో బహుమానం వచ్చాయి. హైదరాబాదు కార్మిక శాఖామంత్రి వి. బి. రాజుగారు బహుమతులు పంచిపెట్టారు.

గోవాసమస్యపరిష్కారం

భారత ప్రభుత్వ ఆశాభావం

బొంబాయి, మార్చి 12: 'గోవా సమస్య రాయబారాలద్వారాపరిష్కారమవుతుందని భారత ప్రభుత్వం ఇంకా విశ్వసిస్తున్నది' అని గోవా యందలి భారత కౌన్సిల్-జనరలు కోల్హాగారు గోవ్లవిక్య రంగంవారు తిన గౌరవార్థమై చేసిన సభలో ఉపన్యసిస్తూ అన్నారు. గోన్లు తమ క్షేమలాభాలకుగాను ఏకంకావాలని భారత కౌన్సిలు జవరలు ఉద్బోధించారు.

గోవా సందర్భమున భారతి ప్రభుత్వదృక్పథమతి విధానాన్ని గూర్చి వివరిస్తూ గోవా ఆర్జించిన డాలర్లను రిజర్వు బ్యాంకులో జమకట్టే మరతుపై అవసరమైన వస్తువులను దిరుమతి చేసుకొనడానికి గోవాకు స్టర్లింగు విడుదల చేశారని కోల్హాగారు అన్నారు. వైదేశిక శాఖ అధికారులతో సంప్రదించి ఆయన యిప్పుడే ఢిల్లీనుండి తిరిగి వచ్చారు. రేపు గోవా వెళ్లుతారు.

దక్షిణ రైల్వే యూనియన్: మైసూరు సంఘ వైఖరి

మైసూరు, మార్చి 12: పేకమిషన్ సిఫార్సులను మైసూరురైల్వేపనివారికి వర్తింపజేయటంవల్ల వారికికలిగే నష్టానికి పరిహారం ఇప్పిస్తామని వాగ్దానం చేసేపక్షంలో, కొత్తగా ఏర్పడే దక్షిణ రైల్వే యూనియన్‌లో తాము చేరగలమని మైసూరు రైల్వేమెన్స్ ఎసోసియేషన్ నిన్న ఇక్కడ తీర్మానించింది. పేకమిషన్ సిఫార్సులు 1947 జనవరి 1 నుంచీ ఎం. ఎస్. ఎం; ఎస్. వి. రైల్వేలకు వర్తింపజేయబడినవి.

ఖమ్మంమెట్టులో తంతితపాలా ఉద్యోగుల సంఘం

ఖమ్మంమెట్టు, మార్చి 10: ఖమ్మంమెట్టులో తంతి తపాలా శాఖ ఉద్యోగుల శాఖా సంఘ ముకటి నిన్న ఏర్పాటుచేయబడింది. హైదరాబాదు సర్కిలు తింతి తిపాలా ఉద్యోగుల యూనియనుకు ప్రధాన కార్యదర్శి జి. ఆనందంగారును, అర్గ సైజింగు సెక్రటరీ సయ్యదు అల్లా ఉద్దీను సాహెజా గారు యీసభలో పాల్గొనిరి. ఖమ్మంమెట్టు శాఖాసంఘమునకు పై యదు అబ్దుల్లాగారు ప్రెసిడెంటు గాను పి. హెచ్. సీతారామయ్యగారు కార్యదర్శిగాను యెన్నుకోబడిరి. స్వ. వి.

మదనపల్లి, మార్చి 13: ఈరోజు ఇంపీస్ ప్లీడరు కమిషనరు చీఫ్ సైడ్ అడ్వకేట్ శ్రీ ఎలీవర్ యివ్వాళ ఉదయం సెక్రటేరియట్‌కు వచ్చి ముఖ్యమంత్రిని చూచివెళ్ళారు.

ప్రకటన

తిరువూరులో (కృష్ణాజిల్లా)
మా ఆంధ్ర దైనిక, వచిత్రవార భారతి మాసపత్రికలను వారి స్వంతిబాధ్యతపై విక్రయించుటకు శ్రీ సుంకర సత్యనారాయణగారి స్థానే శ్రీ వెలమ కన్నిగోపాలకృష్ణయ్యగారిని 1-2-1952 నుండి నియమించడమైనది.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

పైకప్పు కడ్డీలు

పర్మిట్లు లేకుండా పైకప్పు కడ్డీలు 5/8", 1/2", 3/8", 1/4" డయామీటరు పైజాలలో సప్లయి చేయబడును. వాడుక దాట్లు వ్రాయండి.
మానీష్, రాయపురం, మద్రాసు.

రెడి స్టాకునుండి దొరకును
7, 10 & 21 హెచ్. పి.
హెచ్. టి. సి. ఆయిల్ ఇంజనులు
3½ & 6 హెచ్. పి. లిస్టర్
10 & 12 హెచ్. పి. యూనిపోర్టబుల్
అన్నివిధములైన ఆయిల్ ఇంజన్లకు విడిభాగాలు దొరకును.
ఏకో ఇంజనీరింగ్ కంపెనీ,
2, ఎర్రబాలు చెట్టి వీధి,
జి టి. మద్రాసు-1
టెలిఫోన్: 8979.

ఉపశమనం
నివారణ
సౌఖ్యము ఒసగును
'ఆస్ప్రో'
166 TE

నేడు మీరు **మెక్లీన్‌తో** పళ్లు తోముకున్నారా?

"కొన్ని సంవత్సరాలుగా నేను మీ మెక్లీన్స్ టూత్ పేస్టును వాడుతున్నాను అద్భుతమైన నా దంత శోభను ఎల్లరు మిక్కిలి ప్రశంసిస్తున్నారు."

మీ ముఖమండలం ఆరోగ్యానంద పూరితమైన ఎరుపువ్వుతో వికసించాలనైతే మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టును వాడండి. మెక్లీన్స్ మీ ఇగుళ్లను కాపాడి, శ్వాసను పరిమళ భరితమొనర్చి, పళ్లను నున్నాలవలె మెరిసేటట్లుచేస్తుంది — ఇది వీటినన్నిటినీ ఏకకాలంలో సమకూర్చుతుంది.

మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టు ఒక ప్రత్యేకమైన మాత్రాన్ని అనుసరించి తయారు చేయబడినది. ఇది మిక్కిలి పరిశుభ్రమైనదని హామీ కలదు. అందుకే ప్రపంచమంతటా ప్రజలు రోజుకు రెండుసార్లు — నిత్యం మెక్లీన్స్‌ను ఉపయోగిస్తారు.

నేడే మెక్లీన్స్‌ను కొనండి!

ఇప్పుడు పెద్ద సైజులోనూ, మరిన్నీ అధిక లాభకరమైన భారీసైజులోనూ దొరుకుచున్నది.

వ్యాపార వివరాలకు: జె.ఎల్. మోరిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్, పో. బా. 8527, బొంబాయి 26; పో. బా. 387, కలకత్తా, పో. బా. 1370, మదరాసు.

రాజ్ బహదూర్ గౌడ్ హెబియస్‌కార్పస్ అర్జీ

హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచి అనుమతి

హైదరాబాదు, మార్చి 13: డిటెన్షనులో ఉన్న కమ్యూనిస్టు అగ్రనాయకుడు డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్ తరఫున పెట్టుకొన్న హెబియస్ కార్పస్ అర్జీని న్యాయమూర్తులు అన్వారీ, శ్రీనివాసాచారి గార్లతో కూడిన హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచివారు నేడు దాఖలు చేసుకొన్నారు.

డాక్టరు గౌడును అరెస్టు చేసినవాడు ఉన్న పరిస్థితులు ఇప్పుడులేవనీ కమ్యూనిస్టుపార్టీ పాయుధ పోరాటాన్ని విరమించిందనీ, గత నవంబరు ప్రారంభంనుంచి తెలంగాణాలో ఏలాటి దారుణ సంఘటనలూ జరుగలేదని మాజీ ముఖ్యమంత్రి బెల్లూడీ గారు కూడ ఉద్ఘాటించారనీ, డిటెన్షనుకు ప్రభుత్వం పేర్కొన్న కారణాలు సందిగ్ధరహితంగా ఉన్నాయనీ, అసలు గౌడుపైన ఇదమిత్థంగా చేయబడిన ఆరోపణలే కనబడనవనీ, పైగా ప్రస్తుతం ఆయనతమయితో బాధపడుతున్నాడనీ, ఈ పరిస్థితులలో ఇంకా ఆయనను డిటెన్షనులో పెట్టియుంచడం న్యాయంకాదనీ ఆయన తరఫున అర్జీ అర్పించిన మనోహర రాజ్ సక్సేనాగారు మనవి చేసుకొన్నారు.

రజకొండ గుట్టల్లో అరెస్టు చేసినప్పుడు ఈ రాజ్ బహదూర్ గౌడు వద్ద ప్రమాదకరమైన ఆయుధాలూ, ఒక రేడియో రిసీవింగు సెటూ, 4 వేల రూపాయలూ, కొంత కమ్యూనిస్టు సారస్వతమూ దొరికాయి.

తాటిముక్కలపల్లిలో విష ప్రయోగంవల్ల ఒకని మృతి

కడప, మార్చి 12: రాయచోటి తాలూకా తాటిముక్కలపల్లి గ్రామంలో, టి. పిచ్చన్న అనే తూగటకులానికి చెందిన యువకుడు సారాత్రాగి మృతి చెందినట్లు తెలియవచ్చింది. ఈ సారాయి, అతని సమీప బంధువు ఒకడు విషము కలిపి యిచ్చినట్లు అనుమానింపబడుతున్నది. (స్వ. వి.)

భారత దేశంలో మందులు, రంగుల పరిశ్రమ

అమెరికన్ల సహాయంతో కస్తూర్భాయ్ లాల్‌భాయ్ స్థాపన

బొంబాయి, మార్చి 12: మందులు, రంగులు భారీఎత్తున తయారు చేయడానికి మారట్ సమీపమునవున్న బుల్సార్‌లో ఒక కార్మాగారాన్ని స్థాపించారు. ఈ కార్మాగారంలో ఉత్పత్తి ప్రారంభం కానున్నది. ఈ కాలపు దివ్యౌషధాలలో ఒకటి అయిన 'పల్ పాడియజీను' ఫిబ్రవరి 15 న ఈ కర్మాగారంనుండి వెలువడ్డది. మార్చి 17 న ఈ కర్మాగారానికి ప్రధాని పండిత నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు. అప్పటికి ఈ కర్మాగారంలోని యంత్రాలు మందులు, రంగులు తయారుచేస్తూ వుంటవి. ఈ సంస్థ పేరు 'అతుల్ (హాడక్ట్స్ లిమిటెడ్' కోటీశ్వరుడయిన అహమ్మదాబాదు మిల్లు యజమాని శ్రీ కస్తూర్‌భాయ్ లాల్‌భాయ్ ఒక ప్రముఖ అమెరికన్ కంపెనీ 'అమెరికన్ సైనమైడ్'తో కలిసి ఈ ఫాక్టరీని స్థాపించారు. అమెరికన్లు పెట్టుబడి ద్రవ్యంలో 100 కి 10 వంతులు సప్లయిచేశారు. ఒక భారతీ కంపెనీలో అమెరికన్లు డాలరు రూపమైన ద్రవ్యాన్ని పెట్టుబడి పెట్టడం ఇదే మొదలు. ఉత్తరోత్తరా ఈ కంపెనీ భారతి దేశానికి కావలసిన మందులను, రంగులను సప్లయిచేయ గలుగుతుంది. ఈ కంపెనీ స్థావరపు పద్నాకాలు తయారు చేయడానికి ఆరేళ్లు, నిర్మాణానికి 2½ సంవత్సరాలు పట్టింది. ఉత్పత్తి ప్రారంభిసుయ్యే నాటికి ఈ కంపెనీ నిర్మాణానికి 1 కోటి 75 లక్షల రూపాయలు ఖర్చవుతవి.

భారత కిసాన్ సమ్మేళనం

రంగాగారి అధ్యక్షతను కార్యక్రమ నిర్ణయం

ఢిల్లీ, మార్చి 12: భారత కిసాన్ సమ్మేళనం ప్రొఫెసరు యన్. జి. రంగాగారి అధ్యక్షతను ఢిల్లీలో సమావేశమై వ్యవసాయదారుల తాలూకు లోకువ్యాపార సహకారసంస్థ నొకటి ఏర్పాటుచేయుటకై ఒక స్కీమును తయారుచేయ నిర్ణయించిరి.

హరిజనోద్ధరణకై ఒక శాసనమును తయారుచేయాలనీ ఇండియా ప్రభుత్వమును కోరుటకు నిశ్చయించింది.

యల్. యస్. రాజుపై కేసులో శ్రీ అనంత శయనం సాక్ష్యం

బెంగుళూరు, మార్చి 12: ప్రధాన న్యాయమూర్తికి విషం పెట్టబోయిన కేసులో నేడు డిఫెన్సు తరఫున యూనియన్ పార్లమెంటు డిప్యూటీ స్పీకరు యం. అనంతశయనం, అయ్యంగారు పరీక్షింపబడినారు. తెనుకూ, రాజుగారికి గల పాత పరిచయ విశేషాలను శ్రీ అయ్యంగారు ధర్మాసనానికి వెల్లడించారు.

టేకూరుపేటలో అగ్నిప్రమాదం

150 ఇళ్ల పరశురామప్రీతి: 50 వేల రూ.ల నష్టం

పోరుమామిళ్ల, మార్చి 12: ఇచటికి నాలుగుమైళ్ళ దూరంలో ఉన్న టేకూరు గ్రామంలో యీనెల 7వ తేదీ పొయుంత్రం 6-30 గంటలకు అగ్నిప్రమాదము సంభవించినందున, 150 యిండ్లు పరశురామ ప్రీతియై పోయిన వనీ, సుమారు 50 వేల రూ.ల నష్టము వాటిలినదనీ, పోరుమామిళ్లి పిర్కా సోపలిస్టుపార్టీ కార్యదర్శి బి. యస్. నాయుడుగారు తెలుపుతున్నారు.

ఈ గ్రామము కొలిపోవుట యిది రెండవ పర్యాయమని, 600 మంది నిరాశ్రయులై అళ్ళాడుతున్నారని, ప్రభుత్వం వెంటనే సహాయము చేయవలెనని యీయన విజ్ఞప్తి చేస్తున్నారు.

కొత్తపట్టి సంగ్రామంలో అగ్నిప్రమాదం

2 లక్షల రూ.ల ఆస్తినష్టం

పోలవరం, మార్చి 8: ఇచ్చటికి 4 మైళ్లదూరంలో ఉన్న కొత్తపట్టిసంగ్రామంలో, యీ నెల 4 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి నందు వల్ల సుమారు మేడలు, పెంకుటిండ్లు సహా 50 యిండ్లు తగలబడిపోయినవి. కొంత ధాన్యంకూడా దగ్ధమై పోయినది. సుమారు 2 లక్షల రూ.ల వరకు ఆస్తినష్టమై ఉంటుందని అంచనా వేస్తున్నారు. (ఒ. వి.)

రేపల్లెలో అగ్నిప్రమాదం: 6 వేల రూ.ల ఆస్తి నష్టం

రేపల్లె, మార్చి 10: స్థానిక కృష్ణా టాకీసుకు ప్రక్క బజారులో యీ రాత్రి 8, 9 గంటల మధ్య కెల్లుగడ్డితో వేయబడిన రెండు మంచి ఇళ్లు అకస్మాత్తుగా తగలబడిపోయినవి. వెంటనే జనము వచ్చి మంటలు చల్లార్చారు. అగ్నిప్రమాద కారణము సరిగా తెలియుటలేదు. నష్టము సుమారు అయిదు, ఆరు వేల రూపాయిలవరకు ఉండునని అంచనా వేస్తున్నారు. చివరకు తేనాలినుండి అగ్నిమాపక దళమువారు వచ్చి చల్లార్చినారు. (స్వ. వి.)

గుడివాడలో మునిసిపల్ వార్డుల హెచ్చింపు

స్త్రీలకు, వెనుకబడిన తరగతులకు ప్రత్యేక స్థానాలు

గుడివాడ, మార్చి 7: ఈపట్టణంలో గల మునిసిపల్ వార్డుల సంఖ్యను 24 వరకు పెంచి, 18, 19 వార్డులను వెనుకబడిన తరగతులకు 11, 13 వార్డులు స్త్రీలకు ప్రత్యేకిస్తూ యిటీవల స్టాండింగ్ కోనంటి వెంకటరత్నంగారి అధ్యక్షతను జరిగిన పురపాలక సంఘ సమావేశంలో తీర్మానించబడింది. స్థానిక బాలికోన్నతి పాఠశాలలో 5, 6 ఫారాలు చేతిపూడి బాలుర హైస్కూలులో 5వ ఫారము ఏర్పాటు చేయటానికీ, చర్చి రోడ్డును సిమెంటు చేయటానికీ, ప్రస్తుత బాలికోన్నతి పాఠశాల వున్న భవనాన్ని డాబాగా మార్చి పై అంతస్తు నిర్మించటానికీ సభ్యులు నిశ్చయించుకొన్నారు. 5 లక్షల బరువులలోడ్డు రోలర్ కొనదానికి కొనాలనీ, ప్రస్తుతం వున్న ఎలక్ట్రిక్ సబ్ స్టేషనును గౌరీ శంకర్ హోలు ఎదురుగా వున్న ఖాళీ స్థలంలోకి మార్చి, సబ్ స్టేషన్ వున్న చోట 'కాక్‌టవర్' నిర్మించాలనీ పట్టణంలో వున్న రెండు పార్కులలోనూ నీటి వసతి కల్పించేందుకు 5 హార్సు పవర్ ఎలక్ట్రిక్ మోటారు కొనాలనీ, పురపాలక సంఘ వుద్యోగులకు యింటి అద్దె అలవెన్సులు యీయాలనీ, స్థానిక పాఠశాలలకు రు. 18 వేల కిమ్మతుగల కుర్చీలు, బల్లలు వగైరా సరఫరాచేయాలనీ తీర్మానించుకొన్నారు. (స్వ.వి.)

బందరులో పాతి పెట్టిన శవం పరీక్ష

బందరు, మార్చి 13: డా॥ మిస్ కమలా బసవయ్యగారి మోటారు డ్రైవరు మస్తాను అనే మహమ్మదు యూసఫ్ (25 ఏండ్ల వయస్సు) గతి సోమవారం చనిపోగా శవాన్ని పాతిపెట్టడం జరిగింది. కానీ ఆతని ని ఎవరో హత్యచేసి పాతిపెట్టినట్లు ఫిర్యాదురాగా సబ్ మేజిస్ట్రేటు శాలకోటయ్య, స్థానిక సర్కిల్ యిన్‌స్పెక్టరు నరసింహారావుగార్లు అసిస్టెంటు డిస్ట్రిక్టు మెడికలు ఆఫీసరు కలసి నేడు బుట్టయ్యపేటలోని మహమ్మదీయుల శ్మశానవాటికకు వెళ్ళి పాతిపెట్టబడిన మస్తాను శవాన్ని త్రివ్విత్తీయించి అక్కడే పరీక్షచేయించారు. శవం అప్పటికే కుళ్లి వున్నది. మెడికల్ ఆఫీసరు పరీక్షచేసినమీదట, పంచాయతీ జరిగింది. పంచాయతీదార్లు యీ మరణము మనవంబలన సంభవించిందనే అభిప్రాయానికి వచ్చారు. దర్యాప్తులు యింకా సాగుతున్నాయి.

ఇక్కడకు 6 మైళ్లదూరంలోవున్న చిట్టిగూడూరులో మంగమ్మ అనే 25 ఏండ్ల హరిజనస్త్రీ చనిపోగా గతి సురువారం నాడు దహనసంస్కారాదులు జరిగాయి. ఈ మెరణమును గురించి కూడా ఫిర్యాదు అందినమీదట సబ్ మేజిస్ట్రేటు, సర్కిలు యిన్‌స్పెక్టరు గార్లు నిన్నరాత్రి అర్జలానికి వెళ్ళి పంచాయతీ జరిపించి, ఆ మెఅస్తికలను పోగుచేశారనీ, దర్యాప్తులు యింకా సాగుతున్నాయనీ యిక్కడకు వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. స్వ. వి.

పామిడి రైతుల సభ

గుత్తి తాలూకాను కరవు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

అనంతపురం, మార్చి 11: పామిడి రైతుసంఘ అధ్యర్యమున గొండ్రపి తిప్పయ్యగారి అధ్యక్షతిన యీనెల 8 వ తేదీన రైతుసభ జరిగింది. జిల్లాలో యేర్పడిన తీవ్ర క్షామపరిస్థితులను గురించి పి. ముత్యాలుగారు మాట్లాడుచూ గుత్తి, కల్యాణదుర్గం, అనంతపురం మొదలగు తాలూకాలను ప్రభుత్వం కరువుప్రాంతాలుగా ప్రకటించవలసుకు విమర్శించారు.

అధ్యక్షులు మాట్లాడుతు క్షామ పరిస్థితులపై ప్రజలు తీవ్ర ఆందోళన చేయడం అవసరమన్నారు.

గుత్తితాలూకాను కరువుప్రాంతంగా గుర్తించాలని, అధికారులు చేసిన అంచనాలు రద్దుచేసి రైతు సంఘం, క్షామనివారణ సంఘముల ప్రతినిధులతో ఒకకమిటీని వేసి, విచారణ జరిపించి సరియగు లెఖ్ఖలు తయారుచేయించాలని, యీలోగా, శిస్తు వసూళ్లు ఆపుచేయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

హైదరాబాద్ పబ్లిక్‌వర్క్స్ కార్యదర్శి లండన్ ప్రయాణం

హైదరాబాదు, మార్చి 13: లాయకాలీ మంత్రివర్గంలో ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ పరంగా అప్పగించియుండిన బాపతు సంస్థానప్రభుత్వ ద్రవ్యం ఒకటిన్నరకోటి రూపాయలను తిరిగి రాబట్టుకొనే సందర్భంగా హైదరాబాదు పి. డబ్ల్యు. డి. కార్యదర్శి జహీరవ్మాన్ గారు వచ్చే నెల ఇంగ్లండుకు వెళ్ళబోతున్నారు.

ఆ మొత్తాన్ని నవాబ్ మొయిన్ జంగునుంచి రాబట్టడానికి పెట్టవలసిన ఇప్పుడు లండనుకోర్టులో విచారణకు ఎదురుచూస్తూవుంది.

రేపల్లెలో పశుప్రదర్శనం

రేపల్లె వున్నతి హైస్కూలు సమీపంలో తాలూకా కిసాన్ సమితివారు తమ యాజమాన్యాన తృతీయ పశుప్రదర్శనం యీ 19,20,21 లలో జరుపుతున్నారు.

క్రీడా రంగం

జాతీయ హాకీ చాంపియన్ షిప్

బొంబాయి జట్టు గెలుపు

కలకత్తా, మార్చి 13: జాతీయ హాకీ చాంపియన్ షిప్పులో ఈరోజున బొంబాయి జట్టు పెప్సూను ఓడించి సెమిఫైనల్‌లో ప్రవేశించారు. బొంబాయి జట్టు వాలును గోల్సు చేశారు. పెప్సూ ఒకగోలు కూడా చెయ్యలేదు. బొంబాయి తరఫున సెంటర్ ఫార్వర్డు కె. డీ. మెల్లో వాలును గోల్సు చేశారు.

ఇక సెమిఫైనల్‌లో బొంబాయి జట్టుకు పంజాబ్ జట్టుకు పోటీ జరుగుతుంది.

హాకీలో ఇండియాకు మొదటి స్థానం

పారిస్, మార్చి 9: హాకీ ఆటలో ప్రపంచంలో కల్లా ఇండియా మొదటిదనీ, పాకిస్తాన్ రెండవదనీ అంతర్జాతీయ హాకీ సమాఖ్యనిర్ణయించినది. ఈ ఏడాది ఒలింపిక్ టూర్నమెంటులో పాల్గొనే 13 దేశాల స్థానాలను ఈ క్రింద సూచించిన విధంగా నిర్ణయించడమైనది.

1. ఇండియా, 2. పాకిస్తాన్ 3. హాలెండు, 4. బ్రిటన్. 5. బెల్జియమ్, 6. డెన్మార్కు, 7. ఫ్రాన్సు, 8. స్పెయిన్, 9. స్విట్జర్లాండు, 10. ఆర్జెంటైన్, 11. ఆస్ట్రియా, 12. అమెరికా, 13. ఫిన్లాండు.

సిటీ హార్డ్‌కోర్ట్ టెన్నిస్ టూర్నమెంటు

మద్రాసు, మార్చి 12: ప్రెసిడెన్సీ హార్డ్‌కోర్ట్ టెన్నిస్ టూర్నమెంటులో నిన్న జరిగిన ఆటల ఫలితాలు ఇవి: మెన్స్ సింగిల్స్ సెమిఫైనల్స్- జాతీయ జూనియర్స్ ఛాంపియన్ ఆర్. కృష్ణన్ 6-2, 6-1, 6-4. స్కోరుతో పి. ఎస్. శేషాద్రిని ఓడించాడు.

మెన్స్ డబుల్స్- ఎమ్. ఎ. ఎమ్. రామస్వామి, ఎ. ఇ. ఓయిక్ 5-8, 6-1, 8-6 స్కోరుతో టి. వి. శాలగోపాల్, ఎన్. కృష్ణస్వాములను; జె. వి. బి. జీవనరావు, మణి 6-2, 6-0 స్కోరుతో కె. రామచంద్రరావు, చిలపతి రావులను; విష్ణుమోహన్ ఎన్. రామారావులు 6-0, 6-2 స్కోరుతో జె. వి. బి. జీవన్ రావు, మణిని ఓడించారు, మిక్స్‌డ్ డబుల్స్- మిసెస్ రాజగోపాలన్, సంతోష్ 6-2, 6-3 స్కోరుతో రంగనాథన్, పార్టన్లర్‌లను ఓడించారు. మిసెస్ సింగ్, ఎన్. రామారావు వాకోవర్ మిసెస్ రాధా, ఎన్. కృష్ణస్వామి. వుమెన్స్ సింగిల్స్ మిసెస్ హాలీ 6-0, 6-1 స్కోరుతో మిసెస్ జి. నరసింహన్‌ను, మిస్ హెలిన్ జకరయ్యను ఓడించారు.

జూనియర్ సింగిల్స్ ఫైనల్‌లో అర్. కృష్ణన్ 6-1, 6-2 స్కోరుతో అక్బర్ ఖలీలీని ఓడించాడు.

1300 బేళ్ళ పత్తి పరశురామప్రీతి

అకోలా, మార్చి 13: ఇక్కడి రైల్వే బోర్డులో రవాణా చేయడానికిగాను ఉంచబడిన 1,300 బేళ్ళ పత్తి నేటి అపరాహ్నం తిసులబడిపోయినది. దీనివల్ల దాదాపు 5 లక్షల రూపాయిల నష్టం వచ్చినట్లు అంచనా వేస్తున్నారు.

హెచ్. యం. యస్. "కెన్యా" రాక

మదరాసు, మార్చి 13: ఈసు ఇండియన్ నావికా సర్వీసువారి వైస్ అడ్మిరల్ సర్ జార్జి అలివర్ గారు వారి ఫ్లాగ్ షిప్ హెచ్. యం. యస్. "కెన్యా"లో యీ వారం ఉదయం మదరాసు వచ్చారు. యీ నాడు రాగానే మదరాసు నేవల్ ఆఫీసరు శ్రీ యస్. పి. యన్. నాయర్ గారు వైస్ అడ్మిరల్‌కు స్వాగతమిచ్చారు. అతిథులు వారి ప్రప్రథమముగా పత్రికా ప్రతినిధులు వారను సందర్శించుటకు అవకాశం యివ్వబడింది. వైస్ అడ్మిరల్ అలివర్ గారు పత్రికా ప్రతినిధులకు ఆహ్వానమొసగి కొద్దిసేపు యిష్టాగోష్ఠి గావించారు. పై నాడ 1938 సం॥ నిర్మితమైంది. గత యుద్ధంలో యిది తైనాతి రక్షణ నావగా అపారసేవ చేయగల్గింది. ఇటీవల కొరియా యుద్ధం ప్రారంభమైనపుడు వగుసగ 18 నెలలు ఆ ప్రాంతంలో రక్షణ చర్యలందు పాల్గొన్నది. ఇందులో మొత్తంమీద 750 మంది నావికులు ఆఫీసర్లు కలిపి యున్నారు. వైస్ అడ్మిరల్ అలివర్ గారు పత్రికా ప్రతినిధులతో జరిపిన గోష్ఠిలో భారతి నావికాదళము ఆఫీసరు నుంచి సామర్థ్యమునే ప్రదర్శిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం మదరాసులో బ్రిటను డిప్యుటీ కమిషనరు క్రాంబీగారు వైస్ అడ్మిరల్ గారితో భేటీ చేశారు. మధ్యాహ్నం సర్ అలివర్ గారు మదరాసు మేయరు పి. షాన్. సిబ్బందుల్లాగారిని రిప్పన్ భవనంలో గౌరవ పురస్సరముగా కలుసుకొని యిష్టాగోష్ఠి సలుపుతూ తేనీరు పుచ్చుకున్నారు. కమిషనర్ శ్రీ పి. నరసింహంగారు హాజరైయుండినారు.

మదరాసు జంతుశాలకు అసాము నుండి పక్షులు

మదరాసు, మార్చి 18: అసాము నుండి ఒక తీరంతీర పక్షులు (నెమలివంటి పక్షులు) మదరాసు జంతుశాలకు ఆరవ్ప్రభుత్వం బహుమతిగా పంపింది. ఆ పక్షులు నిన్న కోర్టల్ నుండి విమానంలో మదరాసుకు వచ్చాయి.



"వెస్టెండ్" వారి సాంప్రదాయము 75 సంవత్సరాలకు మించినది. ఈ కాలములో, "వెస్టెండ్" వారు ఇండియాకు తగిన వాచీలను అమ్ముటలో ప్రత్యేకత పొందియున్నారు. నమ్మకమునకు, అందమైన ఆకారమునకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనబడినది. మీరు ఎంత ఖరీదు చెల్లించినా, వెస్టెండ్ వాచీలో మిక్కిలి సున్నితమైన పనితనము యిమిడి వున్నది.

West End Watch Co.
BOMBAY CALCUTTA

SISTA'S—MAP—8.

తీపితీపి విందుకు పిలుపు

ఎం.పి.పి. పిప్పరమెంట్లు
* కర్పూరపు అలుపు పరమ
* కోరూకో కువాసన దుమంత
ఎం. పి. పి. ఇండస్ట్రీస్ తండియార్‌పేట, మద్రాసు-21

పిడయివాడిలో పెల్లుడివాకిలదు.

అత్యుత్తమైన జలుబులు తక్షణం మానిపోతాయి

జలుబులచేత ముక్కు కారుతూంటే, ముక్కు పుటాలకి కొంచెం కిపాక్ రాయండి. గుండెలు, గొంతుక, పిపుపు, పిటిమిదకూడా కొంచెం దుద్దండి. శ్వాసబారం తగ్గి ఒక గంటలోపుగానే పిడు తెరచి హాయిగా ఊపిరి పీల్చుకోగల్గుతారు.

కిపాక్‌లో ఉన్న మూలికలు త్వరగా అరిపాయి గుణం కలిగి యాంటిసెప్టికోగా పని చేస్తాయి. శ్వాసకోశంలోని ఉబ్బును తగ్గించి తెరిచి వాటిని స్థాయిలోకి తీసుకువస్తాయి.

కిపాక్
పీల్చుటకు - రుద్దుటకు

వెస్టమినిస్టర్ లిబొరేటరీస్ లిమిటెడ్, లండన్ - వారి తయారీ
ఏజెంట్లు: ఓరియంటల్ మెర్కెంటైల్ ఏజెన్సీ
99. A, ఆర్మీనియన్ విధి, మద్రాసు. 1.

SISTAS—WL—30—TEL.

చాలా పదునైనవి!



అతిచౌక!

సెవెన్ ఓ'క్లాక్ బ్లేడ్లు అతిశ్రేష్టమైన ఉక్కుతో తయారైనవి. మిక్కిలి పదునుగా ఉండటానికై వాటి అంచులు మూడుసార్లు సాన పట్టబడినవి. అవి అంత పదునైనవి గనుకనే మీరు ప్రతిబ్లేడుతోనూ అనేక సార్లు హాయిగా క్షౌరం చేసుకోగలుగుతున్నారు. అవి ఎంతోకాలం మన్నుతాయి గనుక చాలాపొదు పైనవి.

7 o'clock
సెవెన్ ఓ'క్లాక్ స్లాటెడ్ బ్లేడ్లు

10 బ్లేడ్ల ప్యాకెట్ వెల 1 రూపాయ.

TEL.

ఐరోపాకు ప్రతి శుక్రవారం పి డబ్లియు ఏ విమానంలో ఎక్కువ అనుకూలమైన ప్రయాణము

మీరు వేచియున్నటి డబ్లియు ఏ వారి వ్యాపారస్తుని స్పెషల్ అలసటలేని ప్రయాణము. శుక్రవారం రాత్రి బొంబాయిలో విమానం దేరండి. కెయిరోవరకు హాయిగా (ఎదారులను దాటుకుంటు) నిద్రపోండి. పగలు ఐరోపా మీదుగా ప్రయాణం చేయండి. మధ్యాహ్నము పారిస్‌లో దిగండి. ఆరోజు సాయంత్రమే లండన్‌కు చేరండి. లేదా అర్ధరాత్రి పారిస్‌లోఆగండి. ఆవారం జరపవలసిన వ్యాపారపనులను తట్టుకోడానికి ఆదివారం విశ్రాంతితీసుకోండి.

మీ ట్రావెల్ ఏజంటునుగాని మద్రాసు, 26 మౌంట్ రోడ్డులో టి డబ్లియు ఏను గాని అడిగండి. ఫోన్: 84166

దీనిమీద మీరు ఆధారపడవచ్చును

* కనెక్టింగ్ విమానము మీద

TWA
TRANS WORLD AIRLINES
(INCORPORATED WITH LIMITED LIABILITY IN THE U.S. OF AMERICA)
U.S.A. • EUROPE • AFRICA • ASIA

LAS. (B)

కోట్లకొలది జనుల బాధ నివారిణి

తలనొప్పి, జ్వరము, పండ్లనొప్పి, వొళ్లనొప్పి, కీళ్ళనొప్పి, మరియు నరముల నొప్పినుండి శీఘ్రనివృత్తి

పినాసిటిన్, క్వినైన్, కఫీన్, అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్, యీ నాలు బాధనివారణ ఔషధుల కలయికచే అనాసిన్ వన్నెకెక్కినది. వేల విషయములో యిది సామాన్యులకుకూడా చాల అందుబాటులో నున్నది. బాధను అతిశీఘ్రముగాను, సుఖముగాను నిర్మూలించుటలో దీనికిదియే సాటి. ఇట్టి దివ్యఔషధము ప్రతి షాపులోను విరివిగా దొరుకునవుతుంది. మీరు అనవసరముగా బాధనొందుట సమంజసముగాదు. కావ ఎల్లప్పుడు మీవద్ద అనాసిన్‌ను ఉంచుకొనుడు.

అనాసిన్ బిళ్లలు



2 మాత్రల పాకీటులందు.
14 మాత్రల బ్యూబులందు.
50 మాత్రల సీసాలందు.

ఇండియాలో తయారుచేయువారు: బియోప్రీపారేటరీస్ అండ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి 1.
వైట్ హాల్ ఫార్మకల్ కంపెనీ, న్యూయార్కు, యు. యస్. ఏ. ప్రేడ్‌మార్కు ప్రొప్రైటర్లు.

LAS. (B)

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chettu Street, Madras.